PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO.

ANDHRA PATRIKA - Regd. No. H/HD 221 — Licenced to post Without prepayment — హైదరాబాదు — మంగళవారం 19-7-83 సంపుటం: 70 సంచిక: 107 — పుటలు: 8 — వెల: 50 పైసలు ★ HYDERABAD EDITION

ఆంధ్రపత్రిక
చందా వివరాలు

	ఏజెంటు ద్వారా రూ. పై	పోస్టు ద్వారా రూ. పై
1 మాసం	15-40	17-30
3 మాసములు	46-20	51-90
6 మాసములు	92-40	103-80
1 సంవత్సరం	184-80	207-60

భారీ వర్షముల నుండి రక్షణకు
డబుల్ బర్డు బ్రాండ్ టార్పాలిన్స్‌ను
ఎల్లప్పుడూ వాడండి.
మీ సమీప ఏజంట్సును లేదా
మాన్యుఫాక్చరర్స్:
నోబుల్ టార్పాలిన్ ఇండస్ట్రీస్
రిజిస్టర్డ్ నెం.229, దావణగెరె—577002ను సంప్రదించండి
ఫోన్స్: 4404, 3689 Telex—0844 225.

సమ్మెకు విరమించకపోతే చర్యలు: ఎన్‌టీఆర్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు జూలై 18:

ప్రభుత్వ ఉద్యోగులు సమ్మె విరమించని పక్షంలో ప్రజా సంక్షేమమే విస్మృతి ధ్యేయంగా తాము తీసుకునే చర్యలను ఎస్. జి. వో. లు ఆపార్థం చేసుకోవాదని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు హెచ్చరించారు.

సోమవారం రాత్రి ఆకాశవాణి ద్వారా ప్రసారం కావలసిన తన సందేశాన్ని రేడియో స్టేషన్ అధికారులు తిరస్కరించడంతో ముఖ్యమంత్రి ఆ సందేశాన్ని పత్రికలకు విడుదల చేశారు. అదు పేజీల ఈ సందేశంలో సమ్మె విరమించాలని ఆయన కోరారు. అలాగే ఎస్. జి.వో.ల కోరికలు తీరుస్తామనే హామీ మరుక ఆయన ఇవ్వలేదు.

ముఖ్యమంత్రి సందేశాన్ని సంగ్రహంగా ఈ క్రింది ఇస్తున్నాము:

సమగ్ర భావంతో ఉపాధ్యాయుల సమస్యలు విద్యుచ్ఛక్తి సిబ్బంది, రవాణా సిబ్బంది, మునిసిపల్ సిబ్బంది మరికొన్ని ప్రభుత్వోద్యోగ వర్గాల సమస్యలు పరిష్కరించి ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమం పట్ల తనకున్న శక్తిని నిరూపించుకున్నది. అయా ఉద్యోగ సంఘాలకు, నాయకులకు నా అభినందనలు. ప్రజా సంక్షేమానికి విఘాతం కలగకుండా ఇతర ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వ ద్వారాలు యింకా తెరిచే వున్నాయి.

అయితే సానుభూతితో, సత్సంకల్పంతో మేమిచ్చే యీ అవకాశాన్ని ప్రభుత్వ బలహీనతగా భావించవద్దు. ప్రభుత్వం తన బాధ్యతలూ, విధులూ నెరవేర్చడానికి ఎట్టి పరిస్థితిలోనూ వెనుకంజవేయదని మనవి చేస్తున్నాము.

ఉద్యోగ సోదరులు సమ్మె ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలనే పట్టుదలతో పాలనా వ్యవస్థను స్తంభింపజేయాలనే నిర్ణయం తీసుకుని మూడు రోజులు గడిచాయి.

సమ్మెవల్ల అడుకోట్ల తెలుగు ప్రజలకు ఏ యిబ్బందీ కలుగకుండా వీలైనన్ని చర్యలు తీసుకోవడానికి ప్రయత్నించాయి.

ప్రభుత్వ కృషికి సహకరించి, అశాంతిని అధిగమించి కార్యాలయాలకు హాజరైన ఉద్యోగులకు ఈ సందేశం ద్వారా ప్రభుత్వం తన అభినందనలు తెలిపారు.

సమ్మెవల్ల ప్రజలకు కలిగే ఇబ్బందుల వల్ల అయిన విచారం వ్యక్తం చేశారు.

మూడు రోజుల క్రితం మీతో మాట్లాడి నప్పుడు నా ఆవేదనను సమ్మె వూర్వాపరాలను దాని అనర్థాలను తెలియజేశాను. సమ్మెకు తలపడివద్దనీ, సదవగాహనతో ప్రభుత్వోద్దేశాన్ని అర్థం చేసుకోవాలని ఉద్యోగ సోదరులకు సలహా యిచ్చాను మరోసారి ప్రజాక్షేమాన్ని దృష్ట్యా అలోచించుకోవాలని అర్థించాను.

కాని, ప్రజల సుఖ సంతోషాలన్న, రాష్ట్రాభ్యుదయం కన్న స్వప్రయోజనాలే ముఖ్యంగాభావించి ఉద్యోగసోదరులు సమ్మె ప్రారంభించారు. దీనివల్ల ప్రజలకు అనేక యిబ్బందులు కలగడం సహజం. మీరెంతో అభిమానంతో, ఆదరంతో, అంతకన్న ఎక్కువగా అపారవిశ్వాసంతో మాకు అధికారాన్ని అప్పగించి మీ క్షేమంకోసం, రాష్ట్ర ప్రగతికోసం అహర్నిశలు ఎదురు చూస్తున్న తరుణంలో ఈ పరిస్థితి దురదృష్టకరం.

మీ ఆదరాభిమానాన్ని ఎంతకున్న అన్నగా, ఈక్లిష్ట పరిస్థితి నుంచి రాష్ట్రాన్ని తప్పించడానికి శక్తివంచనలేకుండా కృషి చేస్తానని ప్రజానీకానికి విన్నవించుకుంటున్నాను. మీ అభ్యున్నతికోసమే, మీ అభివృద్ధికీ అడ్డు వచ్చే ఎట్టి ప్రయత్నాలనూ సహించబోనని సవినయంగా విన్నవించుకుంటున్నాను.

ఇప్పటికైనా మించిపోయిందేమీ లేదని, సరైన అవగాహనతో, సామరస్య భావంతో సహకరించవలసిందిగా ఉద్యోగ సోదరులను మరొక్కసారి కోరుదామని యిలా మీద్వారా వారిని పిలకరిస్తున్నాను.

పరిత్యం అంటే ప్రజలు. ఈ సమ్మెవల్ల ప్రభుత్వానికి ఏ కష్టనష్టాలు కలిగినా నష్టపోయేది ప్రజలే. సమాజానికి చికాకు, కల్పించి ప్రజలను యిబ్బందులకు గురిచేయడం సభ్యతగల పౌరుల ఆదర్శం కాకూడదని మనవి చేస్తున్నాను.

ఉద్యోగుల ఆత్మగౌరవాన్ని కించపరచాలనిగాని, వారి న్యాయమైన హక్కులను హరించాలనిగాని ప్రభుత్వ ఉద్దేశం కాదు.

అడుకోట్ల తెలుగు ప్రజల సుఖశాంతులు సౌభాగ్యం నాలక్ష్యం. రాష్ట్రాభ్యుదయం నాగమ్యం, తెలుగుజాతి సర్వతోముఖ వికాసం నా ధ్యేయం.

ఒకవాట పురాప్రాభవాన్ని తెలుగు నాట పునః ప్రతిష్ఠించాలి. ఒకవాట మహోన్నత జాతియవికాసాన్ని తిరిగి మన తెలుగు జాతికి సమకూర్చాలి. యావద్భారతంలో తెలుగుతనానికి విశిష్ట కలుగజేయాలి, నా నిరంతర ప్రస్థానానికి నిర్వికారమకృషికి అదే అంతిమ లక్ష్యం.

ఈ గమ్యం చేరడానికి, జాతిని సమృద్ధం చేయడానికి ఎంతో కృషి అవసరం. జనాభాలో పగవానికి సగంగా వున్న పేద ప్రజానీకాన్ని ఉద్ధరించాలి. అమానుషత్వంతో సాంఘిక దుర్న్యాయాలకు బలౌతూ స్వకీయం తి జీవనానికి ఇంకా నోచుకోని మన అడపడుచుల్లో ఆత్మ విశ్వాసాన్ని కలిగించి, ఆదర్శ విద్యా విధానాలతో సమాన హక్కులతో స్వశక్తి మీద విలబడేట్టు చేయాలి.

సామాజికమైన ఈ అవసరాలను మేము గుర్తించినట్టుగా మా పాలనా వ్యవస్థలో భాగస్వాములైన ఉద్యోగులు కూడా గుర్తించారని.

వచ్చే జీవనంలోని సామ్యవాద వర

(10వ పేజీ చూడుడు)

సచివాలయంలో సోమవారంనాడు ఆర్థికశాఖ కార్యాలయంలో పరిస్థితి.

సరిహద్దు భద్రతా దళం, రిజర్వు పోలీసుల రాక

హైదరాబాద్, జూలై 18:

బెంగుళూరు ధిల్లీల నుంచి సరిహద్దు భద్రతా దళానికి చెందిన ఒక బెటాలియన్, తమిళనాడు సాయుధ రిజర్వు పోలీసు రాకకు వెందిన ఒక కంపెనీ పోలీసులు యిక్కడకు వచ్చారు.

ఎన్.జి.వో.ల సమ్మె దృష్ట్యా, శాంతి భద్రతల పరిరక్షణలో స్థానిక పోలీసులకు సహాయపడతారని పోలీసు వర్గాలవారు చెప్పారు.

సమ్మె వలన ఏదేని అత్యవసర పరిస్థితి ఏర్పడితే వినియోగించుకునేందుకు గాను అవసరపు బలాలను సంసిద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది.

సమ్మె విజయం: ప్రభుత్వంబెప్పుకోలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 18:

అత్యధిక జిల్లాలలో సోమవారం ప్రభుత్వ ఉద్యోగుల సమ్మె 90 శాతం విజయవంతమైందని ప్రభుత్వం అంగీకరించింది.

శ్రీకాకుళం, అదిలాబాద్, అనంతపురం, కడప జిల్లాలలో 90 శాతం ఉద్యోగులు సమ్మె చేశారని రాష్ట్ర సమాచార శాఖ మంత్రి శ్రీ వేగోండి వెంకటరామణారెడ్డి సోమవారం రాత్రి ఇక్కడ విలేకరులకు చెప్పారు.

కడప జిల్లాలో 79 శాతం, నల్లగొండ జిల్లాలో, కాకినాడ పట్టణంలో 80 శాతం, పశ్చిమ గోదావరి జిల్లాలో 85 శాతం, విజయనగరం జిలాలో 73 శాతం ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారు. విశాఖపట్నం జిల్లాలో 55 శాతం ఉద్యోగులే సమ్మె చేశారని అయన తెలిపారు.

విజయవాడలోని 3500 మంది ప్రభుత్వ ఉద్యోగులలో 450 మంది పని హాజరయారని అన్నారు

విజయవాడ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంలో నూటికి నూరు మంది పనికి హాజరయారని, నల్లగొండ పబ్లిక్ హెల్త్ కార్యాలయంలో సమ్మె ప్రభావం అసలే లేదని అయన అన్నారు

గుంటూరులో సమ్మె చేస్తున్న ఇద్దరు ఉద్యోగులను అరెస్టు చేసినట్లు మంత్రి తెలిపారు.

హైదరాబాద్ ఉన్నత విద్యాశాఖ డైరెక్టరేట్‌లో 261 మంది ఉద్యోగులు వుండగా, ఒకరే పనికి హాజరయారని, పాఠశాల విద్యాడైరెక్టరేట్‌లో 227 మంది వుండగా, నలుగురే హాజరయారని మంత్రి చెప్పారు.

విజయవాడలో ఆర్. ఎస్. యు. కార్యకర్తలు ప్రభుత్వ వ్యతిరేక కరపత్రాలు పంచి పెట్టారని, ప్రభుత్వ పోస్టర్లు అసాంఘిక శక్తులు దించేశాయని చెప్పారు.

విజయవాడలో సమ్మె మూలంగా పని దెబ్బతినకుండా సబ్ కలెక్టర్ 75 మంది అభ్యర్థులను రిక్రూట్ చేశారని, మచిలీపట్నం కలెక్టరేట్ కోసం 15 మందిని రిక్రూట్ చేశారని మంత్రి తెలిపారు. రిక్రూట్‌మెంట్‌కు వచ్చిన 400 దరఖాస్తులను కృష్ణా జిల్లా అధికారులు ఎదిరించిందారని అయన అన్నారు.

ఎన్. జి. ఓ. నాయకునిపై విద్యార్థుల దౌర్జన్యం

రాజంపేట, జులై 18:

జూనియరు కళాశాల విద్యార్థులు తెలుగుదేశం కార్యకర్త శ్రీ జి. సుబ్బారాయుడు నాయకత్వాన 15వ తరగతులు బహిష్కరించి ఎన్. జి. ఓ. సమ్మె వ్యతిరేక వివాదాలతో ఈరోజేంపు జరిపారు. ఎన్.జి.ఓ.ల సమ్మె స్థానిక కార్యకర్త శ్రీ జి.నారాయణ ఎటిగారి కార్యాలయంలో ఎదిలి వుండగా అయనపై దౌర్జన్యం జరిపారు. అయన తలపై కర్రతో కొట్టగా చేయి వాచినది. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ముఖ్యమంత్రి రేడియో ప్రసంగానికి ఢిల్లీ అధికారుల అనుమతి నిరాకరణ?

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 18:

రాష్ట్ర ఎన్. జి. వో. ల సమ్మెపై ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు ప్రసంగాన్ని సోమవారం (నేటి) రాత్రి హైదరాబాద్ కేంద్రం నుంచి ప్రసారం చేయడానికి ఆకాశవాణి డైరెక్టర్ జనరల్ అనుమతి నిరాకరించారు. దీర్ఘయం ఢిల్లీలో కేంద్ర సమాచార శాఖ మంత్రి స్థాయిలో తీసుకొన్నట్లు భావిస్తున్నారు.

ఎన్. జి. వో. ల సమ్మెపై ముఖ్యమంత్రి మొదటి ప్రసంగం మూడు రోజుల క్రిందట ఈనెల 15న రేడియోలో ప్రసారం అయింది. మళ్లీ ఇంత తక్కువ వ్యవధిలో అదే అంశంపై రెండవ ప్రసంగం ప్రసారం చేయడం వీలుకాదని ఇక్కడి ఆకాశవాణివర్గాల ద్వారా తెలిసింది. జూలై 15న ముఖ్యమంత్రి తన ప్రసంగానికి ముందుగా "స్క్రిప్ట్" ఇవ్వలేదని, అయితే రేడియో ప్రసారం చేసేముందు అయన ప్రసంగంలో స్టేషన్ డైరెక్టర్ చేసిన కొన్ని మార్పులను అయన అంగీకరించారని ఆ వర్గాలద్వారా తెలిసింది

ముఖ్యమంత్రి అదేరోజున దూరదర్శన్‌లో కూడా ప్రసంగించారు. అయన ప్రసంగాన్ని మరొకసారి ప్రసారం చేయాలని నోటిమాటగా ఆదేశించడం జరిగిందని, అయితే ఆ విషయమై మళ్లీ ప్రస్తావించలేదని తెలుస్తోంది.

ముఖ్యమంత్రి సోమవారం రాత్రి 8 గంటలకు ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రంనుంచి ఎన్. జి. వో. ల సమ్మెపై ప్రసంగిస్తారని తెలియజేస్తూ రాష్ట్ర సమాచార శాఖ వార్తాపత్రికలలో ఒక అడ్వెర్టైజ్‌మెంట్ ప్రచురించింది

ప్రభుత్వ వివరణ

ముఖ్యమంత్రి రెండవ ప్రసంగం రేడియోలో ప్రసారం చేయడం గురించి ఈ నెల 17.న స్థానిక ఆకాశవాణి అధికారుల అంగీకారం తీసుకొన్న తర్వాతనే 18-వ తేదీరాత్రి 8 గంటలకు ముఖ్యమంత్రి ప్రసంగం రేడియోలో ప్రసారమౌతుందని రాష్ట్ర సమాచార శాఖ ఒక పత్రికా ప్రకటనను విడుదలచేసిందని అధికార ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

"ముఖ్యమంత్రి ఎదుత్వ కార్యక్రమాలలో నిమగ్నులై తీరికలేకుండా వున్నందున గౌరవనీయులైన ముఖ్యమంత్రి కార్యాలయానికి రికార్డింగ్ యూనిట్‌ను పంపవలసిందిగా సోమవారం ఉదయం 9 గంటలకు ఆకాశవాణి అధికారులను కోరాము ఆకాశవాణి స్టూడియోలోరికార్డు చేస్తే సాంకేతికంగా నాణ్యత సరిగా వుంటుందని వారు చెప్పారు. తర్వాతి రాష్ట్ర సమాచారశాఖ మంత్రిస్థానిక అకాశవాణి అసిస్టెంట్ డైరెక్టర్‌తో టెలిఫోనులో మాట్లాడి ముఖ్యమంత్రి ప్రసంగాలను రికార్డు చేయడానికి ఎప్పుడూ ఎవుతున్నట్లుగా రికార్డింగ్ యూనిట్‌ను పంపాలని కోరారు. డైరెక్టర్‌తో మాట్లాడిచిప్పానన్న అసిస్టెంట్ డైరెక్టర్ కొద్దిసేపుతరువాత ఈ విషయం న్యూఢిల్లీలోని ఆకాశవాణి డైరెక్టర్-జనరల్‌కు తెలిపామని, అయన సమాధానం కోసం ఎదురుచూస్తున్నామని చెప్పాడు" అని యీ అధికారప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు.

"తర్వాత రాష్ట్ర సమాచారశాఖ డైరెక్టర్ టెలిఫోనులో ఆకాశవాణి డైరెక్టర్-జనరల్‌తో మాట్లాడినప్పుడు ఆయన ఒక సమావేశంలో వున్నట్లు చెప్పారు ఆకాశవాణి పోగ్రామ్ ప్రొడ్యూసర్ శ్రీ కె.పి. నాయర్ మాట్లాడగా ముఖ్యమంత్రి కార్యాలయానికి వెళ్లి అయన ప్రసంగం రికార్డు చేసుకోవలసిందిగా హైదరాబాద్ కేంద్రాన్ని కోరడానికి వెంటనే అంగీకరించారు. అయితే ఆ తర్వాత కొద్దిసేపటిలోనే స్థానిక డైరెక్టర్ ముఖ్యమంత్రి కార్యాలయానికి ఫోన్ చేసి, జూలై 1 న సమ్మెపై ముఖ్యమంత్రి ప్రసంగం ప్రసారం చేసినందున మళ్లీ రెండో ప్రసంగం ప్రసారంచేయవలసిన అవసరం లేదని ఢిల్లీనుండి డైరెక్టర్-జనరల్ తెలిపినట్లు చెప్పారు. తర్వాత కేంద్ర సమాచారశాఖ మంత్రితోగాని ఉప మంత్రితోగాని రాష్ట్ర సమాచార మంత్రి టెలిఫోన్‌లో మాట్లాడడానికి రెండుసార్లు ప్రయత్నించగా వారు లేరని రెండుసార్లూ సమాధానం వచ్చింది. ఫలితంగా ముఖ్యమంత్రి ప్రసంగాన్ని పత్రికలకు విడుదల చేశాం" అని యీ ప్రకటనలో పేర్కొన్నారు.

కేంద్ర సమాచారశాఖ ప్రతినిధి వివరణ

హైదరాబాద్ ఆకాశవాణి కేంద్రం డైరెక్టర్ సోమవారం సాయంత్రం ముఖ్యమంత్రి శ్రీ రామారావువద్దకు వెళ్లి ఎన్.జి.వో.ల సమ్మెపై ఆకాశవాణి ద్వారా ప్రసంగించమని కోరారని, అయితే అయన సోమవారంరాత్రి ప్రసంగించడం తమకు సాధ్యంకాదని, ఈ విషయమై మంగళవారం అలోచిస్తానని చెప్పారని ఢిల్లీలో కేంద్ర సమాచార, ప్రసారశాఖ ప్రతినిధి వివరించారు.

రెండవసారి ముఖ్యమంత్రి రేడియో ప్రసంగానికి ఢిల్లీలోని ఆకాశవాణి అధికారులు అనుమతిచినట్లు వార్త అందే ఉన్నటికి ముఖ్యమంత్రి ప్రసంగ పాఠం పత్రికలకు విడుదల చేశారు.

ఇండిపెండెంట్ ఇం.కౌం.లో చేరిక

మదరాసు, జూలై 18:

తమిళనాడు అసెంబ్లీలోనున్న ఒక ఇండిపెండెంట్ అభ్యర్థి డా॥ కె. శౌరిరాజనే అభ్యర్థి ఇం కౌం.లో చేరిపటంతో శాసనసభలో కాంగ్రెస్ (ఐ) పార్టీ బలం 32కి పెరిగింది.

రేపటినుంచి ఎన్. జి. ఓ. ల ధర్నాలు, పికెటింగ్‌లు, ప్రదర్శనలు, సభలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 18:

ప్రభుత్వ ఉద్యోగుల సమ్మె మూడవ రోజు రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతమవడమే కాకుండా, మరింత ఉధృతమయిందని ఎన్. జి. ఓ. నాయకులు తెలిపారు. గెజిటెడ్ అధికారులు కూడా చేరడంతో మంగళవారం నుంచి సమ్మె నూటికి నూరుపాళ్లు అయ్యవిదం కాగలదని వారు ఆశాభావం ప్రకటించారు.

ఈ నెల 20 నుంచి ప్రదర్శనలు, పికెటింగ్‌లు, ధర్నాలు, బహిరంగసభలు సమావేశాల ద్వారా సమ్మె కార్యక్రమాలు తీవ్రతరం చేయనున్నామని ఉద్యోగులు, కార్మికుల కార్యాచరణ సంఘం ఇద్దరు మీడు శ్రీ బి. పూర్ణచంద్రరావు, ప్రధాన కార్యదర్శి శ్రీ బి. స్వామినాథం చెప్పారు.

సచివాలయంలో ఈ విధంగా అన్ని వర్గాలు సమ్మె చేయడం ఇదే ప్రథమమని సచివాలయం ఉద్యోగుల సంఘం నాయకుడు శ్రీ గ్యాబియల్ అన్నారు. సచివాలయంలోని 500 మంది సెక్షన్ ఆఫీసర్లు, 10 మంది అసిస్టెంట్ సెక్రటరీలతో సహా డిప్యూటీ సెక్రటరీ అధికారులు 95 శాతం సోమవారం సమ్మెలో చేరారని సచివాలయ అధికారుల సంఘం శ్రీ పి. ఎస్. ఆర్, ప్రభు చెప్పారు.

సోమవారం సమ్మెలో లోకల్ ఫండ్ హైకోర్టు లైబ్రరీలు, టౌన్ ప్లానింగ్ మునిసిపల్ పరిపాలన పబ్లిక్ హెల్త్, దేశీయ వైద్యశాఖల సిబ్బంది, పే అండ్ అకౌంట్స్ కార్యాలయ గెజిటెడ్ అధికారులు సమ్మెలో చేరారని శ్రీ పూర్ణచంద్రరావు తెలిపారు. గెజిటెడ్ అధికారులు ఈ రోజు సమావేశమై సమ్మెలో చేరే విషయం నిర్ణయించ నున్నారు.

సంగారెడ్డిలో సమ్మెకు వ్యతిరేకంగా ప్రభుత్వం 144 సెక్షన్ విధించి నవి. నిన్నటి అరెస్టులు కాకుండా పోలీసులు సోమవారం మరోముగ్గురు ఉద్యోగులను అరెస్టుచేశారని చెప్పారు.

పోలీసులు జోగిపేటలో సోమవారం మరో ఐదుగురు ఉద్యోగులను అరెస్టు చేశారు.

సమ్మెను విఫలం చేయడానికి బోర్డులు కార్పొరేషన ఉద్యోగులను పచివాలయానికి ఇతర ప్రభుత్వ కార్యాలయాలకు డెప్యూటీ చేస్తున్నారని. శనివారం ఇంటర్ మీడియట్ బోర్డు ఉద్యోగులు ఐదుగురిని సచివాలయం విద్యాశాఖలో పని చేయడానికి నియమిస్తూ వంపిన ప్రభుత్వ ఉత్తర్వులను శ్రీ పూర్ణచంద్రరావు నిలిపివేయడానికి బోర్డు ఉద్యోగులు నిరాకరించారని చెప్పారు.

ఆందోళన కార్యక్రమం

ఈ నెల 20 నుంచి 22 వరకు సమ్మె చేయని ఉద్యోగులు, సమ్మెభగ్నం చేయడానికి కొత్తగా ప్రభుత్వోద్యోగంలో చేరిన వారి ఇళ్ల వద్ద ధర్నాలు, జిల్లాలో తాము ధర్నా జరుపుతామని శ్రీ పూర్ణచంద్రరావు, శ్రీ స్వామినాథం చెప్పారు. ఈనెల 23 నుంచి తాము ప్రదర్శనలు, బహిరంగసభలు జరిపి, ఈ సభలకు ట్రేడ్‌యూనియన్ నాయకులు, ప్రతిపక్ష నాయకులను ఆహ్వానిస్తామని తెలిపారు.

సమ్మెకు ప్రజల సానుభూతి పొందడానికి వీలయినంత మేరకు ప్రయత్నించడానికి బోర్డు ఉద్యోగులు నిర్ణయించారని చెప్పారు.

ఎన్. జి. ఓ. ల కోరికలు తీర్చడానికి ప్రజల అనుమతి కావాలని చెబుతున్న ముఖ్యమంత్రి ఎవరి అనుమతితో విద్యుచ్ఛక్తి బోర్డు సిబ్బంది, టీచర్ల కోరికలు అంగీకరించారు? అదే న్యాయం మాకు ఎందుకు వర్తింపచేయరు? అని అయిన ప్రశ్నించారు.

ఈనెల 20 నుంచి జరగనున్న ఆందోళన కార్యక్రమం అమలుకు సర్వత్రే కొనసాగడానికి కార్యాచరణపథకం సిద్ధపరచడం జిల్లాకు ఒకరు చొప్పున వెడతారని అయిన చెప్పారు.

ముఖ్యమంత్రికి తన వాదం విన్పించడానికి అవకాశం ఇచ్చిన ఆకాశవాణి తమకూ అవకాశం ఇవ్వాలని కోరడానికి అలిండియా రేడియో డైరెక్టర్ జనరల్‌ను సంప్రదించడానికి ప్రయత్నిస్తున్నామని అయన అన్నారు.

సమ్మెను ప్రతిపుబించటం సక్రమమే: స్వామినాథన్‌కు తె.దే. లెజిస్లేటర్ల జవాబు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, జూలై 18:

ప్రభుత్వోద్యోగుల సమ్మె విషయంలో తెలుగుదేశం పార్టీ ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి "జోక్యం" గూర్చి తెల్గాంగాణా ఎన్. జి. ఓ. ల నాయకుడు శ్రీ స్వామినాథన్ చేసిన ప్రకటనపట్ల నగర తెలుగుదేశం శాసనసభ్యులు పార్టీ నాయకులు తీవ్ర అభ్యంతరం తెలిపారు.

కొన్ని రాజకీయశక్తుల ప్రేరణతో తెలుగుదేశం ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న ఈ సమ్మెను అధికారపార్టీ ప్రతిఘటించడంతో అసౌచిత్యమేమీ లేదని వారు పేర్కొన్నారు,

తమ ప్రభుత్వ ప్రతిష్టకు, మనుగడకు భంగం కలిగించే రీతిలో కొన్ని దుష్టశక్తుల చేతిలో కీలుబొమ్మలుగా శ్రీ స్వామినాథన్ వంటి వ్యక్తులు ఉద్యోగులను రెచ్చగొట్టి, సమ్మెకు ప్రోత్సహించి ప్రభుత్వ యంత్రాంగాన్ని స్థంభింపచేయడానికి ప్రయత్నిస్తుంటే ప్రజాప్రతినిధులైన తెలుగుదేశం శాసన సభ్యులుగానీ, పార్టీ కార్యకర్తలుగానీ చేతులు ముడుచుకొని కూర్చోరని వారు స్పష్టంచేశారు.

నగర శాసన సభ్యులు సర్వశ్రీ మాచినేని కిషన్‌రావు, పి. రామస్వామి, ఎన్. ఎ. కృష్ణ, ఎస్. రాజేశ్వరరావు, కుమారి కాటాగడ్డ ప్రసూన, నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు సర్వశ్రీ జి. నారాయణరావు, టి. శివలింగం, బి. మోహన్‌రెడ్డి, రేహమాన్ సోమవారం ఇక్కడి ఒక సంయుక్త ప్రకటన చేస్తూ, ముఖ్యమంత్రిని, ప్రభుత్వాన్ని ప్రజాస్వామ్య పద్ధతిలో విమర్శిస్తూ శ్రీ స్వామినాథన్ చేస్తున్న ప్రకటనలు ప్రజలనే గాక ప్రభుత్వ ఉద్యోగులకు జుగుప్సకలిగిస్తున్నాయని విమర్శించారు

బెదిరింపులద్వారా, ఒత్తిడులద్వారా తమ విధులకు హాజరవగోరు ఉద్యోగులను బలవంతాన అడ్డుకొంటున్న శ్రీ స్వామినాథన్, అయన అనుచరులు తెలుగుదేశం కార్యక్రమాన్ని "గూండాయిజంగా" అభివర్ణించడం "గురవిందగింజ" సామెతగా ఉందని వారు అన్నారు.

సమ్మె అవస్థానను ప్రజలకు వివరించి సమ్మెకు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని సమీకరించడం, విధులకు హాజరయ్యే ఉద్యోగులకు రక్షణ కల్పించడంలో పోలీసులకు సహాయపడడం వరకే తెలుగుదేశం కార్యక్రమం పరిమితమై ఉన్నదని వారు చెప్పారు. శాంతియుతంగా తమ కార్యక్రమాలను నిర్వహించమని ఏదే పదే పార్టీ కార్యకర్తలను అభ్యర్థిస్తున్న తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఉపేంద్ర గారిని శ్రీ స్వామినాథన్ వ్యక్తిగతంగా దూషించడం, శ్రీ ఉపేంద్ర గుండాయిజానికి పాల్పడుతున్నారని ఆరోపించడంగర్హనీయమని వారు పేర్కొన్నారు.

"రాష్ట్రంలో ప్రజాబలం అంతగా లేని ప్రభుత్వాలు ఇటువంటి సమ్మెలను ఎదుర్కొనడానికి కేవలం పోలీసులను, గుండాలను విపరీతంగా ఉపయోగించడం జరిగేది అటువంటి పద్ధతులకానికే ఎన్. జి. ఓ. నాయకులు సిద్ధపడి ఉన్నందున, రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజాభిప్రాయ సేకరణకు తెలుగుదేశం పార్టీ పూనుకోవడం, ఆ కృషిలో సఫలీకృతం కావడము వారికి ఒక పెద్ద "షాక్" కలిగించి ఉండవచ్చును" అనివారు అన్నారు.

"సమస్య పరిష్కారానికి పార్టీ ప్రధాన కార్యదర్శిగా శ్రీ ఉపేంద్ర తమ వంతు సాయాన్ని సర్వహిస్తున్నారని అందరికీ తెలుసు. ఆయన జోక్యం విరసిస్తున్న శ్రీ స్వామినాథన్ తాను ఇతర ఎన్.జి.ఓ. నాయకులతో కలిసి గతంలో శ్రీ ఉపేంద్రతో కొన్ని గంటలపాటు తమ సమస్యల గూర్చి చర్చలు జరిపి వారి సహాయ సహకారాలను అర్థించిన విషయం కాదనగలరా? అంతేగాక తనాడు ఇతర రాజకీయ పక్షాల జోక్యాన్ని మద్దతును వారెందుకు కోరుతున్నారో చెప్పగలరా? అని వారు ప్రశ్నించారు.

ఇప్పటికైనా శ్రీ స్వామినాథన్ ఆయన మిత్రులు అమాయకులైన ప్రభుత్వోద్యోగులను పెడత్రోవన పట్టించడం మాని వారి జీవితాలతో చెలగాటం ఆడకుండా సంప్రదింపుల ద్వారా సమస్యల పరిష్కారానికి ముందుకు వస్తారన్న ఆశాభావాన్ని వారు వ్యక్తపరిచారు.

మద్రాసులో అఖిల భారత రెండవ తెలుగు మహాసభ

హైదరాబాదు, జూలై 18:

అఖిల భారత తెలుగు మహాసభ రెండో సమావేశం వచ్చే ఏడు మద్రాసులో జరుగుతుందని ఇక్కడ జరిగిన అంతర్జాతీయ తెలుగు సంస్థ ముగింపు సమావేశంలో నిర్ణయించింది.

అంతర్జాతీయ తెలుగు సంస్థకు పట్టిష్టమయిన గుర్తింపు ఇవ్వాలని దేశంలో, విదేశాల్లో వున్న తెలుగు సంఘాలన్నీ ఈ సంస్థలో సభ్యత్వం పొందాలని ఈ సమావేశం కోరింది.

కృత్రిమ వర్షం

మదరాసు, జూలై 18:

పూండి రిజర్వాయర్ పరిసరాలకు ప్రాంతంలో నేడు ఒకమోస్తరుగాను, భారీగాను కృత్రిమవర్షం కురిపించారు.

అమెరికన్ నిపుణులు 135 విమానాల నేవు విమానంలోనుంచి ఆ ప్రాంతంపై అరుసిల్వర్ అయొడైడ్ కడ్డీలను కార్చి వర్షం కురిపించారు.

నేడు సమ్మెలో చేరే సంఘాలు

హైదరాబాదు, జూలై 18:

రేపటి నుండి సమ్మెలో చేరేందుకు హైకోర్టు జూనియర్ ఆఫీసర్ల సంఘం, ఆంధ్ర ప్రదేశ్ ప్రెస్ అండ్ అకౌంట్స్ (గెజిటెడ్) సర్వీస్ అసోసియేషన్ నిర్ణయించాయి.

రేపటి నుండి రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీల ఉద్యోగులంతా సమ్మెలో చేరుతారని వారి కేంద్ర పోరాట నాయకుడు శ్రీ ఆర్. జగన్నాథ ఒక ప్రకటనలో తెలియజేశారు.

కొత్తవారి ఎంపిక పూర్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, జులై 18:

ఎన్. జి. వో. ల సమ్మె దృష్ట్యా కొత్త వారిని ఉద్యోగాల్లోకి తీసుకోడానికి ఎంపిక పూర్తి అయింది. ఇక వారికి నియామక ఉత్తర్వులు యివ్వడమే తరువాయి. సమాచార పౌరసంబంధాలశాఖ మంత్రి శ్రీ వేగోండి హరిశాబు సోమవారం మధ్యాహ్నం సచివాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయం వెల్లడించారు

ప్రభుత్వ సర్వీసులనన్నిటినీ అత్యవసర సర్వీసులుగా ప్రకటించినందున సమ్మెలో పాల్గొంటున్న ఎన్ జి ఓ. లు ఉద్యోగంలో వున్నట్లా లేనట్లు అని విలేకరులు ప్రశ్నించినప్పుడు మంత్రి పైవిధంగా చెప్పారు.

"అత్యవసర సర్వీసుల అర్డినెన్సును ప్రభుత్వం ఇంకా అమలు చేయడం లేదు ఈ విషయంలో ప్రభుత్వం ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకోవలసి వుంది. అని శ్రీ హరిశాబు నిప్పారు.

సమ్మెలో పాల్గొని ఉద్యోగులు ప్రభుత్వ సర్వీసులో వుండే హక్కు లేదని తెలుగుదేశం పార్టీ కార్యవర్గ తీర్మానం గురించి మంత్రి దృష్టికి తేగా పార్టీ నిర్ణయాన్ని ప్రభుత్వం విధిగ

1983-84 లో హిందీ నందు పోస్టు మెట్రిక్ స్టడీస్ కొరకు హిందీ మాట్లాడని రాష్ట్రాల విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల గ్రాంట్-ఇన్-ఎయిడ్ పథకం

—(★)—

1983—84 సంవత్సరంలో హిందీలో పోస్ట్‌మెట్రిక్ స్టడీస్‌కొరకు హిందీ మాట్లాడని రాష్ట్రాల విద్యార్థులకు గ్రాంట్-ఇన్-ఎయిడ్ స్కాలర్‌షిప్పులు కొనసాగించడానికి భారత ప్రభుత్వం నిర్ణయించింది. అర్హతకు ప్రధాన అర్హతలు (i) విద్యార్థి హిందీ మాట్లాడని రాష్ట్రానికి చెందివుండాలి. (ii) మాతృభాష హిందీ అయివుండరాదు. (iii) 1982 నకుముందు చివరి యూనివర్శిటీ / బోర్డు పరీక్ష వుత్తీర్ణత పొంది వుండరాదు.

1983—84 సంవత్సరంలో లభించే 2500 స్కాలర్‌షిప్పులను ఈ క్రింది విధంగా పంచడమైనది. ఆంధ్రప్రదేశ్ 480; అస్సాం 89; గుజరాత్ 135; జమ్మూ & కాశ్మీర్ 23; కర్నాటక 325; కేరళ 239; మహారాష్ట్ర 255; మణిపూర్ 10; మేఘాలయ 10; నాగాలాండ్ 5; ఒరిస్సా 110; పంజాబ్ 68; సిక్కిమ్ 5; తమిళనాడు 455; త్రిపుర 15; వెస్ట్ బెంగాల్ 239; అండమాన్ & నికోబార్ 5; అరుణాచల్ ప్రదేశ్ 5; దాద్ర మరియు నాగర్‌హవేలి 3; గోవా, దమన్ & దయూ 5, లక్షద్వీప్ 3; మిజోరామ్ 5, పాండిచ్చేరి 6.

దరఖాస్తు ఫారములకు మరియు ఇతర వివరాలకుగాను రాష్ట్రానికి చెందిన విద్యుకేషన్ డైరెక్టరేట్లను, పైన తెల్పిన కేంద్రపాలిత రాష్ట్రాలనుగాని సంప్రదించవలెను. వారికి దరఖాస్తులు చాలు పర్యవసిన అఖరు తేది: 31—8—1983. davp 511 (29) / 83

భారత ప్రభుత్వము

కార్మిక & పునరావాస మంత్రిత్వశాఖ

డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రయినింగ్, అడ్వాన్స్‌డ్ ట్రయినింగ్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఎలక్ట్రానిక్స్ అండ్ ప్రొసెస్ ఇన్‌స్ట్రుమెంటేషన్, హైదరాబాద్ - 500 013

(ఇది స్పీడెక్ అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ సహకారంతోను, మరియు అంతర్జాతీయ కార్మిక సంస్థ పర్యవేక్షణలో గల ఒక ప్రాజెక్టు)

పై సంస్థలో 1983 సెప్టెంబరు నుండి 1983 డిశంబరు నెలలో ప్రారంభమయ్యే యీ క్రింద స్వల్పవ్యవధి కోర్సులలో ప్రవేశమునకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

ఈ క్రింది నమూనాలో సాదా కాగితంమీద దరఖాస్తులను సర్టిఫికేట్లు అటెస్టెడ్ కాపీలతోపాటు డైరెక్టర్, అడ్వాన్స్‌డ్ ట్రయినింగ్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఎలక్ట్రానిక్స్ అండ్ ప్రొసెస్ ఇన్‌స్ట్రుమెంటేషన్, రామంతపురం, ఉప్పల్ రోడ్, హైదరాబాద్ - 500 013 వారికి ప్రత్యేకమైన కోర్సు ప్రారంభమునకు 6 వారములు ముందుగా చేరునట్లు పంపగలెరు.

కోర్సునకు ప్రవేశమునకై దరఖాస్తు

1) పూర్తి పేరు (పెద్ద అక్షరాలలో)
2) తండ్రి పేరు / భర్త పేరు
3) చిరునామా
4) పుట్టిన తేది
5) యస్.సి / ఎస్.టి. లకు చెందినవారా ? అయితే వివరాలు యివ్వండి.
6) విద్య మరియు సాంకేతిక అర్హతలు (మెట్రిక్యులేషన్ లేదా తత్సమానవదానితో ప్రారంభించి)

పాసైన పరీక్ష	బోర్డు / యూనివర్శిటీ	సంవత్సరము	తరగతి / డివిజన్	మార్కుల శాతం	మెయిన్ సబ్జెక్టు

7) ప్రాక్టికల్ అనుభవం
సంస్థ / డిపార్టుమెంటు కాలవ్యవధి హోదా పని స్వభావం
8) హాస్టలు వసతి అవసరమా ? అవును / లేదు
స్థలం
తేది దరఖాస్తు దారుని సంతకం

సామాన్య సమాచారం

ఎ) ట్యూషన్ ఫీజు (i) ప్రయివేట్ అభ్యర్థి నెలకు రు. 25 లేదా అందులోని భాగం.
(ii) ప్రయివేట్ సంస్థలు/ పరిశ్రమలచే ప్రతిపాదింపబడిన వారికి. నెలకు రు. 20 లేదా అందులోని భాగం.

బి) హాస్టల్ అడ్డా: దూరప్రాంతంనుండి వచ్చిన ట్రయినీకి నామమాత్రపు అద్దెపైన హాస్టలు సౌకర్యం లభించును.

కోర్సు వివరాలు	ప్రవేశానికి కనీస అవసరాలు	కాలవ్యవధి వారములు	కాలం
1) డిజిటల్ ఎలక్ట్రానిక్స్	ఎలక్ట్రానిక్స్ / ఎలక్ట్రికల్ డిప్లమా	4	అక్టోబర్ 17 నుండి నవంబరు 11 వరకు
2) సాలిడ్ స్టేట్ పవర్ ఎలక్ట్రానిక్స్	ఎలక్ట్రానిక్స్ / ఎలక్ట్రికల్ నందు డిప్లమా మాత్రమే ఎలక్ట్రానిక్స్ పరికరాల నిర్వహణలో అనుభవం	4	సెప్టెంబరు 5 నుండి అక్టోబరు 1
3) లైనియర్ డిజిటల్ ఐ.సి.లు	ఐ.టి.ఐ, ఎలక్ట్రానిక్స్/ఎలక్ట్రానిక్స్ నందు డిప్లమా / ఎం.ఎస్‌సి(ఎలక్ట్రానిక్స్)	4	నవంబరు 14 నుండి డిశంబరు 9
4) కంప్యూటర్ ప్రోగ్రామింగ్	బి.ఎస్‌సి(పి&ఎం)/ ఇంజనీరింగునందు డిప్లమా	2	అక్టోబరు 3 నుండి అక్టోబరు 15
5) మైక్రో ప్రొసెసర్ & దాని అనుబంధ సామగ్రితో పరిచయం	—డిటో—	2	డిసెంబరు 5 నుండి డిశంబర్ 17
6) మెజరింగ్ & టెస్ట్ ఇన్‌స్ట్రుమెంటేషన్‌మెయింటెనెన్స్&రిపేర్	ఐటిఐ (ఎలక్ట్రానిక్స్/ ఎలక్ట్రానిక్స్ నందు డిప్లమా	4	నవంబరు 14 నుండి డిశంబరు 10
7) ప్రొసెస్‌ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్	బి.ఎస్‌సి(ఎంపిసి)/ ఇంజనీరింగ్ నందు డిప్లమా	4	నవంబరు 7 నుండి డిశంబరు 3
8) కంట్రోలర్స్	బిఎస్‌సి (ఎంపిసి)/ ఇంజనీరింగ్ నందు డిప్లమా / ఐటిఐ ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ — అనుభవంతోపాటు	1	అక్టోబర్ 31 నుండి నవంబరు 5
9) ఎలక్ట్రో మెడికల్ పేషెంట్ మెయింటెనెన్స్	బిఎస్‌సి (ఎంపిసి)/ ఎలక్ట్రానిక్స్ నందు డిప్లమా	6	సెప్టెంబర్ 5 నుండి అక్టోబర్ 15

davp 590(31)83

డబ్బుంటేనే గౌరవం ఇవ్వరాదని రాష్ట్రపతి హితవు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 18

అక్రమంగా డబ్బు గడించేవారిని మొదట అగౌరవంగా చూసినా చివరికి వారిని గౌరవించడం జరుగుతోందని ఇటువంటి వైఖరి మార్చుకోక పోతే లంచగొండితనం నిర్మూలించడం సాధ్యం కాదని రాష్ట్రపతి శ్రీ జయల్ సింగ్ ఇక్కడ జరుగుతున్న ఉస్మానియా గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ స్వర్ణోత్సవాలకి ప్రారంభోత్సవం చేస్తూ అన్నారు.

దేశంలో క్లిష్టపరిస్థితులను రాజకీయ ఉద్దేశాలకు వాడుకోరాదని ఆయన అన్నారు.

భాషాభిమానం కోసం పోరాటం ప్రాంతీయమైంది. కులాభిమానం దేశ పురోగతికి అవరోధాలని వాటిని విస్మరించడం మంచిదని ఆయన చెప్పారు.

కేంద్ర ఇంధన మంత్రి శ్రీ పి. శివశంకర్ మాట్లాడుతూ ఉస్మా. అసోసియేషన్ చేస్తున్న విద్యాప్రచార కృషిని మెచ్చుకొన్నారు.

తెలుగులో రాష్ట్రపతి ఉపన్యాసం

రాష్ట్రపతి శ్రీ జైల్‌సింగ్ అంతర్జాతీయ తెలుగుసంస్థ ప్రథమ మహాసభలో తెలుగులో తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత హిందూస్థానీలో మాట్లాడారు. "ఈ నాటి సభ అధ్యక్షుడు శ్రీ రామచంద్రదాసుగారు సోదర సోదరీ మణులారా నా నమస్కారం. ఈ రోజు అంతర్జాతీయ తెలుగుసంస్థ జరపుతున్న అభినందన ప్రథమ మహాసభ ప్రారంభించడం సంతోషం ఇంతకంటె ఎక్కువ మాట్లాడలేను. హిందుస్తానీలో మాట్లాడతాను" అని ఆయన అన్నారు.

అం. తెలుగుసంస్థ అధ్యక్షుడు శ్రీ వందేమాతరం రామచంద్రరావు స్వాగతోపన్యాసాన్ని మరాఠీ ఇంగ్లీషులో ప్రచురించి పంపిణీ చేశారు. అయితే రాష్ట్రపతికి సులువుగా అర్థం కావడానికి శ్రీ రామచంద్రరావు స్వచ్ఛమైన హిందీలో మాట్లాడారు.

సంస్థ డైరెక్టర్ శ్రీ మాటేటి రామన్న వార్షిక నివేదికను ఉర్దూలో ప్రారంభించి, ఇంగ్లీషులో చదివారు. ముఖ్యమంత్రి శ్రీ రామారావు ఒకరే పూర్తిగా తెలుగులో మాట్లాడారు. రాష్ట్రపతి జైల్ సింగ్ సౌకర్యార్థం హిందీలో మాటాడితే తప్పులేదనీ, కాని తెలుగువారు మరుక్షణమే తమలో తాము తెలుగులో మాటాడుకుంటునే తెలుగువల్లికి గౌరవమని శ్రీ రామారావు అన్నారు.

శ్రీ రామచంద్రరావు స్వాగతోపన్యాసం హిందీ, ఇంగ్లీషు, తెలుగుభాషల్లో జరిగాయి. అంతర్జాతీయ తెలుగు సంస్థ తయారుచేసిన ఒకే అర్థం, స్వరూపం కల దేశ భాషల పదజాలం సమానాంశ శ్రీ రామచంద్రరావు తమ ప్రసంగంలో పదర్శించారని ఒక ప్రముఖ ఆంధ్ర ప్రతినిధి వ్యాఖ్యానించారు.

ప్రశ్నపత్రాలు మొదటి రోజు తెలుగులో మరుసటి రోజు ఇంగ్లీషులో

హైదరాబాదు, జూలై 18

ఈ నెల 13వ తేదీన ఇక్కడ కోఆపరేటివ్ యూనియన్‌లో చేసిన కార్యదర్శులకై నూపడు వైజరుల (ప్రయివేటు అభ్యర్థుల సంవత్సరపు పరీక్షల ప్రారంభమయ్యాయి. అభ్యర్థులకు మొదటిరోజు పరీక్ష పత్రాలు తెలుగులో ఇచ్చారు రెండవ రోజు శైర్వింగు అభ్యర్థులకు తెలుగు ప్రశ్న పత్రాలు కచ్చి ప్రయివేటు వారికి మాత్రం పరీక్ష పత్రాలు ఇంగ్లీషులో ఇచ్చి తికమక చేశారు.

రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వము వారు అధికార భాష తెలుగుభాష అని, రాష్ట్రంలోని అన్ని ఆఫీసులలో పనులు తెలుగు భాషతో నిర్వహించాలని నొక్కి చెబుతున్నా కో-ఆపరేటివ్ యూనియన్‌లో పరీక్షి నిర్వహించి వారు ఒక రోజు తెలుగు మరొక రోజున కొందరికి తెలుగు ప్రశ్న పత్రాలు ప్రయివేటు అభ్యర్థులకు మాత్రం ఇంగ్లీషు ప్రశ్నపత్రాలు ఇస్తున్నట్లు తెలుస్తున్నది. దీనివల్ల పరీక్షలు వ్రాసే అభ్యర్థులు ఇబ్బందికి లోనైనట్లు తెలుస్తున్నది.

ఆధ్యాత్మిక తత్వానికి భారతీయే శరణ్యం-కంచిస్వామి

వరంగల్ రూరల్, జూలై 18 : ఐహిక వాంఛ కొరకు ఏ దేశానికైనా వెళ్ళవచ్చేనేగాని ఆధ్యాత్మిక తత్వం కొరకు భారతదేశానికి వస్తారు అని కంచి కామకోటి పీఠాధిపతులైన శ్రీ జయేంద్ర సరస్వతీ స్వామివారు యిక్కడ మజరీచేసి బహిరంగసభకు వాక్రువ్వారు. ప్రపంచంలోని అన్ని ప్రాంతముల లోను గల ముక్తికరు సజ్జనులు ఎవరైనను

వరంగల్‌లో శ్రీ శ్రీ శ్రీ జయేంద్ర సరస్వతి స్వామివారు

మన పవిత్ర పుణ భూమికి విచ్చేసి ఆత్మానందానుభూతినిపొంది తరించుచున్నారన్నారు. యిక్కడ గల గంగా, గోదావరి, కావేరి, నర్మద, పుణ్య నదులు, కాశి, రామేశ్వరాది పుణ్య క్షేత్రములు అనేక జ్యోతిర్లింగాదులు గల మన భారతావని దర్శించి తరించుచున్నారన్నారు.

కొద్దిమంది మహాను భావులు మాయా నివృత్తి పొంది పరమాత్మ సాక్షాత్కారం పొందుతారు. కొందరు ఉపాసన ద్వారా సత్ జన్మ పొందువారు. మరికొందరు, పుణ్యతీర్థముల దర్శించి పుణ్య క్షేత్రములలో చనిపోయి ముక్తికి పాటుపడుతారని అన్నారు.

అయోధ్య, మథుర, హరిద్వార, కాశి, కాంచి, అవంతిక మున్నగు మోక్షదాయక ప్రదేశములు దర్శించి, మన చరిత్ర గొప్పదని చెప్పుట గాకుండా మన ఆచరణతో మన విశేషము ప్రదర్శించవలె నన్నారు.

శంకర భగవత్పాదులు చెప్పినరీతిగ ప్రతివారు గీతను, విష్ణు సహస్రనామముల పారాయణ చేయుచూ, శ్రీ భగవన్నామ స్మరణ, సజ్జన సాంగత్యము, దీన జనుల నాదరించుట చేయుచూ తరించా లన్నారు.

త్యాగరాజు, రామదాసు, శివాజి, పోతనలాగా ప్రతివారూ సార్థకతను పొందాలన్నారు.

శ్రీ జయేంద్ర సరస్వతి స్వామివారికి నరసరావు పేటలో శ్రీ పట్టాభిస్వామి వారి దేవస్థానం వారు. అన్ని సదుపాయముల నొసగారు. దుర్గాభవన్ నేను గోస్వామి వారు యిక్కడ 2 రోజులు వుండనట్లు, అనిశి ఏర్పాట్లు స్వయంగా సమకూర్చారు.

కొత్తవారికి ఉద్యోగాలు

బందరు, జూలై 18: ప్రభుత్వ ఉద్యోగులు సమ్మె ప్రారంభించినందున క్రొత్త వారిని ఉద్యోగాలలో నియమించడం ఇక్కడ ప్రారంభమైంది. రెవెన్యూ శాఖలో 12 మంది గుమాస్తాలు, ముగ్గురు టైపిస్టులు, ముగ్గురు పైరోలా, ముగ్గురు డ్రైవర్లను కలెక్టరు నిన్న నియమించారు.

పోలీసు మూవరింగ్ పెట్రోల్ 20 మంది డ్రైవర్లను నేడు క్రొత్తగా నియమించారు. వేరొక మంది విద్యావంతులైన నిరుద్యోగులు ప్రభుత్వానికి అండగా నిలిచేందుకు జీతాలు ఎంత అవసరకాలుండా పని చేసేందుకు ముందుకు వస్తున్నందున ప్రభుత్వంలో పని చేసేందుకు ఇలా ముందుకు వచ్చిన వారిని సర్వీస్ కమిషన్‌తో సంబంధం లేకుండా నియమించేందుకు కలెక్టర్లకి అధికారాలు జారీ చేయాల్సిందిగా జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ సుందర సత్యనారాయణ మాన్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. పనిలో చేరకుండా ఇక్కడ జిల్లా పరిషత్‌లోని మొత్తం 166 మంది పనికి హాజరై నందుకు ఈ ఉద్యోగులను శ్రీ సుందర అభినందించారు.

జిల్లాలో మొత్తం పంచాయితీరాజ్యలో 1163 మందిలో 131 మంది మాత్రమే డ్యూటీకి రాలేదని సోమవారం నుండి వారు హాజరు కావాలని అలా హాజరు కాకపోతే మాకు శ్రమ కలిగించి కొత్త వారిని నియమించడానికి అవకాశం కలిగించిన వారవుతారని శ్రీ సుందర అన్నారు. ప్రభుత్వానికి ప్రజలు, యువకులు అందిస్తున్న సహకారానికి ఆయన అభినందనలు తెలిపారు.

బందరు డివిజన్‌లో

బందరు డివిజన్‌లోని బందరు పట్టణం, బందరు తాలూకా లోని పెడన, బంటుమిల్లి, పల్లపల్లి, అవనిగడ్డ, కోడూరు, నాగాయలంక గ్రామాలలో కూడా నిన్నటి నుండి ఈ నెల 30 వ తేదీవరకు పోలీసు చట్టం సెక్షన్ 30 ని అమలు చేస్తూ డి.ఎస్.పి. ఎస్. శశిధర్ ఉత్తర్వులు జారీ చేశారు.

ఉద్యోగుల సమ్మె కారణంలో సభలు, పూరేగింపులు క్రమబద్ధం చేసేందుకు ఈ ఉత్తర్వులు జారీ చేసినట్లు చెప్పబడింది.

విజయవాడలో 10మంది తాత్కాలిక నియామకం

విజయవాడ, జూలై 18: ఎన్.జి.వోలు సమ్మె చేయడంలో 10 మందిని ఇక్కడ శనివారంనాడు తాత్కాలికంగా క్రొత్త వారిని నియమించినట్లు సబ్ కలెక్టరు నిన్నసాయంత్రం తెలియజేశారు.

మరణశిక్ష పునరుద్ధరణకు బ్రిటన్ కామన్స్ సభ తిరస్కృతి

లండన్, జూలై 18:

మరణశిక్షను పునరుద్ధరించి ప్రయత్నాన్ని బ్రిటన్ కామన్స్ అత్యధిక మెజారిటీతో తిరస్కరించింది. ఇలా కామన్స్ ఈ శిక్షను తిరస్కరించడానికి కొద్ది గంటల ముందే ఉత్తర ఐర్లాండ్‌లో గెరిల్లాలు జరిగినవి పంపారు. వీటిలో ఎనిగుడు సైనికులు.

ఈ శిక్షను వ్యతిరేకంగా కామన్స్‌లో అనుకున్నదానికన్నా ఎక్కువ మంది ఓటు చేశారు. శిక్షకు అనుకూలంగా పది నుంచి ఓట్లకంటే వ్యతిరేకంగా ఎక్కువ ఓట్లు 145 అధికం. బ్రిటన్‌లో మరణశిక్ష (ఉరిశిక్ష) ఇక శాశ్వతంగా రద్దయినట్లే పని పలువురు ఎం. పి. లు భావిస్తున్నారు.

కిడ్నాపర్లకూ హత్యలకు పాల్పడే ఈ శిక్షకు సంబంధించిన 5వ పరిణామము నభ వారు తిరస్కరించారు. మరణ శిక్షను మళ్లీ పునరుద్ధరించాలనే ప్రధాన ప్రతిపాదనను సభలో తొలుత కన్సర్వేటివ్ పార్టీ సభ్యుడొకరు ప్రవేశపెట్టారు.

ఈ ప్రతిపాదనపై ఏడు గంటలపాటు అనుకూల ప్రతికూల వాదోపవాదాలు జరిగాక దీనిని సభవారు తిరస్కరించారు. 18 సంవత్సరాల క్రితం మొదటిసారిగా తిరస్కరించబడిన మరణ శిక్షను పునరుద్ధరించడానికి చాలా ప్రయత్నాలు జరిగాయి. ప్రతిసారీ కామన్సు దానిని తిరస్కరిస్తూనే వచ్చింది.

ప్రధాని శ్రీమతి మార్గరెట్ థాచర్ ఉరి శిక్షను సమర్థిస్తున్నారనేది అందరికీ తెలిసిన విషయమే అయినా, ఆమె మంత్రివర్గం, పార్టీలోకూడా ఈ విషయంపై భిన్నాభిప్రాయం వెల్లడైంది. అయితే సభ్యులకు తమతమ అంతరాత్మ ప్రబోధాన్ని అనుసరించి ఓటు చేసే స్వేచ్ఛ ఇవ్వబడింది.

హత్యలకు పాల్పడే ఉగ్రవాదులకు మరణశిక్ష విధించాల్సిందే అన్న దేశీయాంగ శాఖ మంత్రి విలియమ్ విట్లాస్‌ను ప్రతిపక్ష, అధికారపక్ష సభ్యులు ఎలుగెత్తి తీవ్రంగా విమర్శించారు.

స్త్రీలకు ప్రత్యేకంగా వాణిజ్యపరమైన శిక్షణ సంస్థలు

మద్రాసు, జూలై 18:

శ్రీలంక ఎక్కువగా ఉద్యోగావకాశాలను సృష్టించలేని స్థితిలో ఉండటంవల్ల వాణిజ్యపరమైన శిక్షణ సంస్థలను, వృత్తి విద్యాశిక్షణ సంస్థలను నెలకొల్పవలసిందిగా కేంద్రం రాష్ట్రాలను కోరినట్లు కేంద్ర కార్మిక మంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ ఇక్కడ తెలియజేశారు.

శ్రీలంక ఉద్యోగావకాశాలపై కేంద్ర ప్రభుత్వానికి సలహా ఇచ్చేందుకు కార్మిక మంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ చైర్మన్‌గా 19 మంది సభ్యులతో కూడిన సలహా సంఘాన్ని కేంద్రం ఏర్పాటు చేసింది.

ఉపాధ్యాయ శిక్షణా కళాశాలలలో సీట్లు పెంచాలి

జనగామ, జూలై 18:

రాష్ట్రంలో పెరుగుతున్న ఉపాధ్యాయుల్ని నియమించనున్నందున ఉపాధ్యాయ శిక్షణా సంస్థలలోను, విద్యా శిక్షణ కళాశాలలలోను సీట్ల సంఖ్యను పెంచాలని వరంగల్ జిల్లా తెలుగుదేశం పార్టీ కేంద్ర పరిషత్ సభ్యులు శ్రీ యస్. ప్రమోద్ పాల్‌రెడ్డి, శ్రీ పి. టి. దళవాయి విజ్ఞప్తి చేశారు.

ప్రవేశ పరీక్షలో అతి గడ్డలైన మహిళలందరికి సీట్లు లభ్యం అయ్యేలా చూడాలని ఆయన కోరారు. (కం)

గఫార్‌ఖాన్‌పై నిషేధాజ్ఞలు

ఇస్లామాబాద్, జూలై 18:

భారత అరిత ప్రభుత్వ సంస్థ గుంటి పాకిస్తాన్ ప్రధాన మంత్రి శ్రీ మహమ్మద్ ఖాన్ జూనేజో చేసిన వ్యాఖ్య "అనుచితము, యథార్థతను విరుద్ధము" అని భారత ప్రభుత్వ కార్యాలయం అభ్యంతరం తెలిపింది.

భారత్‌లో పరిణామాలపట్ల ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఖండించదగినదని సూచించింది. ఉభయదేశాలమధ్య మైత్రి అవగాహన పెంపొందించే కృషికి జరుగుతున్న తరుణంలో ఇలా వ్యాఖ్యానించడం అవాంఛనీయమని దౌత్య కార్యాలయ ప్రతినిధి పేర్కొన్నారు.

"పాకిస్తాన్ టైమ్స్"కు ప్రధాని నిన్న లేఖరో పద్నాలుగేళ్లుగా నిర్బంధంలో ఉన్న అసమానతిరస్కరణీయమైన వ్యాఖ్యానాలు చేయడం బాధాకరమయిన విషయంగా పేర్కొన్నారు. ప్రధాన సాధనాలలో ఇట్టి వ్యాఖ్యలు వెలువడుతూవుండడం అవ్యక్తమైనదిగా తోచిందన్నారు.

ఆర్థికమయిన చిక్కులను పరస్పరం అరిం చేసుకోవడం వర్తమాన దేశాలకు చాలా అవసరమని తెలిపారు. పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ చక్కగానే వుందని శ్రీ హక్ పాల్గొనడం సంతోషకరమైన విషయమే అయినా భారత ఆర్థిక వ్యవస్థ కూడా సమస్తంగా బాగానే వుందని పేర్కొన్నారు. భారత్‌లో పరిస్థితి ఆశాజనకంగా మారిపోతుందని లేదని నిష్ఠం చేశారు. ప్రముఖ కేంద్ర పరిశీలకులే ఈ విషయం అంగీకరిస్తున్నట్లు తెలిపారు. కొన్ని వర్గాల వారిలో పొట్టిశాఖారిగోవం వుందనేది ఇది ప్రమాదంలో చాలా చోట్ల సాధారణంగా కనుపించే విషయమేనని పేర్కొన్నారు. శ్రీమతి ఇందిరాగాంధీ తెలిపినట్లు 12 కోట్ల మంది ప్రజలను దుర్భర దారిద్ర్యం నుంచి తీసివేయగలిగామని కనపరిచారు.

రైళ్ల రాక పోకలు

హైదరాబాద్ (బ్రాడ్‌గేజ్)

	పోక	రాక
బెంగుళూరు ఎక్స్‌ప్రెస్	మ. 2—50	సా. 4—15
గోల్కొండ ఎక్స్‌ప్రెస్	మ. 2—15	మ. 1—35
మద్రాస్ ఎక్స్‌ప్రెస్	మ. 3—55	ఉ. 8—45
కాకతీయ ఎక్స్‌ప్రెస్	సా. 5—15	ఉ. 9—45
రాయలసీమ ఎక్స్‌ప్రెస్	సా. 5—40	ఉ. 8—30
గోదావరి ఎక్స్‌ప్రెస్	రా. 7—05	ఉ. 7—15
విశాఖపట్నం (ఢిల్లీ) ఎక్స్‌ప్రెస్	రా. 8—55	ఉ. 6—15
బొంబాయి ఎక్స్‌ప్రెస్	రా. 9—05	ఉ. 5—50
నాగపూర్ పాసింజర్	ఉ. 6—20	రా. 11—55
కాయచూర్ పాసింజర్	ఉ. 6—55	ఉ. 11—15
నల్గొండ పాసింజర్	మ. 3—00	మ. 12—15
పూనె పాసింజర్	సా. 6—40	రా. 9—50
సికింద్రాబాద్ పాసింజర్	రా. 10—15	ఉ. 8—05

సికిందరాబాద్ (బ్రాడ్‌గేజ్)

ఆంధ్రప్రదేశ్ ఎక్స్‌ప్రెస్	ఉ. 7—30	మ. 2—10
కృష్ణా ఎక్స్‌ప్రెస్	ఉ. 6—20	రా. 9—45
కోణార్క్ ఎక్స్‌ప్రెస్	మ. 12—25	సా. 3—40
గోల్కొండ ఎక్స్‌ప్రెస్	మ. 2—50	మ. 12—55
మద్రాస్ ఎక్స్‌ప్రెస్	సా. 4—35	ఉ. 7—55
మిరార్ ఎక్స్‌ప్రెస్	సా. 4—35	ఉ. 11—45
కాకతీయ ఎక్స్‌ప్రెస్	సా. 5—50	ఉ. 9—00
గోదావరి ఎక్స్‌ప్రెస్	రా. 7—45	ఉ. 6—35
పరసాపూర్ ఎక్స్‌ప్రెస్	రా. 9—00	ఉ. 6—20
ఫకీరుద్దీన్ (ఢిల్లీ) ఎక్స్‌ప్రెస్	రా. 9—45	ఉ. 5—20
సర్దిపేట్‌వాడ్ పాసింజర్	ఉ. 9—15	రా. 7—20
తిరుగంవతి షటిలి	ఉ. 6—20	సా. 5—05
నాగపూర్ పాసింజర్	ఉ. 7—40	రా. 10—40
నల్గొండ పాసింజర్	సా. 3—50	ఉ. 11—15

గమనిక:

1. ఆంధ్రప్రదేశ్ ఎక్స్‌ప్రెస్ వారమునకు రెండుసార్లు సికిందరాబాద్ నుండి ఆది, మంగళ, బుధ, శుక్ర వారములలో బయలుదేరును. ఢిల్లీ నుండి ఇదే ఎక్స్‌ప్రెస్‌లు సికిందరాబాద్‌వరకు ఆది, మంగళ, గురు, శుక్రవారములలో చేరును.

2. బెంగుళూరు-న్యూఢిల్లీల మధ్య కర్నాటక ఎక్స్‌ప్రెస్‌లు సికిందరాబాద్ ద్వారా ప్రయాణించును. బెంగుళూరు నుండి న్యూఢిల్లీ పోవు ఎక్స్‌ప్రెస్‌లు ప్రతి సోమ, గురు వారములలో సికింద్రాబాద్‌నకు ఉ. 7.15 గం. లకు చేరి ఉ. 7.30 గం.లకు బయలుదేరును. న్యూఢిల్లీ నుండి బెంగుళూరు పోవు ఎక్స్‌ప్రెస్‌లు సికింద్రాబాద్‌నకు ప్రతి మంగళ, శుక్ర వారములలో ఉ. 5.45 నకు చేరి, ఉ. 6.00 గం.లకు బయలుదేరును.

సికిందరాబాద్ (మీటర్ గేజ్)

గుంతకల్ ఎక్స్‌ప్రెస్	రా. 9—10	ఉ. 6—10
వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్	సా. 3—05	ఉ. 9—40
అజంతా ఎక్స్‌ప్రెస్	సా. 6—35	ఉ. 8—45
అజ్మీర్ ఎక్స్‌ప్రెస్ (బైవీక్లీ)	రా. 8—45	ఉ. 4—30
ముంబాయ్ పాసింజర్	ఉ. 5—15	రా. 10—40
నిజామాబాద్ పాసింజర్	ఉ. 10—50	ఉ. 9—55
అజ్మీర్ ఫాస్ట్ పాసింజర్	మ. 3—20	మ. 2—45
ముంబాయ్ ఫాస్ట్ పాసింజర్	రా. 9—20	ఉ. 6—30

కాచిగూడ (మీటర్ గేజ్)

వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్	మ. 3—28	ఉ. 9—15
అజంతా ఎక్స్‌ప్రెస్	సా. 6—00	రా. 9—25
అజ్మీర్ ఎక్స్‌ప్రెస్ (బైవీక్లీ)	రా. 8—05	ఉ. 5—10
బ్రోడాచలం పాసింజర్	ఉ. 6—10	రా. 9—10
మహబూబ్‌నగర్ పాసింజర్	ఉ. 9—15	సా. 5—45
అజ్మీర్ ఫాస్ట్ పాసింజర్	మ. 2—40	మ. 3—35
కర్నూల్ పాసింజర్	మ. 1—10	సా. 4—50
ముంబాయ్ ఫాస్ట్ పాసింజర్	రా. 8—40	ఉ. 7—25
గుంతకల్ ఎక్స్‌ప్రెస్	రా. 9 35	ఉ. 5—35

అఖిల బ్రాహ్మణ కమ్యూనిటీ అభివృద్ధి సంస్థచే నిర్వహించబడు

జంట నగరాల బ్రాహ్మణుల తృతీయ సమావేశం

రాఘవేంద్ర మఠం, బర్కత్ పురా, హైదరాబాదు వద్ద

24 జూలై 1983 ఉదయం 8 నుండి రాత్రి 8 గం. వరకు

ముఖ్య అతిథి: శ్రీ కాణం రామచంద్రరావు
పాల్గొనువారు: శ్రీ బి. ఆంజనేయులు
అధ్యక్షులు: వి. సి. బ్రాహ్మణ ఫెడరేషన్.

అన్ని భాషలకు చెందిన బ్రాహ్మణులంతా ఈ సమావేశమునకు ఆహ్వానింపబడుచున్నారు.

డెలిగేట్ రుసుము రూ. 10/— రిసెప్షన్ కమిటీ రూ. 116/—

తదుపరి వివాహ సమావేశం 18—9—1983 నాడు జరుగును.

పి. అండ్ టి. సివిల్ డివిజన్, విజయవాడ.

టెండరు నోటీసు

ఈదిగువ తెలియపరచిన పనికి పి అండ్ టి సివిల్‌విభాగము, పి.పి.డబ్ల్యు.డి. ఎం.ఇ.ఎస్.రైల్వేస్‌మరియు రాష్ట్ర పిడబ్ల్యు.డి.లకు చెందిన గుర్తింపబడిన అర్హత గల కంట్రాక్టర్లనుండి సీలువేసిన టెండర్లను ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పి అండ్ టి సివిల్ డివిజన్, వెంకటేశ్వరపురం, విజయవాడ—10 వారు భారత రాష్ట్రపతి తరపున కోరుతున్నారు. ఇటీవల అదాయపుపన్ను చెల్లించిన సర్టిఫికేట్లను, మరియు పై తెలిపిన పి శాఖలలోగాని గుర్తింపబడిన కంట్రాక్టర్లుగా తగు రుజువులను తెలియపర్చుతూ ఆయా ఇంజనీర్ ఇన్‌చార్జి జత గిన సర్టిఫికెటు దాఖలుపర్చిన వారికి టెండరు షెడ్యూల్లు జారీచేయబడును.

క్ర.సం.	పని పేరు	భీమవరంవద్ద డి.ఇ.టి./ఎస్.డి.ఒ.టి. ఆఫీసునిర్మాణం పార్టు 'ఏ' బిల్డింగ్ పార్టు 'బి' సర్వీసెస్
1.	టెండరు అంచనా విలువ —	రు. 7,13,362/—
2.	ఇ. ఎం. డి. —	రు. 14,267/—
3.	టెండరు ఫారం ఖరీదు —	రు. 41—60 పైసలు
4.	టెండర్లు జారీచేయుటకు ఆఖరుతేది—సమయము	4—8—1983 సా. 3గం.
5.	టె

తెలంగాణా, రాయలసీమలలో కరువు పనుల కై విజ్ఞప్తి

హైదరాబాదు, జూలై 18: తెలంగాణా రాయలసీమ ప్రాంతాలలో కరువు పనులు విస్తృతంగా నిర్వహించి పేదలకు ఉపాధి చేకూర్చవలసిందిగా ఇంధన శాఖ మంత్రి, ఇం. కాం. శాఖ నిర్వహిస్తున్న శ్రీ పి. గోవర్ధనరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

వర్షాభావంవల్ల నల్గొండ, మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలలోను, వరంగల్ జిల్లాలోని కొన్ని ప్రాంతాలలోనూ మంచినీటి సమస్య ఏర్పడిందని పిలుపునిస్తూ అయన అన్నారు.

కరువు పనులకు గాను కేంద్రం ఇచ్చిన దు 60 కోట్లలో కొంతభాగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఇతర పనులకు మళ్ళించిందని అయన ఆరోపించారు.

ఇటీవల క్షీణావస్థలపై అమ్మకం పన్ను పెంచడం వల్ల రైతులకు సమస్యలు సృష్టించి నష్టపరుస్తుంది. కనుక దాటిని అమ్మకం పన్నుమంది మినహాయించాలని ప్రభుత్వాన్ని అర్థించారు.

గోనోపాది లభించక నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాలనుంచి ప్రజలు ఇతర ప్రాంతాలకు వలసలు వెళుతున్నారని అయన అన్నారు. ఈ ప్రాంతాలకు పశుగ్రాసాన్ని కూడా తగినంతగా ప్రభుత్వం సప్లయ్ చేయాలన్నారు.

మాజీమంత్రి శ్రీ బాగారెడ్డి మాట్లాడుతూ తగినంత వర్షంలేక మెదక్ జిల్లా, రామాయంపేట, జహీరాబాదు, గజ్వేల్‌లలో మంచినీటి కొరత ఏర్పడిందని, జహీరాబాద్ తాలూకాలో చెరువు నీరు నగరానికి సగం ఎండిపోయిందని అన్నారు.

1982-83లో రైతులకు ఇవ్వవలసిన రు. 185 చెల్లించిన నిజాం షుగర్ కార్మాగారం ఇప్పుడు రు. 130 మాత్రమే చెల్లిస్తోందని, చెరకు పండించే రైతులకు ఈ వారకి చెల్లించవలసిన బకాయిలు రు. 8 కోట్లదాకా ఉంటుందని అయన చెప్పారు.

ప్రధాని కావాలన్న ఆలోచనే రాలేదు

తంచావూర్, జూలై 18: దేశానికి దాని ప్రధాన మంత్రిగా తమను అర్హిద్దరన్నట్లు వెలువడిన వార్తలు నిరాధారమని శ్రీ రాజీవ్‌గాంధీ చెప్పారు. అలా తయారు చేయడం ఎవరికి సాధ్యము కాదని, అసలు ఆ ఆలోచనే తమకెన్నడూ రాలేదని అన్నారు.

యువ భారతి కార్యవర్గం

హైదరాబాదు, జూలై 18: యువభారతి ఎన్నికలలో ఈక్రింది వారిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.

అధ్యక్షులు: డా. ఇరివింటి కృష్ణమూర్తి
ఉపాధ్యక్షులు: డా. తిరుమల శ్రీనివాసాచార్య, శ్రీ ఎ. వెంకటరావు (మధుప)
శ్రీమతి కె. జి. లక్ష్మి, కార్యదర్శి: శ్రీ ఎ. రామలింగేశ్వరరావు, సహకార్యదర్శులు: శ్రీ పై. వి. వివేకానందం, శ్రీ ఎ. రవీంద్ర, శ్రీ డి.వి. హనుమంతరావు, కోశాధికారి శ్రీ ఎన్. వి. ప్రభాకరరావు. డా. వి. విశ్వనాథం సమావేశ కర్తగా వియుక్తులయ్యారు.



విజయవాడలో ఇంటింటికీ వెళ్లి ఎన్. జి. వో.ం సమ్మెకి వ్యతిరేకంగా ప్రచారంచేస్తున్న తొలనవళ్ళుడు శ్రీ ఎ. జయప్రకాశ్.

సమైక్య మార్క్సిస్టుపార్టీ ముద్దతు

విజయవాడ, జూలై 19: మార్క్సిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గం ఈనెల 16, 17 తేదీలలో అక్కడ సమావేశమై ఎన్. జి. ఓ. సమ్మెపూర్తిగా బలపరుస్తూ తీర్మానించింది. ఈ సమావేశ తీర్మానాలను రాష్ట్ర కమిటీ కార్యదర్శి శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య వేదికపై విలేకరులకు విడుదలచేశారు.

ప్రభుత్వానికి ఎన్. జి. ఓ. నాయకుల మధ్య చర్చలు విఫలమైనాయి. అత్యవసర పరిస్థితిలో 16 వ తేదీనుండి నిరవధిక సమ్మె ప్రారంభమైంది. కొత్తగా ఏర్పడిన కాంగ్రెసు ఐ నేతలు తెలుగుదేశం ప్రభుత్వానికి, ప్రభుత్వ సిబ్బందికి మధ్యలో పొరుపర్యంగా పరిష్కారం కావాలని కొందరుమంత్రి కోరుకుంటూ వచ్చిన మార్క్సిస్టు పార్టీ అండ్ రాష్ట్ర కార్యదర్శివర్గం ఈ వైఫల్యానికి తన విచారాన్ని వెల్లడిస్తోంది.

వివరాలు ఉద్యోగుల ప్రాథమిక హక్కులను హరించే విషయం ప్రధానమైన సమ్మె సమస్యగా తేలింది. అర్థిక హక్కులు అటూ ఇటూగా కొంత సర్దుబాటు అయినా పూర్తిగా పరిష్కారం కాకపోవడం కష్ట పరిస్థితి తర్కంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులూ అందరినీ ఆగ్రహానికి లోనుచేశాయి. సమ్మె పోరాటంలకు దారితీశాయి. ఇతర కోర్కెలను గుర్తించిన సందర్భాలలు, ఈ విషయంలో కూడా ప్రభుత్వవాదా కొన్ని వాగ్దానాలు విస్తరిస్తూ సందర్భాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయులు తదితర సంఘాలు కొన్నిసమ్మెను ఉపసంహరించుకున్నా ఈ ప్రాథమిక నిబంధనలు రద్దుచేసిన అర్డినెన్సు మాత్రం అందరికీ ఆవేదన కలిగిస్తూనేఉన్నది. సమ్మె చేస్తున్న వారికి పూర్తిగా సంఘీభావంగానే నిలబడ్డారు.

ఏనైనా ఉద్యోగ సంఘాల నాయకులు, కొత్తగా ఏర్పడిన ఇందిరా కాంగ్రెసుతో ప్రభుత్వం ఎడ మరికొంత సహనం, సమన్వయం సౌహార్దపర్యంగా వర్తించుకుంటుకోవడంలో మరికొంత మెలకువను ప్రదర్శించి యుండుంటలసిందనీ, ప్రచారంలో సైతం మరింత ప్రజలకు వచ్చువెన్నుకుపోదారిని అనుసరించి యుండుటలసిందనీ మార్క్సిస్టు పార్టీ మొదటినుండీ భావిస్తూనే వచ్చింది.

ఆకస్మిక ప్రకారం కేంద్రాన్నూ, ప్రతిపక్ష పార్టీలతో కూడా సంప్రదించి, పరుగుమయాలను గుర్తించి సమ్మె పోరాటాన్ని ఆశాజనకంగా చేయగల్గవలసిన మార్గాలకు దృష్ట్యాను వారు మరికొన్ని జాగ్రత్తలు తీసుకొని యుండుటలసింది. ఎన్. జి. ఓ.లు తమ ప్రాథమిక నిబంధన పట్ల రక్షణకోసమూ, ఇదివరకే గుర్తించబడిన కోరికల కష్ట కోసమూ పోరాడుతున్నారు. అహక్కులను గుర్తించేదిపోయి, ప్రభుత్వం దండనాయుధ ప్రయోగానికి పూనుకొన్నది. ప్రజాస్వామిక శక్తులు దేశవ్యాపితంగా ఏ ఎస్మా ప్రయోగాన్ని ఖండిస్తూ వచ్చాయి, ఆ ఎస్మాను అనుసరించే ఒక్క పెట్టుడ అర్డినెన్సు ద్వారా అనేక సర్వీసులను అత్యవసర సర్వీసులుగా జముకట్టి పీడిత శక్తులకు ప్రాథమిక హక్కుగా రాజ్యాంగ చట్టంచేత కూడా గుర్తించబడిన సమ్మె హక్కును నిషేధించింది. పైగా ప్రభుత్వానికి, ప్రభుత్వం సిబ్బందికి మధ్య తేల్చుకోవలసిన ఈ సమస్యలపై తన తెలుగుదేశం పార్టీని, దాని అనుచరులను సమీకరించి సమ్మెను విచ్ఛిన్నం చేయాలన్న ప్రయత్నాలకు, ప్రచారాలకు ఆక్రమంగా పాలుపడ్డది. సమ్మె చేసేవారిని తొలగిస్తానునే హెచ్చరిక మంత్రులు, ప్రచారకులు సమ్మెచేసేవారిని డిస్మిస్‌చేసి కొత్తవారిని పెడతామని చేస్తున్న ప్రచారం బహు విశాఖాకరదైనదిగా మార్క్సిస్టుపార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గం భావిస్తూ, అవిత్రగడలను, పద్ధతులను ఖండిస్తోంది. పీడిత ప్రజలూ ప్రజాస్వామిక శక్తులూ ఇటువంటి ప్రజావ్యతిరేక చర్యల్లో పాల్గొనరాదని గుర్తుచేస్తోంది. సమస్య ఈ కోరిక్కి వచ్చిన తర్వాత కష్ట జీవుల పార్టీగా ఉన్న కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) తన విద్యుక్త ధర్మంగా ఉద్యోగుల సమ్మెకు పూర్తి మద్దతును ప్రకటిస్తోంది.

అయినా ఎన్నటివుడు సంప్రదింపులకు, సామరస్య పరిష్కారానికి ప్రభుత్వం గాని, ప్రభుత్వోద్యోగులుగాని ప్రయత్నిస్తూనే ఉండాలని మరొక కార్యదర్శివర్గం కోరుతోంది.

కల్లు గీత పనివారి డిమాండ్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 18: కల్లు గీత పనివారి సహకార సంఘాల వదకం క్రింద జిల్లా, రాష్ట్రస్థాయిలో పట్టణ ప్రాంతాలలో కల్లుగీత పనివారికి లబించేట్లు మాసేందుకు క్రిందపురపాలక సంఘాలు, పారిశ్రామిక సంఘాలను ఏర్పాటు చేయాలని కూడా ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.

ఇది ఇలా ఉండగా హరిజన, గిరిజన వెనుకబడిన వర్గాలు, అల్ప సంఖ్యాక వర్గాల సమగ్రతకై ఆంధ్రప్రదేశ్ కల్లుగీత పనివారికి కల్పించే సౌకర్యాలు అర్హులకు లబించేట్లు మాసేందుకు ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.

కల్లుగీత పనివారికి కల్పించే సౌకర్యాలు వారికి లబించేట్లు మాసేందుకు జిల్లా, రాష్ట్రస్థాయిలో పట్టణ ప్రాంతాలలో కల్లుగీత పనివారి రాష్ట్ర ప్రభుత్వాన్ని కార్యదర్శి వర్గం ఎప్పుడూ గుర్తుచేస్తూనే వచ్చింది. కేంద్రాన్ని ఏర్పడ్డ ఇందిరా కాంగ్రెసేతర ప్రభుత్వం తొలుతనే తన సిబ్బందితో పర్యవసాన కిగడం అనుచితమని మార్క్సిస్టు పార్టీ భావిస్తూ, దాని విచారణనే కోరుకుంటూ వచ్చింది. కాని ప్రభుత్వం తొందరపాటుతో బదలీ నిరవధిక వయస్సును అర్డినెన్సు ద్వారా కుదించింది. దాన్ని సమర్థించుకుపోదుకు, దీర్ఘకాలంగా గుర్తించబడిన కొండు ప్రాథమిక నిబంధన ప్రాసెజీసు రద్దు చేస్తూ మరో అర్డినెన్సును జారీ చేసింది. ఆ అర్డినెన్సు కేవలం ఆ ఒక్క సమస్యకే పరిమితం గాకుండా ఉద్యోగులకున్న ఇతర సదుపాయాలకు కూడా ఎసరు పెట్టడం, ఆ అర్డినెన్సును తెలుగుదేశ ప్రభుత్వం అధికారంలోనికి రాక పూర్వం నుంచే 1969 నుండి అమలు జరపడానికి ఉద్యోగులు పోరాడుతున్నారు.

పల్లెసీమ

తేదీ. 15 న జనాభాలో

"మా ఊరి సమస్య"లో ఒక ఊరికి సంబంధించిన ఏదో ఒక సమస్యని గురించి చాలా బాగా వెల్యుయేటుచేసి మాత్రం వీలుకుదేర్చుకి.

కాత్త శ్రద్ధ "పల్లెసీమ"లో అంతకన్నా కొంచెం విపులంగా గ్రామం సమస్యలని గురించి వ్రాయవలసి వస్తే వెల్యుయేటుచేసి అవకాశం ఉంటుంది.

"పల్లెసీమ" శీర్షికకి ఆశించి పంపేవారు గమనించవలసిన విషయాలు:

(1) ఈ శీర్షికకి పంపే రచనలు 350 అక్షరాలకు మించి ఉండరాదు.

(2) తెలుగువారి గ్రామాల పరిస్థితి ఎలాగ ఉందో జాగ్రత్తగా తెప్పే రచనలనే "పల్లెసీమ"లో వెల్యుయేటుచేయబడుతున్నాయి.

(3) ఈ శీర్షికకి రాసేవారు తమ ఊరిని గురించి గాని, తమ ప్రాంతంలోని గ్రామాల పరిస్థితి గురించి గాని, మొత్తంమీద ఆంధ్రప్రదేశ్‌లో గ్రామాలని గురించి గాని తాయవచ్చు సమస్యలు.

(4) నగరవాసుల జీవనానికి, గ్రామవాసుల జీవనానికి మధ్యగల వ్యత్యాసాలకూడా "పల్లెసీమ" రచనల వస్తువులావచ్చు.

(5) రచనలు కాగితానికి ఒక వంతున మాత్రమేరాసివుండాలి.

(6) "పల్లెసీమా"కి పంపే ప్రతి రచనకీనూ ఈ కింది హామీని జతచేరవలెను.

(7) ఆంధ్రపత్రికలో వచ్చిన ప్రతి "పల్లెసీమ" రచనకీ రు. 15-00 బహుమతి ఇస్తాము.

(8) ప్రతిరచనలోని భావాలు ఎదుటవారి మనస్తత్వంతోనూ తప్పు పట్టకుండా జాగ్రత్త వహించవలెను.

(9) రచయిత "పల్లెసీమ" అని మాత్రంగా రాయాలి.

(10) రచనలు ఈ కింది చిరునామాలో తేదీతో ఒక వారికి పంపాలి. (వ్యక్తుల పేరు పంపరాదు.)

సంపాదకుడు,
ఆంధ్రపత్రిక,
గాంధీనగర్,
విజయవాడ-520003.

లేదా

సంపాదకుడు,
ఆంధ్రపత్రిక,
బషీర్‌బాగ్,
హైదరాబాదు-500029

పాఠకులు ఎప్పటిలాగే ఈ శీర్షికలో పాలుగొని దానిని విజయవంతం చెయ్యగలరని ఆశిస్తున్నాము!

పేరు.....
చిరునామా.....
.....
.....
ఊరు.....
.....
జిల్లా..... పిన్.....

చౌకపోస్టు ఆటంకాలు ధ్వంసం

వెల్లూరు, జూలై 18: ఈనెల 14వ మూర్నూరుపేట, తడ, తీరుమంగళం పరిధిలో చౌకపోస్టు ఆవరోధాలను విధ్వంసంచేసి 14 బియ్యం లారీలు మద్రాసు వైపు వెళ్లాయని అధికారులు తెలియజేశారు.

హెడ్ లైట్లు వేయకుండా డ్రైవర్లు దుస్సాహసంతో ఈ పని చేశారని అధికారులు పేర్కొన్నారు.

ఈ సంఘటనల గురించి పై అధికారులకు వర్తమానం పంపించాడు. (వి)

సర్వేయర్‌కు లక్షలఆస్తి!

హైదరాబాదు, జూలై 18: విశాఖపట్నంలోని ఒక తాలూకా సర్వేయర్ ఇంటిపైనా, అతని బంధువుల ఇండ్లపైనా అవినీతి నిరోధక శాఖ దాడి చేసి అతనికి లక్షలాది రూపాయలు విలువచేసే స్థిరాస్తులు విస్తారంగా ఉన్నట్లు కనుగొని అతనిపై అవినీతి నిరోధక చట్టం క్రింద కేసు నమోదు చేసి అతనిని సస్పెండ్ చేయవలసిందిగా జిల్లా కలెక్టరును కోరినట్లు అవినీతి నిరోధక శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

మైనరు బాలికపై మానభంగ యత్నం

తెనాలి, జూలై 18: తెనాలి తాలూకా కుండూరు గ్రామ నివాసి శ్రీ జడుగు మిర్తి వెంకట స్వామి అనే రజకునిపై పరుగూరైనా అదే గ్రామానికి చెందిన పదహారేళ్ల బాలిక వెంకటేశ్వర్లు, ఆగిన సైకిలులో మానభంగం చేయబోగా చుట్టుప్రక్కల వారు వచ్చి రక్షించినట్లు వివరాలు తెలుసుకుని తెనాలి రూరల్ పోలీసు ఇన్స్పెక్టర్ శ్రీ రామస్వామి మండూరు వెళ్లి జరిపిన అరెస్టు చేయటం జరిగిందని "యువజన విభాగం" రాష్ట్ర కన్వీనరు శ్రీ పగడాల బాబ్జీ నేడు పత్రికల వారికి తెలిపారు.

పై నిందితుడు గతంలో ఒక వివాహిత స్త్రీపై అత్యాచారం చేయగా అతనికి శిక్షపడి ఆ కుటుంబం మొత్తము గ్రామం విడిచి వెళ్లారని అతని అగడాలు మితిమీరి పోయాయని ఆ బాధ పడలేక కొందరు రజకులు గ్రామం విడిచి వెళ్లారని శ్రీ బాబ్జీ తెలియజేశారు.

ఇలాంటి అత్యాచారాలను అరికట్టాలని లేనిచో ఆ గ్రామము విడిచి కొన్ని కుటుంబాలు వెళ్లి పోయే ప్రమాదం ముందని అత్యాచారాలు నివారించి రక్షణ కల్పించవలసిన అవసరం ఉందని శ్రీ బాబ్జీ తెలియజేశారు.



ఇట్టిపల్ల రెట్టింపురోట్లు ఇస్తామని మభ్యపెట్టి, ఒకరైతును మోసగించబోయిన వివరము పోలీసుల చేతబట్టిన తెలంగాణాలు దొంగరోట్ల బృందం. ఈ ఫోటో సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ రామమూర్తి, సబ్‌ఇన్స్పెక్టర్ సుబాష్ పున్నారు.

మరొకరి సంతకం పోర్జరీ చేసి తనదికాని భూమి అమ్మిన సర్పంచ్

ఓవర్ డ్రాఫ్టులు: ప్రణబ్ హెచ్చరిక

కలకత్తా, జూలై 18: రాష్ట్రాలు ఇష్టం వచ్చినట్లు ఓవర్ డ్రాఫ్టులు తీయడం సాగిస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ ప్రణబ్ ముఖర్జీ ముఖ్యమంత్రులకు స్పష్టంచేశారు. పోర్టుబ్లెయిర్ నుంచి రాగానే విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయం వెల్లడించారు. సి. పి. ఎం. పాలించబడుతున్న కేంద్రం వ్యతిరేక ఉద్యమం గురించిన ప్రశ్నకు జవాబిస్తూ ఈ ఉద్యమం ఉద్దేశం తమకు అర్థమవడం లేదన్నారు. చాలా పెద్ద ఎత్తున ద్రవ్య సహాయం బెంగాల్‌కు అందజేశామని తెలిపారు.

ఖరీఫ్ ధాన్యం ఉత్పత్తి తగ్గుదల కారణంగానే నియంత్రిత ధరలు పెరిగాయని చెప్పారు. ఈ ఏడాది దేశంలో 80 లక్షల టన్నుల ఉత్పత్తి తగ్గిందని, కాని వంటలమంది 20 లక్షల టన్నులతో లక్ష శిక్షి చేయించామన్నారు.

ఇందిరపై చరణ్ విమర్శ

న్యూఢిల్లీ, జూలై 18: పంజాబ్ సమస్యకు ఖర్చుకాలు ప్రధాని శ్రీమతి గాంధీయేనని లోక్‌దళ్ అధ్యక్షుడు శ్రీ చరణ్‌సింగ్ విమర్శించారు.

ఇక్కడ ఒక సమావేశంతో మాట్లాడుతూ పంజాబ్ సమస్యకు పిక్కలను తాము నిందించడంలేదని, ఈ సమస్యకు మూలకారణం ఇందిరేనని, ఆమె తమమీదుని అధికారంతోకి తెచ్చేందుకు ఇదంతా చేస్తున్నారని శ్రీ చరణ్‌సింగ్ అన్నారు.

ఫొటోగ్రఫీ

* చిన్నారి పువ్వులు - రంగులలో చిరకాలం దాయండి. అదే మూర్తి కలర్ ఫోటో. మూర్తి & సన్స్, రామ మందిరం ఎదుట, ఏలూరు రోడ్డు, విజయవాడ — 2.

జనగామ, జూలై 18:

భువనగిరి తాలూకా పెద్దలాయ వల్లె గ్రామంలో గొడ పులస్తుడు అముదాల వెంకయ్య అనే అమాయక రైతుకు సర్వే నంబర్ 219 లో గల భూమిని ఆ గ్రామ సర్పంచ్ గూడూరు అంజిరెడ్డి అదే గ్రామానికి చెందిన శ్రీ కె. నరసింహారెడ్డి అనే వ్యక్తికి అమ్మినట్టు తెలిసింది.

తన సంతకాన్ని పోర్జరీ చేసి తన భూమిని సర్పంచ్ అమ్మివేయడమే కాక భువనగిరి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఫిబ్రవరి 7 న రిజిస్టర్ కూడా చేయించాడని శ్రీ వెంకటయ్య తెలిపాడు.

ఆ భూమి ఎకరం పదకొండు గుంటలని, దాని విలువ రూ: 15,000 వరకు వుండగా దాన్ని రూ 12,000 లకే అమ్మాడని రిజిస్ట్రారు కార్యాలయంలో డాక్యుమెంట్లపై హస్తం రూ 1,275 లకే అమ్మినట్టు రిజిస్టర్ చేయించాడని ఆయన అన్నారు.

గ్రామంలో జనమంతా సమాళ్ళప్పుడు ఈ విషయం తెలుసుకుని తాను తమన ముద్దతు ఇస్తున్నానని అయన అంజిరెడ్డి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో దారు.

బిహారీలుగా తాను రిజిస్టర్ చేసింది నిజమేనని ఆ కార్యాలయం ఉద్యోగులు స్పష్టం చేశారని, తాను ఈ విషయాన్ని గొవనగిరి రెవెన్యూ అధికారులకు, నల్గొండ జిల్లా కలెక్టర్‌కు తెలియపరచామని అయన అన్నారు. తనకు రూ 5,000 చెల్లిస్తానని, తాను చేసిన పిర్యాదులను ఉపసంహరించుకోవాలని తనను సర్పంచ్ అంజిరెడ్డి బెదిరిస్తున్నాడని శ్రీ వెంకటయ్య అన్నారు.

ఇదిలా ఉండగా ఇదే గ్రామానికి చెందిన శ్రీ సుక్కి రామస్వామి అనే హరిజనుడికి రెండెకరాల క్రితం సర్వే నంబర్ 438 లో మూడెకరాల భూమి ప్రభుత్వం మంజూరు చేసి పట్టా సర్టిఫికెట్లు కూడా ఇచ్చింది.

అయితే ఆ భూమిని ఇంత సరసకు తాను పొగుచేసుకోలేక పోయానని కారణం ఆ భూమిని యం. సర్పింహారెడ్డి అనే వ్యక్తి తన్జాలో ఉంచుకోడమేనని శ్రీ రామస్వామి అన్నాడు.

పైగా సర్పంచ్ కూడా సర్పింహారెడ్డికే సహకరిస్తున్నాడని అయన ఆరోపించారు. (కం)

సరూప్ వేప్
మొటిమలు, నునుపుమాయడం, దేహపుఛాయ, కేశసంరక్షణ, కాంతివంతంగా చేయడం
అమృత్ మహావత్
కాళ్ళపగుళ్ళు, పెదవులపగుళ్ళు, శరీరము పగుళ్ళు, శరీరమును మృదువుగా, కాంతివంతముగా చేయుట
శ్రీ సత్యసాయి ఎంటర్‌ప్రైజెస్, విజయవాడ
SUVARNA

కృపా A. N. M. మల్టీ పర్పస్ స్త్రీ హెల్తు వర్కర్సు ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్, చీరాల.
Regd. No. 62/76 Recognition No. G. O. M. S. No. 423
7వ బాచ్ కొరకు దరఖాస్తులు కోరబడుచున్నవి:
(శు 26వ తేదీన ఆంధ్రజ్యోతిలో ప్రకటించిన మల్టీ పర్పస్ (ఎస్) హెల్తు వర్కర్సు కోర్సును ఆగస్టు రెండవ తేదీ వరకు గడువు పొడిగించబడినది)
పై సంస్థ ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ వారి కరికులమ్ & సిలబస్ ప్రకారం నడుపబడుతున్నది. 1983 ఆగస్టు నెలలో జరుగు మల్టీ పర్పస్ హెల్తు వర్కర్సు శిక్షణ పొందగోరు స్త్రీ అభ్యర్థులు మండి దరఖాస్తులు కోరబడుతున్నవి. శిక్షణ కాలం 18 నెలలు (1½ సం.) శిక్షణ కాలమందు (1) 100 రు.లు స్టయిపండు ఇవ్వబడును. (2) విద్యార్హతలు X ప్యాసు (3) వయసు 16 నుండి 30 సంవత్సరములలోపు (4) దరఖాస్తులు చేరవలసిన ఆఖరు తేది 5—8—1983. దరఖాస్తు ఫారములు ప్రాస్పెక్టసు కొరకు రు. 1—00 బిళ్ల అంటించిన చిరునామా కవరుతో రు. 10 మనిఆర్డరు చేసినచో స్వయముగా గాని పొందవచ్చును.
ఆర్. సామ్రాజ్యం, మేనేజర్ అండ్ కరస్పాండెంట్.

పారస్ ఫోటోసింధ్-
దిగుబడి పెంచే దివ్యమైన మార్గం

ఈయనే శ్రీ నిత్తినిడి సత్యానందరావు
పారస్ ఫోటోసింధ్ వాడి ఎకరానికి 4½ బస్తాలు ఎక్కువగా వరి పండించారు.

వ్యవసాయం చెయ్యడమంటే, ఎంతో శ్రమతోకూడినపని. ఎరువులు, మంచి విత్తనాలు, పురుగు మందులు మొదలైన వన్నీకొనివాడాలి తీరాయింత ఖర్చుపెట్టి, ఎంతో శ్రమపడి సాగుచేసిన పంట తగినంతగా లాభం సమకూర్చకపోతే అర్థాతుకి మిగిలేది శూన్యనిరాశేకదా. అంచేత, పెట్టిన ఖర్చుకి ఎన్నోరెట్లు లాభంగడించేమార్గం ఏదైనా ఉంటే రైతులకి ఇంతేం కావాలి?

అవును, అటువంటి కొత్త మార్గం నిజంగానే ఉంది. హిందూస్థాన్ లీవర్ లిమిటెడ్ శాస్త్రజ్ఞులు అటువంటి శక్తి వంతమైన ఒక ఉత్పత్తిని రూపొందించారు. దానిపేరు పారస్ ఫోటోసింధ్. అయితే, అది ఎరువుగాని, పురుగు మందు గానిఅల్పాహార పోషకపదార్థంకాని కాదు. పంట దిగుబడిని పెంచే వో కొత్తపద్ధతి! గడిచిన కాలంలో జరిగిన పరీక్షల్లో అది ఎంతో లాభదాయకమైందనిరుజువైంది.

పారస్ పరీక్ష

ఉదాహరణకు, ఈ మధ్య ఆంధ్రప్రదేశ్, పశ్చిమగోదావరి జిల్లా, తాలూకాలోని కాగా గ్రామంలో శ్రీ సత్తినిడి సత్యానందరావు పొంగో వరి పంట మీద ఇటు వంటి పరీక్ష జరిగింది. ఒక్కొక్క ఎకరం విస్తీర్ణం గల రెండు విడి పొలాల్లో ఒకే రోజున, ఒకేలాంటి విత్తనాలు నాటడం జరిగింది. ఒకేప్రమాణంలో ఎన్.పి.కె. ఎరువులూ, యూరియా, పురుగు మందులూ వాడారు. వీరు పెట్టడం మొదలైనవి కూడా ఒకేవిధంగా జరిగాయి. తేడాలల్లా ఏమిటంటే, ఒక ఎకరంపొలంలో పారస్ ఫోటోసింధ్ కూడా స్ప్రే (పిచికారి) చేయడం జరిగింది. హిందూస్థాన్ లీవర్ లిమిటెడ్ వారి పారస్ స్ప్రే సర్వీస్ బృందం సలహాతో ఈ పని జరిగింది.

హెచ్చు ఉత్పత్తి

గత ఏప్రిల్ 9 వ తారీఖున పంట కోతలు చూడ్డానికి ఆ ప్రాంతంలోని రెండు వందల మందికి పైగా రైతులు పోగయ్యారు. వాళ్లందరి సమక్షంలో ఆ రెండు ఎకరాల్లోని పంటలో విడివిడిగా కోసి తూచడం జరిగింది. పారస్ వల్లని ఎకరంలో 29 బస్తాల దిగుబడి వుంటే, పారస్ వల్లిన ఎకరంలో 33½ బస్తాల దిగుబడి ఉంది. అంటే పారస్ ఫోటోసింధ్ వాడటంవల్ల ఎకరానికి 4½ బస్తాల ధాన్యం ఎక్కువగా పండించాడు అన్నమాట. అంటే ఒక ఎకరానికే దాదాపు 450 రూపాయలు అదనపు లాభం అన్నమాట. నిజంగానే, మనలాంటి వ్యవసాయదేశానికి పారస్ వో వరం. మన పొలిన విత్తనానికి ఇది ఎంతైనా దోహదం చేస్తుంది మరి!

ఈ సమాచారాన్ని రైతుల ప్రయోజనం కోసం పారస్ ఫోటోసింధ్ తయారుచేస్తున్న హిందూస్థాన్ లీవర్ లిమిటెడ్, బొంబాయి వారి ద్వారా అందజేయటం జరిగింది.

LINTAS/HLL/ADP.10 TL

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు : 1938 - 1972

గంటల పంచాంగం

శ్రీ రుధిరోద్గారి నామ సం. ఆషాఢ శు. దశమి మంగళవారం

1983వ సం. జూలై 19 మంగళవారం. శు. ఉదయం రా. 8.04, విశాఖ: రా. 9.12, వర్జ్యం: రా. 1.20 మొదలు 3.12 వరకు.

1983 సం. జూలై 20 బుధవారం. శు. ఏకాదశి రా. 9.4, అనూ: రా. 10.53, వర్జ్యం: రా. 4.59 మొదలు.

ఒదులేయవి యొనరించిన నరవర యుప్రియము కనమనంబునకిను దా
వొరులకు నవి పేయకునికి పరాయణము పరమ ధర్మవిధిములకెల్లన్.
[మహాభారతము]

ద్విచక్ర వాహనాల మీద ఆంక్షలు

పంజాబులో మోటారు సైకిళ్లు బాగా వార్తలలోకి ఎక్కాయి. మంచిగా కాకుండా చెడుగా పేరుపొందుతున్నాయి ద్విచక్ర వాహనాలు. అకాలీలలో తీవ్రవాదులు కొందరు మోటారు సైకిళ్ల మీద ఎక్కి వచ్చి హత్యలు చేస్తున్నారు అందుచేతనే పంజాబు ప్రభుత్వం వారు మూడున్నర, ఆ పయిన అశ్వ శక్తి లేదా హార్స్ పవర్ కల మోటారు సైకిళ్ల వాడకం మీద ఆంక్షలు విధిస్తున్నారు. వీటి మీద మిలిటరీ, పోలీసు శాఖలకి చెందిన వారు మాత్రమే బహిరంగంగా ప్రయాణం చెయ్యవచ్చునని ప్రభుత్వంవారు ప్రకటించారు. ఈ వివరాలని పట్టి పంజాబులో చిన్న రకం మోటారు సైకిళ్లు, మోపెడ్ల వాడకం నిషేధింపబడలేదని ఊహించవచ్చు; ఇది కొంచెం ఆశ్చర్యకరంగానే ఉంటుంది. ఎందుచేతనంటే, మోటారు సైకిలు మీద ప్రయాణం చేసే వారిని ఆపటం అంత కష్టం కాదు. కారు, జీపు వగయిరాలకి అవరోధాలు కలిగించటంకన్నా మోటారు సైకిళ్లకి అవరోధాలు కలిగించటం కష్టం కాదు. అంతే కాకుండా, మూడున్నర హార్ సిపవర్‌కి, రెండున్నర హార్ సిపవర్‌కి ఎంత తేడా ఉంటుందో (వాహనాల్ని ఆపటం విషయంలో) తెలుసుకోవటం మంచిది. పంజాబులో మోటారు సైకిలు మీద ఎక్కి వచ్చి హత్యలు చేసే వారికి పరోక్షంగానే అయినా జనంలో మద్దతు ఉందని భావించక తప్పటంలేదు. సాంత్ హర్ చంద్‌సింగ్ లోంగావాల్ ఆగస్టు 15 నుంచి అకాలీలు తిరిగి ఆందోళన మొదలుపెట్టగలరని ప్రకటించారు. పంజాబులో మత విభేదాలని అదుపులో ఉంచటానికి పత్రికల సహకారం కావాలని ఆయన అన్నారు. ఈ విజ్ఞప్తి ఎవరికయినా ఆశ్చర్యం కలిగించక మానదు. ఇటీవలే ఒక ప్రముఖ సిక్కు మేధావి అకాలీల విధానాలు లౌకిక విధానాలని అన్నారు. మోటారు సైకిళ్ల హార్ సిపవర్ మీద ఆధారపడే ఆంక్షలు విధించటం పంజాబులో పరిస్థితులు ఎలాగ ఉన్నాయో మరొకసారి సూచిస్తుంది. ఎన్నికలు గెలవటానికి మెజారిటీ కావాలి గాని ఉద్యమాలు లేవదియ్యటానికి మెజారిటీ అక్కరలేదని కొందరు చమత్కరిస్తూ ఉంటారు. పంజాబులో జరుగుతున్నదంతా ఈ చమత్కారంలో ఎంత నిజం ఉందో తెలుపుతుంది.

శ్రీ సయికియా వైఖరి

అస్సామిలో ఉద్యమం నడుపుతున్న వారిలో చీలిక వచ్చినట్లు చెప్పబడుతోంది. ఉద్యమంలో రాష్ట్రీయ స్వయంసేవక సంఘంవారి ప్రభావం ఎక్కువగా ఉంచని అందులో పాలుగొంటూ వచ్చిన మహమ్మదీయులు ఉద్యమానికి దూరం అయిపోయారుట. ఈ పరిణామాన్ని కేంద్రంలో అధికారంలో ఉన్నవారు తమ ప్రయోజనాల కోసం వాడుకోవటంలో ఆశ్చర్యం లేదు. అయితే ముఖ్యమంత్రి శ్రీ సయికియా తమ రాష్ట్రం కోసం ప్రత్యేకంగా కృషి చేస్తున్నవారివలె నడుచుకుంటున్నారు. అస్సామ్‌కి ఇప్పుడు లభిస్తున్నదానికన్నా అధికంగా సహాయం కావాలని ఆయన కేంద్రాన్ని కోరారు. శ్రీ సయికియా విదేశీయులని గుర్తించేందుకు రాష్ట్రంలో 126 "ట్రిబ్యునల్"లని నెలకొల్పుతున్నారుట ఒక్కొక్క ట్రిబ్యునల్‌లో ముగ్గురు సభ్యులు ఉంటారుట. బంగ్లాదేష్ అస్సామ్ సరిహద్దు వెంబడే 260 కి.మీ.ల మేర గోడ కట్టటం శ్రీ సయికియా ప్రతిపాదనలలో మరొకటి. ఈ ప్రతిపాదన కొత్తగా ఉంది కాని దాని వలన ఎదురుచూడని ఇబ్బందులు కొన్ని రావచ్చు. అసలు గోడలు దాటులేని అవరోధాలు ఎప్పుడూ రావు. మేకులు వాడిగిన తీగ కంచెలు సయితం అవరోధాలుగా పరిగణించబడవచ్చు. అస్సామ్ విషయంలో మొదటిలో లేని నిర్మొహమాటపు చర్య ఇప్పుడు వీలవుతోంది. ఇక్కడ తీవ్రంగా ఉన్న సమస్య మతానికి సంబంధించినదే అని ఇప్పుడు అందరూ అంటున్నారు. పంజాబులో అకాలీలకి లభించే గౌరవ మర్యాదలు అస్సామ్‌లో ఉద్యమం నడిపేవారికి లభించటం లేదు. ఇది సరికానేకాదు. పంజాబీ సిక్కులు ఎంత ముఖ్యమయిన వారో అస్సామీ హైందవులు కూడా అంత ముఖ్యమయినవారే. అస్సామ్ సమస్యని పరిష్కరించటానికి కేంద్ర ప్రభుత్వ వారు ఎంత కృషిచేస్తే అంత మంచిది. దమన నీతి ఎంతో కాలం పనిచెయ్యదు.

జాతీయ బ్యాంకులు చేస్తున్న సేవలేమిటి?

వాణిజ్య బ్యాంకులు కేంద్ర వ్యాపార కేంద్రాలుగా నగరాలలో ద్వారా అర్థిక లావాదేవీలు తగినట్టే సాంఘిక న్యాయాన్ని — పాటించవలసి వస్తుంది. ఇందుకు లక్ష్యంతో 19 జూలై 1969 నాడు 14 బ్యాంకులు జాతీయం చేయడం జరిగింది. బ్యాంకుల జాతీయంలో ఏడ్వాన్సులు వైవిధ్యమైన రూపాలు ఈ 14 సంవత్సరాలలో చూచాం. నేడు కేంద్రాలుగా వాణిజ్య బ్యాంకులు, వాటి శాఖలు రూపొందేలా యత్నాలు జరుగుతున్నవి. దీనివల్ల గ్రామీణ ప్రాంతాలలో బ్యాంకుల పోటీతో, ఇతర ఏజన్సీల కృషి చేస్తాయి.

బ్యాంకులను జాతీయం చేయడానికి ముఖ్య కారణం పారిశ్రామిక ప్రగతి లోపం బ్యాంకు శాఖల విస్తరణ చేయడం వలన గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి లక్ష్యంగా—శాఖలు విస్తృతంగా ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామీణ ప్రాంతాలు పర్యవసాధ్యమైన చోటదానికి బ్యాంకులు ఇలా గడ్డు సంధి పాత్రను నిర్వర్తిస్తూ వచ్చాయి.

జాతీయం చేయబడిన తర్వాత బ్యాంకులు మారుమూలదాకా నిధుల సేకరణ విషయంలో ఎదురవుతున్న కూలీలకోసం పోటీపడి కృషి చేసి లబ్ధి 18000 మేర జనాభాకు ఒక శాఖ విస్తరించబడ్డాయి. జాతీయం చేయక పూర్వం గ్రామీణ ప్రాంతాలు 1969 జూన్‌లో 10 మేర జనాభాకు 1832 శాఖ 22 శాఖలు ఉండగా గ్రామీణ ప్రాంతాల్లో శాఖలు 20398 (జూన్ 1982 నాటికి) అయినా 52 శాఖల విస్తరణ జరిగింది.

ఇలాగే నలుమూలలాగా—గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా—శాఖలు విస్తృతంగా ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామీణ ప్రాంతాలు పర్యవసాధ్యమైన చోటదానికి బ్యాంకులు ఇలా గడ్డు సంధి పాత్రను నిర్వర్తిస్తూ వచ్చాయి.

జాతీయం చేయబడిన తర్వాత బ్యాంకులు మారుమూలదాకా నిధుల సేకరణ విషయంలో ఎదురవుతున్న కూలీలకోసం పోటీపడి కృషి చేసి 1969 నాటికి 39180 శాఖలు విస్తరించబడ్డాయి. దీనిలో అందరికి 65000 మంది జనాభాకు ఒక బ్యాంకు శాఖ ఉండగా 1982 నాటికి 52 శాఖల విస్తరణ జరిగింది.

[జూలై 19 న బ్యాంకుల జాతీయ దినోత్సవం సందర్భంగా యీ వ్యాసం వేస్తున్నాము. సం.]

గ్రామీణ ప్రాంతాల్లో శాఖలు 20398 (జూన్ 1982 నాటికి) అయినా 52 శాఖల విస్తరణ జరిగింది.

ఇలాగే నలుమూలలాగా—గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా—శాఖలు విస్తృతంగా ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామీణ ప్రాంతాలు పర్యవసాధ్యమైన చోటదానికి బ్యాంకులు ఇలా గడ్డు సంధి పాత్రను నిర్వర్తిస్తూ వచ్చాయి.

జాతీయం చేయబడిన తర్వాత బ్యాంకులు మారుమూలదాకా నిధుల సేకరణ విషయంలో ఎదురవుతున్న కూలీలకోసం పోటీపడి కృషి చేసి 1969 నాటికి 39180 శాఖలు విస్తరించబడ్డాయి. దీనిలో అందరికి 65000 మంది జనాభాకు ఒక బ్యాంకు శాఖ ఉండగా 1982 నాటికి 52 శాఖల విస్తరణ జరిగింది.

గ్రంథసమీక్ష

వార్మివార్ కథలు

వెల్లంకి శేషయ్యమి, వెల: రు. 8 లు. ప్రతులకు : (1) సమయుగ బుక్ డిస్ట్రిబ్యూటర్సు, సుల్తాన్‌బజార్, హైదరాబాద్: 1. 2. ప్రత్యూష 57/4, లర్. టి. అర్కట్‌పుర, హైదరాబాదు — 27.

శేషస్వామిగారి పదకొండు కథల సంకలనం ఇది. ఇందులోని కథలలో చాలాభాగం ప్రసిద్ధ పత్రికలలో వచ్చినవే. ఈ కథా సంకలనాన్ని వార్మివార్ కథలు అని పేరుపెట్టడంలో రెండు కారణాలు కన్పిస్తున్నాయి. మొదటిది కథల్లో ఇతివృత్తానికి కేంద్రభూమి హైదరాబాదునగరం కావడం. రెండవది కథా వస్తువు — సమస్యలు సామాజిక వ్యవస్థకు సంబంధించి వివరణ కావడం.

ఏమిక్తి కథ మనుష్యుడిలో సంప్రదాయంలో మార్పుతప్పనిసరి చెందిన జీవితాలపై తిరుగుబాటుకు నాంది పలుకుతుంది. ధనికుల ఇండ్లలో పెళ్ళిదు వచ్చిన యువకులకు దాసీలు మధ్యలో రాజకీయాలు గడుపుతూ వచ్చడం ఒక సంప్రదాయమైంది. సుల్తాన్ మనుషులున్న యువకుడు. ఈ నేపథ్యంలో ఈ సంప్రదాయాన్ని అరికట్టి వచ్చిన శ్రీరాం తిరుగుబాటును వివరిస్తుంది. "గ్రీన్‌సిగ్నల్" పేద రైతు కుటుంబంలో పుట్టి పెరిగి ఇంజనీరింగ్ పాసయి ఉద్యోగం సంపాదించి తన తల్లికి లేఖ రాస్తుంది. పిరిని పెళ్ళి చేసుకుంటాడు. ఈ కథలో ముస్లిం యువకుల్లో వస్తున్న పోకడలు వెల్లడిస్తుంది. ఆర్థికోన్నతి ఒక మార్పును [illegible] తుంది. 'ఇన్సెలికం' [illegible] పాత్ర దయనీయం' వెలువడి. వేర్వేరు జీవితాల్లోని వైరుధ్య ఈ కథలో స్పష్టంగా, వ్యంగ్యంగా చిత్రి ఏ బడింది. 'కన్నెరేకు' బధ నుంచి తప్పి చుకు పారిపోయిన బధ సజీవ ఇన్స్పెక్టర్ కావడానికి బలిపశువుగా మారడం సామాజిక దృష్టిని నిలదీస్తుంది. 'రూపిలాపో' లక్షణి నివాసి, అయిన కవిగారుని వాత్సల్యానికి నోచుకు నుండి కాని సరిగా నుంచి తాను తిండి వేరు. సంతరను సొరగా భావించు ఆలస లృప్తితో విగిరి పోతుంది దుర్గి. 'షరీఫ్' కథ వృత్తిపర వృత్తిలో జీవించే వ్యక్తిగత జీవితికి మధ్య ఉదాహరణ. 'పతితురాలు' కథ నవాబుల కులం బట్టి సర్వ జగే దుర్మార్గాలకు బలై పోయి దాసీజీవం బ్రతుకులకు బట్టిన పాపా తను తన తల్లి పోయిన అనంతరం వాటికు ప్రతిక్షణ ప్రతికంటకై ఆందోళిస్తుంది. చివరకు చాటో నవాబు భాగ్యవంతుడు పాషా తన కొమారుడికి చేసినపుడు ప్రతికూల తీర్పుమన్నట్లుగా లృప్తి చెందుతాడు. 'లభ్యస్టం' కథ అతి సామాన్యమైనది. వాసు, భాసిల బంధ్య స్నేహం వారి జీవన మార్గాలా చిత్రించబడ్డాయి ఈ కథలో 'యుగాంతం' హైదరాబాదు రాష్ట్రంలో పోలీసు చర్యనాటి ఇతివృత్తంగల కథ మతాలపేర, మత సంఘర్షణలో స్వరూపాలు స్వభావాలు ఈ కథలో చిత్రి చబడ్డాయి. వ్యక్తిత్వాన్ని, సన్నిహిత్వాన్ని వ్యక్తుల్లో భిన్న వ్యక్తుల్లో భిన్న రీతులుగా ఉండటం వ పాంకురం కథలో చూస్తాం కథాంతంలో పశ్చిమ ఆత్మహత్య ఇతరుల నిందుదనాన్ని కలిగి పలేకపోయింది ముగి పురోగమించుతూ కనబడటం కథాశిల్పానికి ఒక రకమైన బలహీనత మంతాంతర వివాహం ఇతివృత్తంగా గల కథ 'కేవలం మనుష్యులం' భరోసా కథ. పిక్ పాకెట్‌లోని మానవతా విలువలకు సంబంధించినది. 'ఆశల కాయిక' కథ ఇద్దరు క్రామికుల జీవితాలు విషాదాంతంగా ముగియటాన్ని చెప్తుంది.

ఇది మంచి కథా సంకలనం అనడానికి నాకు ఒక్కటే కారణం కవిపిస్తుంది. రచయిత తాను తక్కువ వెలుతూ పాటకుణ్ణి ఎక్కువగా ఆలోచింపజేశాడు. మానవతా స్పర్శ. జాలి, శిథిలీకృత మవుతున్న వ్యవస్థ యొక్క స్వరూపం ఉద్భవించబోయే నూతన మానవస్వరూపం ఈ కథా సంకలనంలో ప్రత్యక్షప్రత్యక్షంగా ప్రదర్శిత మయ్యాయి. కథలు కథలుగా కాక జీవితాలుగా కనబడతాయి. అట్లా కనబడటమే రచనా శిల్పానికి పరాకాష్ట.

కుందుర్తి కవితా వైభవం

అడ్డేపల్లి రామమోహనరావు. వెల : రు. 3.00 లు. ప్రతులకు : (1) యువ భారతి, 5 కింగ్‌స్వే, సికింద్రాబాద్ — 500003. (2) యువభారతి కార్యాలయం, ఆంధ్ర సారస్వత పరిషత్ భవనములు, తిలక్ రోడ్డు, హైదరాబాదు — 500001.

నవీన కవితా వ్రక్రియ పేరుతో విడివడని పేరు కుందుర్తిది. సంప్రదాయ కవిత్వాన్ని, దాని సమయానుగుణంగా ఆకళింపు చేసుకొని వచన కవిత్వంలో అడుగుపెట్టిన కవుల్లో కుందుర్తి ఒకడు. వచన కవిత్వాన్ని ఆదిలో ఉదమంగా భావించిన వారిలో కుందుర్తి ఒకరు. వచన కవితా వ్రక్రియలో ఆయన అనేక ప్రయోగాలు చేశాడు. వచన కవితా ఖండికలే కాక, సంపూర్ణ వచన గేయ కావ్యాలు వచన గేయంలో పద్యకావ్యం వంటి ఘనత ముడుగుగా కుందుర్తికే చెందుతుంది. ఆయన నవ్య కవితా సంకలనం కూడా వచ్చింది. ఆయన రాసిన పీటికలన్నీ పుస్తక రూపంలో వచ్చాయి. ఆయన కవిత్వ పరిణామాన్ని గురించి శ్రీ అడ్డేపల్లి రామమోహనరావుచే యువ భారతి వారు 'కుందుర్తి కవితా వైభవం' పేరుతో ఈ చిన్న పుస్తకాన్ని అచ్చువేశారు.

రామమోహనరావుగారు ఈ పుస్తకాన్ని రాయడంలో ఒక వ్రణాళిక కనబడుతోంది. కుందుర్తి వచన గేయాల్లో కొన్ని పాదాలు తీసికొని వాటి మాత్రంగా వివరించడం. ప్రతి ఖండిక వ్యాఖ్యానంలో మొదటి భాగం విషయవరం., రెండవ భాగం వచన గేయ రచనాత్మక సంబంధం. ఇట్లా ఆయన 34 కవితాభాగాలను వ్యాఖ్యానించారు. వ్యాఖ్యానం కవి భావానికి దగ్గరగా ఉంది. ఉదాహరణకు:

'సాయంత్రపుషికాలుకై మూడుగంటలు ముస్తాబై దవనం జేసుకొనుచూ నుంచున్న జవరాలు జడలో ముడిచిన

గులాబీపూవు "జడిరేకల మీద ప్రాకుతూ వర్షాలతో భూమికి దిగిన ఒకానొక ముసలి జల బిందువు

కురిసింది కోటి జన్మాల కోరిక నెరవేరి నట్లు,

అందాకా దానితో కలసి వచ్చి అరంగుళం పక్కగా పడి

భూగర్భపు గుహికికూపంలోకి పోయిం దొక జల బిందువు

ఎత్తయిన విద్యుద్దీపం వీధికి ఎక్కి నిక్కి చూసి దొక చినుకు

చెట్టుకింద వీధిలో పడి దారి తెన్నూ తెలీక

బిందులు త్రొక్కిందొక చినుకు — ఈ పాదాకు రవమోహనరావు గారు చక్కని వ్యాఖ్యానాన్ని ఇచ్చారు. వారి వ్యాఖ్య ఇట్లా ఉంది :

"జవరాలు జడలో ముడిచిన గులాబి, పూవులోపడిన ముసలి జల బిందువు, రేకుల వీధి ప్రాకటంలో ఉంది వానవ చేష్టాలోపణ. అంధకారంగా వేసిన ఆధునిక సమాజధ్వని కూడా ఉంది. ఆధునిక సమాజం అంతా అన వానతల నిలయం. సౌందర్యానికి అరంగుళం వ్రక్కనే జుగుప్స తాండవం చేస్తుంది. మేడవీధి విద్యుద్దీపకాంతిలో మెరసిపోయే వాడి వ్రక్కనే చెట్టు కింద చీకట్లో మలుకడు అలమటిస్తుంటాడు. ఒక బిందువు నిక్కి చూడటం, ఒక బిందువు దారీ తెన్నూ తెలీక బిందులు త్రొక్కడం మానవచేష్టల్ని స్ఫురింప జేసే మడికారం" ఇట్లాగే అయన వ్యాఖ్య కవి భావనకు దగ్గరగా ప్రతిభాగం చోనూ ఉంది. ప్రయోజన కర గ్రంథాలను ప్రచురించడంలో యువ భారతి వారు ముందడుగు వేస్తున్నారు. ఇకముందుకూడా ముందే ఉంటారని ఆశించడం పొరం కాదు.

— టి. ఎల్. కాంతారావు.

బోజన పథకం అమలుకు మహిళల ముందంజ

కొయ్యలగూడెం, జూలై 18: పశ్చిమ గోదావరి జిల్లా గోపాలపురం బ్లాక్ మహిళా మండలి సమావేశం పరిషత్ అధ్యక్షులు శ్రీ అల్లూరి సర్వారాయుడు అధ్యక్షతన జరిగింది. బ్లాక్ అభివృద్ధి అధికారి శ్రీ ఆనంద గాంధి స్వాగతం పలుకుతూ మహిళామండలుల కర్తవ్యాలను వివరించారు.

ధర్మవరం మహిళా మండలి అధ్యక్షురాలు శ్రీమతి పెద్దకొండ లచ్చమ్మ, గజ్జరం మహిళామండలి అధ్యక్షురాలు శ్రీమతి అల్లూరి శీతాలక్ష్మి, చిన్నాయగూడెం మహిళామండలి అధ్యక్షురాలు శ్రీమతి అనంట సూరమ్మ ప్రభృతులు మాట్లాడుతూ బ్లాక్ పరిధిలోని పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం మహిళామండలులే నిర్వహిస్తాయని అన్నారు.

మహిళా మండలం అభివృద్ధికి ఈ సంవత్సరంకు రూ. 1 లక్ష 88 కావాలని తీర్మానించారు.

శ్రీమతి యం. వి. పి రాజాబాయి శ్రీ శివ పశ్చిమాధికారిణి వందనసమర్పణ చేశారు.

ఖమ్మంలో లా కళాశాల కోసం ఐక్య కార్యాచరణ

ఖమ్మం, జూలై 18: ఖమ్మంలో పి.జి. మరియు లా కాలేజీకై ఐక్య కార్యాచరణ సంఘం పిలుపు నిచ్చింది. వివిధ విద్యార్థి సంఘాలు, కార్మిక సంఘాలు, యువజన సంఘాలు కలసి సమావేశాన్ని ఖమ్మంలో, పి. జి. లా కాలేజీలో ఏర్పాటు చేయాలని తీర్మానించారు. ఈ ఐక్య కార్యాచరణ కమిటీకి అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, 11 మంది సభ్యులు ఎన్నిక అయినారు. (క)

తాడేపల్లిగూడెంలో ఆదర్శ వివాహం

తాడేపల్లిగూడెం, జూలై 18 : విశాలాంధ్ర ఉపసంపాదకులు, శ్రీ పరకాల పట్టాభిరామారావు శ్రీ ఎస్. కిశోర్— వాణి, శ్రీ ఎం. జగన్‌మోహన్, సుశీల ఆదర్శ వివాహానికి ప్రమాణ స్వీకారకర్తగా వ్యవహరించారు. స్వర్గీయ శ్రీ ఎం. కుర్తీ కుమారులకు, శ్రీ దూపమూడి విరాట్‌రాజ రాజ, యార్లబండివారి కుమార్తెలకు వివాహం జరిగింది.

ఈ వివాహ కార్యక్రమ సమావేశానికి శ్రీ పంకు అప్పారావు అధ్యక్షత వహించారు సోమేశ్వరరావు, శ్రీ పరుచూరి సూర్యచంద్రరావు, దాసరి నాగభూషణం, శ్రీ వంకా సత్యనారాయణ, శ్రీ యిందుకూరి సుబ్బరాజులు వేదిక అలంకరించి, ఆదర్శ వివాహాలు సంఘంలో ప్రజాస్వామ్య విలువలను గుర్తుకు తెచ్చి సమసమాజ స్థాపనకి మార్గ దర్శకులుగా ఉంటుందన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు.

శ్రీ ఎస్. శ్రీమతి, శ్రీ డి. సోమసుందరం స్వాగతం పలికారు.

వ్యాపార కేంద్రాలుగా మారిన తెనాలి నర్సింగ్‌హోమ్‌లు

తెనాలి, జూలై 18 : పంచుకులో జీవించే మానవునికి సాటిమానవుని పై సానుభూతి, దయ వాత్సల్యమ ఉండాలి ఇవి స్థానే ప్రతి మనిషి డబ్బు సంపాదించుటయంత్రము మారినా నూరుతున్నాడు.

నేడు విద్య, వైద్యము కేవలం వ్యాపార దోణిలో తయారైనవి. తెనాలిలో గల సుమారు 40 వైద్యశాలలో ఏ కొద్ది మందో తప్ప మిగిలిన వారు వైద్యాన్ని అభివృద్ధి చెందే వ్యాపార పోడలో మార్చారని చెప్పక తప్పదు.

మానవునికి సామాజిక స్పృహ, చైతన్యము అవసరమే కాని అన్ని కాలాలలోను కొన్ని మాత్రమే వ్యాపారమునకు అవకాశం.

ఒక్క వైద్యం మాత్రమే ఈ లోజ దీన, మధ్యతరగతి వారికి వైద్యం గగనక సుమమే.

ప్రస్తుత వైద్యాలయాలు ధనవంతుల పాలిటి "ఫైవ్ స్టార్ హోటళ్లు" వలె, సామాన్యునికి అందుబాటులో లేవు. లోగ నిర్లక్షం చేయగల డాక్టర్లు ఏ కొద్ది మందో ఉన్నారు. లోగికి లోగ నిర్లక్షం జరుగక పోతే ఏవో మందులు వాడితే ఉన్న నాలుగు మందులు వేస్తే కొందరాలుక ...అన్న సామెత అగును.

ప్రక్క పట్నాలలో ఆసుపత్రులు, లేక ప్రక్కనగానే వారి బంధువుల చేత పెట్టించిన మందుల షాపు ఉంటుంది. డాక్టర్లు చిన్న మందుల షాపు వారు బిల్లులు లేకుండా మందులిచ్చి పట్నాలలో దాని, ఒక్కొక్కటి అమ్ముతారు. రేటు దానిపై ధరకు ఎవ్వరూ అమ్మరు. తనిఖీ చేసే అధికారు వస్తే, బిల్లులు లేని దొంగసరకు షాపులో ఉండదు. బిల్లు లేకుండా టాకు ఎగనామం పెట్టి వచ్చు, లేక కాలంచెల్లినవి తెచ్చి అమ్మవచ్చును. (క)

ఆకునూరులో అంబేద్కర్ సంఘం

మంటాడ, జూలై 18: ఉయ్యూరు తాలూకా ఆకునూరు హరిజనవాడ గ్రామంలో గ్రామాభివృద్ధి కార్యక్రమాలకొరకు మరియు సేవా కార్యక్రమములు కొరకు గ్రామములోని యువజన కార్యకర్తలు 65 మంది సమావేశమై డా. అంబేద్కర్ స్వయం సేవా సంఘమునకు పట్టణ జిల్లా రూరల్ యూత్ అండ్ ఉమెన్ వెల్ఫేర్ కౌన్సిల్ వైస్ చైర్మన్ శ్రీ వత్తిపాటి మోహనరావు అధ్యక్షతన, ఎల్ఎస్ కవిటీసభ్యులుగా గండిగంట గ్రామ పంచాయితీ మెంబరు శ్రీ బండెపిచ్చయ్య అనంతపురం డా. అంబేద్కర్ సంఘం అధ్యక్షులు శ్రీ జి. రాధాకృష్ణులు, పెద్దలు ఏకమై ఎన్నిక జరుపగా డా. అంబేద్కర్ స్వయం సేవాయు సేవా అసోసియేషన్ అధ్యక్షులుగా శ్రీదరిగాని ప్రసాద్‌ను ఉపాధ్యక్షుడుగా శ్రీరాతి క్రింద సామియేల్‌ను ప్రధాన కార్యదర్శిగా నత్తా మిశాయేలును ఉపకార్యదర్శిగా గురింద పల్లి నాగేశ్వరరావును కోశాధికారిగా దమ్ము సాల్మన్ రాజును 10 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

తూర్పుగోదావరిలో ఏర్పాట్లు: కలెక్టర్ వివరణ

కాకినాడ, జూలై 18 : సాంఘిక సంక్షేమం, వ్యవసాయం, పశుసంవర్ధక, గ్రామీణ అభివృద్ధి, రోగ్యపర్యాటక శాఖల అధికారులు, భూసంస్కరణల పనితీరు సమీక్షించుటకు తాళ్ళ కార్యాలయాలు బర్రలేడు కుంటే పనిచేస్తాయి అని తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ శ్రీ టి. కె. వి. స్వామి చెప్పారు. విదేశీయులుగాని ఉద్యోగులకు తగిన తగా రక్షణ ఇస్తామని ఆయన అన్నారు. పౌరసరఫరాలకు నిత్యావసరవస్తువులు అందించబడినాయని పౌరసరఫరాలలో తగినంతగా బియ్యం నిల్వలున్నాయి అని ఆకుపచ్చ కార్డుల వారికి కిలో రెండు రూపాయలు చొప్పున 25 కిలోల బియ్యం అమ్మబడతాయని ఆయన అన్నారు

ఇదిలా ఉండగా పట్టణ పరిధిలో పోలీసు చట్టంలోని 30వ సెక్షన్ క్రింద నిషేధాజ్ఞలు జారీ చేయబడినాయి. (క)



భారతి రాష్ట్రపతి శ్రీ జ్ఞాని జైలుసింగ్‌ను రాజమండ్రి గురూజీ శ్రీ బోనుమద్ది రామలింగ సిద్ధాంతి హైదరాబాదులో కలిసినప్పటి చిత్రం.

నన్నయ్య విగ్రహావిష్కరణమహోత్సవం!

ఆదికవి నన్నయభట్టారకునిమహా ప్రతిష్ఠ ఉత్సవాన్ని పురస్కరించుకొని మహాప్రస్థానంలో కాంగ్రెసు (ఐ) అధికారంలోఉండగా, 1982 జూలై మొదలు 1983 జూన్ వరకు నన్నయ విద్యా సంవత్సరంగా ప్రకటించడం జరిగింది. అప్పటి ప్రభుత్వం నన్నయ సహస్రాబ్ది ఉత్సవాలను రాష్ట్రంలోని పలుపట్టణాలలో ఘనంగా జరపవ నిర్ణయించింది. అప్పటి ప్రభుత్వంలో సాంస్కృతిక శాఖ నిర్వహిస్తున్న శ్రీ రామకృష్ణంరాజు రాజమండ్రి వచ్చినప్పుడు ఒక సభలో నన్నయ ఉత్సవాలను రాజమండ్రిలో ఘనతిఘనంగా జరుపుటయేగాక నన్నయ స్మారకచిహ్నంగా నన్నయ పాల విగ్రహంతో మందిరం, పఠనాలయం, సాంస్కృతిక కార్యక్రమములు జరుపుకొనుటకు ఒక హాలుతో కూడిన "నన్నయకాంప్లెక్స్" నిర్మించే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు వెల్లడించారు. 1981—82 విద్యా సంవత్సరమును పోతన సంవత్సరంగా అప్పటి కాంగ్రెస్ (ఐ) ప్రభుత్వం ప్రకటించి రాష్ట్రవ్యాప్తంగా పోతన ఉత్సవాలు జరుపుటయేకాక కాకతీయ రాజుల ముఖ్య పట్టణము, పోతన జన్మస్థలమయిన వరంగల్‌లో బ్రహ్మాండంగా పోతన ఉత్సవాలు జరిపి, 40 లక్షల వ్యయంతో పోతన కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టిన విషయం అందరికి విదితమే.

రాజరాజుల ముఖ్య పట్టణము, నన్నయ జన్మస్థలం, నన్నయ తెలుగు భారతానికి 'శ్రీకారం చుట్టిన రాజమహేంద్రవరం (రాజమండ్రి)లో నన్నయ సహస్రాబ్ది ఉత్సవాలు నూతన తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత జరిగినవి కాని, తెలుగుదేశం ప్రభుత్వం నన్నయ స్మారక చిహ్నంగా ఏమి నెలకొల్పలేక పోయింది. ఇది చాలా మంది కవులను, పండితులను, సాంస్కృతిక ప్రేమికులను ఎక్కువగా నిరుత్సాహపరచింది. నన్నయ స్మారక చిహ్నంగా రాజమండ్రిలో ఏదీ నెలకొల్పబడ లేదన్నలోటును "రాజమండ్రి గురూజీ"గా రాష్ట్రంలో సేకరుకుండా భారతదేశమంతా పేరు గాంచిన శ్రీ బోనుమద్ది రామలింగ సిద్ధాంతి ఎంతో ధైర్య సాహసంతో వ్యయ ప్రయాసలకు వోర్చి శ్రీనన్నయ భట్టారకుని కాంస్య విగ్రహాన్ని రాజమండ్రి పట్టణం నడిబొడ్డున ప్రతిష్ఠించడం జరిగింది. నన్నయ విగ్రహాన్ని ముట్టుగొలిపేసమందిరంలో స్థూపంనిర్మించి ప్రదర్శించ చేసారు. ముద్రామహాప్రస్థానం శ్రీ రాజారాం నాగప్ప శిల్పి ఈ విగ్రహాన్ని మలచడం జరిగింది. స్థూపములోని నాలుగు పీఠాల మీద మనుష్యుల మూడు పలకాన్ని కలిగి రచించిన భారతంలోని మూడు పద్యములు పలుచబడినవి. ముందు భాగములోని బాల్గవళలంకాన్ని భారత రాష్ట్రపతి శ్రీ జ్ఞాని జైల్‌సింగ్‌చే ఆవిష్కరించబడినట్లు లిఖించబడినది.

శంకుస్థాపన జరిగినది మొదలు నన్నయ విగ్రహ ప్రతిష్ఠాపనవరకు ఆగకుండా శ్రీ రామలింగ సిద్ధాంతి స్వయముగా సూచనలిస్తూ రాత్రి పగలు పని చేయించుటకు జరిగింది. ఈ నిర్మాణ విషయంలో శ్రీ ఉప్పులూరి గణపతి శాస్త్రి, శ్రీ దివాకర్ల వెంకటావధాని, శ్రీ మల్లాప్రగడ సత్య నారాయణ శాస్త్రి మొదలగు పండితుల అమూల్య అభిప్రాయాలను తీసుకుంటు నిర్మాణం పూర్తిచేసి వేదవేదాంగ పండితులమంత్రోచ్చారణంతోను, అతిథ్వాదములతోను, మంగళ వాయిద్యాల మధ్యన ప్రముఖులందరి సమక్షంలో పురప్రముఖులందరి శ్రీ ఎన్. టి. పి. కె. సత నారాయణరావు, అప్పిరెడ్డి బుల్లెయ్య, మున్సిపల్ చైర్మన్ శ్రీ ఎం.పి. చైర్ రెడ్డి, శ్రీరామలింగ సేవాసమితి అధ్యక్షులు వేమూరి సత్య నారాయణ, చిల్లా అప్పిరావు మొదలగు వారి సమక్షంలో నన్నయ కాంస్య విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం అతి వైభవంగా జరిగింది.

నేడు భారతదేశ రాష్ట్రపతి శ్రీ జ్ఞాని జైల్‌సింగ్ శ్రీ నన్నయ భట్టారకుని కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించుట యావదాంధ్ర తెలుగు ప్రజల గర్వించ తగిన విషయం. శ్రీ జ్ఞాని జైల్‌సింగ్‌కు శ్రీ రామలింగ సిద్ధాంతి అంటే మంచి గురుభావము. శ్రీ సిద్ధాంతిలో శ్రద్ధ, దీక్ష ప్రజలకొరకు దేవుడు, సేవా కార్యక్రమాలు చక్కగా నిర్వహించే అన్నింటికంటే బాగా నిరాడంబరత్వం చెప్పుకోదగినవి.

ఆ శ్రద్ధకు ప్రతీకలుగా నా అక్షరాలు, పుష్పాలు ప్రోత్సహించినట్లయితే, 'నన్నయ కాంప్లెక్స్' నిర్మాణం చేయవలసి వస్తుందేమో అని ఆయన అన్నారు.

— ఇ. ఎస్. గాంధీ.

ఇటీవల రాజమండ్రిలో ఉప్పులూరి గణపతిశాస్త్రిని రాజమండ్రి గురూజీ శ్రీ బోనుమద్ది రామలింగసిద్ధాంతి సత్కరిస్తున్నప్పటిచిత్రం.

తిరుపతి రైల్వేస్టేషన్‌లో టి. టి. డి. సమాచార కేంద్రానికి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ అధికారి శ్రీ జి. కుమారస్వామిరెడ్డి ఈ 15వ ప్రారంభోత్సవం చేసినప్పటి చిత్రం.

తూర్పుగోదావరిజిల్లాలో మల్బరీ తోటలు

తూర్పుగోదావరి జిల్లాలో మల్బరీ తోటల విస్తీర్ణం రోజురోజుకి పెరుగుతోంది. మల్బరీ తోటలను పట్టు పురుగులకు ఆహారంగా వాడటం కోసం పెంచుతారు. ఈ సంవత్సరం ఈ జిల్లా 680 ఎకరాల్లో మల్బరీ తోటలు వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు జిల్లా సెరికల్చర్ అధికారి తెలిపారు. 1981—82 నాటికి ఈ జిల్లాలో 152 ఎకరాలలో మాత్రమే మల్బరీ తోటలు ఉండేవి. 1982—83 నాటికి ఆ విస్తీర్ణం 450 ఎకరాలకు పెరిగింది. ఎకరం చొలో మల్బరీ తోట వేసి పట్టు పురుగుల పెంపకం ప్రారంభిస్తే పాలీనా ఆరు వేల రూపాయల ఆదాయం వస్తుంది. ఈ కారణంగా పట్టుకారు రైతులు మల్బరీ సేద్యం పట్ల మక్కువ చూపుతున్నారు. ఎకరం చొలో మల్బరీ తోట వేసే పట్టుకారు రైతులకు 2700 రూపాయల రుణం పట్టుపురుగుల పెంచటానికి 4000 రూపాయల రుణం బ్యాంకులు ఇస్తున్నాయి. ఈ పెట్టుబడికి జిల్లా గ్రామీణ అభివృద్ధిసంస్థ (డి.ఆర్.డి.ఎ) 25శాతం సబ్సిడీ ఇస్తోంది. మల్బరీ మొక్కలు నాటడానికి జూన్, జూలై నెలలు అనుకూలం. ప్రస్తుతం వర్షాలు పడుతున్నందువల్ల మల్బరీ మొక్కలు నాటుతున్నారు.

మల్బరీవేస్తే గొట్టపు బావి

పది మంచి పదిహేను మంది వరకు పట్టుకారు రైతులు ఏకమై మల్బరీ తోటలు వేయటానికి ముందుకువస్తే రాష్ట్ర నీటి పారుదల అభివృద్ధి సంస్థ (ఎ.పి.ఎస్. ఐ.డి.సి.) భారీ గొట్టపు బావిని తవ్వి ఇస్తోంది. దీనికి కూడా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సబ్సిడీ ఇస్తోంది. ఈ విధంగా రంగంపేట మండలంలోని రాళ్ళఖండ్రిక, దొంతమూరు, ఈతకోటను, ఇల్లపల్లిపాకలు, మర్రిపూడి మొదలైన గ్రామాలలో గొట్టపు బావులు తవ్వారు. ఈ జిల్లాలో 20 మండలాలు ఉండగా అందులో పిఠాపురం, శంకవరం, పెద్దాపురం, రంగంపేట, రంపచోడవరం, రాజానగరం, సామర్లకోట, తుని, మారేడుమిల్లి, అమలాపురం, రాయవరం (మొత్తం పదకొండు) మండలాల్లో మల్బరీతోటల పెంపకం జరుగుతోంది. అంబాజీపేట, అమలాపురం, మారేడుమిల్లి, సామర్లకోట మండలాల్లో అంతగా అభివృద్ధి చెందలేదు. పిఠాపురం, రంగంపేట మండలాల్లో బాగా అభివృద్ధి చెందింది.

అభివృద్ధికి చర్యలు

ఈ సంవత్సరం పిఠాపురం మండలంలో 200 ఎకరాల్లోను, రంగంపేట మండలంలో వంద ఎకరాల్లోను మల్బరీ తోటలు వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రస్తుతం జిల్లాలో 450 ఎకరాల్లో మల్బరీ తోటలు ఉండగా ఈ రెండు మండలాల్లోనే 281 ఎకరాలలో మల్బరీ తోటలు ఉన్నాయి. జిల్లాలో పట్టు పరిశ్రమ అభివృద్ధి కోసం పిఠాపురం మండలానికి చెందిన చేత్రోలు పట్టు గుడ్లు ఉత్పత్తి కేంద్రాన్ని స్థాపిస్తున్నారు. మారేడుమిల్లి మండలంలోని పెదగెడ్డాడ గ్రామములో కూడా మరో పట్టు గుడ్లు ఉత్పత్తి కేంద్రాన్ని స్థాపిస్తున్నారు. చిన్న పట్టు పురుగుల ఉత్పత్తి కేంద్రాలను రంగంపేట మండలంలోని జి.దొంతమూరులోను పిఠాపురం మండలంలోని చేత్రోలు లోను స్థాపిస్తున్నారు. పట్టుదు వినియోగించటానికి పెద్దాపురం మండలంలోని గల జి. రాగంపేట వద్ద పట్టు వస్త్రాల తయారీకేంద్రాన్ని స్థాపిస్తారు.

— పి. ఎన్. ఎన్. మూర్తి.

రాష్ట్ర సమాచార, ప్రజా సంబంధాల శాఖ మంత్రి శ్రీ సి. హెచ్. వెంకటరావు బోగయ్య ఈ 11 న ఏలూరు జిల్లాపరిషత్‌హాలులో జిల్లా అధికారుల సమావేశంలో ప్రసంగించారు.

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

వజ్రోత్సవం 1908-1983 ANDHRA SACHITRA VARAPATRIKA PLATINUM JUBILEE

వజ్రోత్సవ సంచిక

[16-9-1983]

వినాయక చవితి సంచిక

ఆంధ్ర సచిత్ర వారపత్రిక 1908లో స్థాపించినప్పటి నుంచి నేటి వరకు ప్రవర్ధమాన మవుతూ 75 సంవత్సరాలు పూర్తిచేసుకొని వజ్రోత్సవ సంవత్సరంలో అడుగు పెడుతోంది.

ఈ సందర్భములో ఆంధ్ర సచిత్ర వారపత్రిక వినాయక చవితి సంచిక జన్మదిన సంచికగా ప్రముఖుల రచనలు, చిత్రాలు, వ్యాసాలు, కార్టూన్లు, మరియు అనేక విశేషాలతో సర్వాంగ సుందరంగా, పూర్తి ఆఫ్‌సెట్ ముద్రణతో యెక్కువ పుటలతో వెలువడనున్నది.

పంచాయతీమండలుల ఏర్పాటుకు ఇం·కాం·ప్రతిపుటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 18:

మండలాలు ఏర్పాటు చేయడం ద్వారా పంచాయతీ రాజ్ సంస్థలను బలహీన పరచడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రతిపాదనలను గట్టిగా ప్రతిఘటించాలని ఇక్కడ జరిగిన జిల్లా పరిషత్ అధ్యక్షుల సమితుల అధ్యక్షుల సమావేశం తీర్మానించింది.

ప్రస్తుతం వున్న పంచాయతీరాజ్ సంస్థలు గ్రామ పునర్వ్యవస్థకి, బలహీన వర్గాల సంక్షేమానికి సమర్థంగా పనిచేస్తుండగా, పాంతవిషయం తమ అనుచర వర్గంతో మండలాలను పంచి, జిల్లా పరిషత్తులు, సమితుల పాలనలో ప్రతిష్ఠ తగ్గించాలని చూస్తున్నదని ఆరోపించారు.

కాంగ్రెస్ (ఐ) పార్టీకి చెందిన పంచాయత్ రాజ్ కార్యనిర్వాహకులు, సహకార సంఘాల కార్యనిర్వాహకులు జిల్లా స్థాయి సమన్వయాలు జరపాలని మరో తీర్మానం చేసినట్లు శ్రీ వెంకటస్వామి తెల్పారు.

గ్రామాధికారుల సంఘాన్ని అహ్వానించి గ్రామాధికార వ్యవస్థ గురించి చర్చలు జరపవలసిందిగా ఈ సమావేశం రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ తీర్మానించింది.

ఆగస్టు 3వ వారంలో రాష్ట్ర స్థాయిలో పంచాయత్‌రాజ్, సహకార సంస్థ కార్యనిర్వాహకుల సమ్మేళనానికి ప్రాధాన్యతనివ్వాలని చేయవలసిందిగా ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీని అహ్వానించనున్నట్లు శ్రీ వెంకటస్వామి చెప్పారు.

రాష్ట్రంలో సహకార సంస్థల విస్తరణకి ప్రభుత్వం బలపెట్టిన లాసనం వల్ల జరిగే అనర్థాలు గురించి వరిష్ఠత జరపవలసిందిగా ఈ సమావేశం కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించింది.

పార్టీ ఫిరాయింపులను నిర్మూలిస్తామని ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన తెలుగుదేశం పార్టీ, ఇప్పుడు పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడాన్ని ఈ సమావేశం నిరసించింది.

రాష్ట్రంలో ఇప్పటిగీ అనావృష్టి కొనసాగుతున్నందుకు ఈ సమావేశం ఆందోళన వెలిబుచ్చుతూ, సహాయ చర్యల అమలులో రాష్ట్ర ప్రభుత్వ ఉదాసీన వైఖరిని విమర్శించింది.

ఎస్. జి. ఓ. న్యాయమైన, ప్రజాస్వామ్యబద్ధమైన కోర్కెలను ఈ సమావేశం మద్దతు ప్రకటించింది.

రాష్ట్రసాయి పంచాయత్‌రాజ్, సహకార సంస్థ కార్యనిర్వాహకుల సమ్మేళనానికి శ్రీ వెంకటస్వామి ఈ క్రింది వారితో ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేశారు.

శ్రీగుమ్మడి టి. అంజయ్య (అధ్యక్షులు) జి. వెంకటస్వామి, టి. హయగ్రీవాచారి, కె. రోశయ్య, ఎం. బాగారెడ్డి జి. వి. సుధాకరరావు, ఎన్. జనార్దన్ రెడ్డి, సి. జగన్నాథరావు, మల్లి బుచ్చిదాస్, ఎన్. అమరనాథరెడ్డి, ఆర్. రామలింగరాజు, పి. గోవర్ధన్ రెడ్డి, బోణం రాజు సత్యనారాయణ టి. దాలాగౌడ్, ఆర్. రెడ్డప్పరెడ్డి, జి. వెంకటరెడ్డి, రంగారావు (సభ్యులు).

ముఖ్యమంత్రి ప్రసంగం: ఎ.ఐ.ఆర్. వైఖరిపై ఖండన

హైదరాబాద్, జూలై 18:

సమ్మె విరమించవలసిందిగా ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు ఆకాశవాణి ద్వారా విజ్ఞప్తి చేయడానికి మొదట ఆకాశవాణి అధికారులు అంగీకరించి చివరకి విరమించడం ఒక రాష్ట్ర ముఖ్యమంత్రికి ఇచ్చే మర్యాద ఇదేనా అని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సి. ఉపేంద్ర పత్రికా ప్రకటనలో ప్రశ్నించారు.

తెలుగు ప్రజలు ఈ అవమానాన్ని సహించాలంటారని అయన అన్నారు.

ఆకాశవాణి 60 కోట్ల భారతీయులకు చెందినది కాని ఒక వ్యక్తికి, ఒక పార్టీకి గత్తరాదని, ఇది రాజ్యాంగానికి విరుద్ధమని అయన తన ప్రకటనలో పేర్కొని వచ్చారు.

కేంద్రంలోని కాంగ్రెస్(ఐ) పార్టీ ఆకాశవాణిని దుర్వినియోగం చేస్తూ వస్తుందని, ప్రజల డిమాండును ఎప్పుడూ తిరస్కరిస్తూ వచ్చిందని అయన పేర్కొన్నారు.

ఆకాశవాణి దూరదర్శన్ వార్తా వాహిక సంస్థలను స్వతంత్ర ప్రతిపత్తి గల సంస్థలుగా ఏర్పాటు యత్నవలసిందిగా విపణాల సంఘాలు సలహాలు ఇచ్చినా వాటిని కేంద్రం బుట్టదాఖలా చేసిందని కూడా అయన జ్ఞప్తికి తెచ్చారు.

ఏది ఏమైనా ఇది న్యాయవిరుద్ధం, అవినీతపూర్వకమని అయన అన్నారు.

సమ్మెకు పెనుక కాంగ్రెసు (ఐ) హస్తం ఉందని దీనివల్ల రుజువయిందని దేశంలోని ప్రతిపక్షాలు ఈ సంఘటనను గుర్తించవలసిందిగా అయన కోరారు.

సమ్మెలో చేరిన హౌసింగ్ బోర్డు సిబ్బంది

హైదరాబాదు, జూలై 18

ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు నాల్గవ తరగతి, లోయర్ ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు శ్రీ కె. కాదయ్య, కె. ఎన్. సిద్దికి ఒక ప్రకటన చేస్తూ, హౌసింగ్ బోర్డు నాల్గవ తరగతి సిబ్బంది, రికార్డ్ అసిస్టెంట్లు, రోనియో ఆపరేటర్లు సోమవారం నుంచి సమ్మెలో పాల్గొన్నట్లు తెలియజేశారు.

ఎన్టీఆర్ ప్రసంగం

(1వ పేజీ తరువాయి)

మార్థం మర్చిపోవద్దని ఉద్యోగ సోదరులకు విజ్ఞప్తి చేస్తున్నాను. మనకున్న అభ్యర్థుపహీనులు అదుకోవడానికి, ఉద్ధరించడానికి పాటుపడడంలో నే సహజీవిన మాధుర్యం వుందని, అందుకోసం చేసే ఏకాగ్ర త్యాగమైనా కొండంత పరమార్థంతో కూడినదిగా తెలుసుకోవాలని కోరుతున్నాను.

కొరికలను సోదరభావంతో పరిష్కరించుకోవాలనీ, కొంత యిబ్బంది కలిగినా మనతారికోసం, రాష్ట్రంకోసం ప్రభుత్వ వ్యవస్థతో సహకరించవలసిందని మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను.

పాలక వ్యవస్థలో, ఉద్యోగులు అంతర్భాగం. ఈ సమిష్టి కుటుంబంలో భేదాభిప్రాయాలను పక్కన భావంతో పరిష్కరించుకోవాలేగాని రచ్చకీడ్చి నలుగురిలో నవ్వులపాలు కావడం శ్రేయస్కరంకాదు. మనం కలహించుకుంటే చూసి ఆనందించేవారు అసంఖ్యాకం. మన అనైక్యత ఆధారంగా స్వప్రయోజనాన్ని సాధించుకోజూసేవారూ అనేకం. అట్టి స్వార్థపరులు, సంఘ విద్రోహ శక్తులు ఇదే అదనుగా అరాజకత్వాన్ని సృష్టించడానికి, అలజడులు రేకెత్తించడానికి, అవకాశం కల్గించడం విజ్ఞతా అవుపించదని అయనకోరారు.

దక్కతే మనజాతికి శ్రీరామ రక్షకావాలి. ఈ విషయంలో ఎవరి పేరు చెప్పడానికి, చెప్పేందుకు అవకాశం యివ్వవద్దని ఉద్యోగ సోదరులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

ఉద్యోగులలో విభేదాలు పెట్టకోవడం గాని, కక్ష సాధింపు గాని మా ఉద్దేశం కాదు. ఇందులో అనవసరమైనవి కి మమ్మాటికి తావులేదు.

పరిశుద్ధ అంతఃకరణతో ఈ సమ్మె వల్ల తమ స్వప్రయోజనాలకు కలిగే అనర్థాలను కూడా గుర్తుంచుకుని ఉద్యోగులు పునరాలోచన చేయగలరని అశిస్తున్నాను.

వెద ప్రజా సంక్షేమంవల్ల మనకుగల దార్యకను కూడా గుర్తుంచుకొని సమ్మె విరమణకు సత్వర నిర్ణయం తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

ప్రజా నిర్ణయమే ప్రభుత్వ నిర్ణయం.

తె. దే. నాయకుల సలహా పాటించాలని కలెక్టర్లకు రహస్య ఆదేశాలు?

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 18:

తెలుగుదేశం జిల్లా సమన్వయకర్తల (కో ఆర్డినేటర్ల) సలహా ప్రకారం వ్యవహరించడవలసిందిని జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వం రహస్య ఆదేశాలు జారీ చేసినట్లు ఉద్యోగ సంఘాల కార్యనిర్వాహక సంఘం నాయకులు శ్రీ వి. స్వామినాథం నేడు ఆరోపించారు.

సమ్మె ఉద్యోగులకు, ప్రభుత్వానికి సంబంధించినదనీ, ఏ రాజకీయపార్టీకీలో జోక్యం చేసికోరాదని అయన చెబుతూ, అలాంటి జోక్యాన్ని ఉద్యోగులు ఎంత మాత్రం సహించరనీ అన్నారు. రాష్ట్రంలో గత 35 ఏళ్లలో చాలా సమ్మెలు జరిగాయనీ, కాని ఎన్నడు కాంగ్రెస్ ప్రభుత్వంలోని కార్యకర్తలను సమ్మె విషయంలో వినియోగించలేదనీ అయని అన్నారు. మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ అధికారంలో ఉన్న పశ్చిమబెంగాల్‌లో సమ్మె నాగుతున్నదనీ, కాని ఆ పార్టీ కూడా మన తెలుగుదేశం మాదిరిగా వ్యవహరించడం లేదనీ పేర్కొన్నారు. గిండీలో పేస్ అబ్దుల్లా పరిశ్రమలలో కార్మికులకు ఉద్యోగులు సమ్మె చేసినప్పుడు ఉద్యోగులు ప్రకటించగా ప్రదర్శనలు జరుపుకోవచ్చునని శ్రీ అబ్దుల్లా అన్నారే గాని సెషన్ కాన్ఫరెన్స్ విషయం కలుగులో తంత్రి కిల్లం సుధ్ద వివాదం వంటిది. కిల్లంపై తంత్రి పోరాటం జరపడం రాష్ట్రానికి ప్రజలకు, ప్రభుత్వానికి, పిల్లలకు క్షేమం కాదు అన్నారు శ్రీ స్వామినాథం.

మంత్రివర్గం ఉపసంఘంతో చర్చలు విఫలమైనప్పుడు ముఖ్యమంత్రి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులను పిలిచి మాట్లాడితే ఎంతో సమన్వయంగా ఉండేదనీ, కాని అలా జరగలేదనీ అయన అన్నారు.

ఉద్యోగులు కూడా ప్రజలలో భాగమే కాగా ఉద్యోగులను ప్రజలనుంచి విడదీసి మాట్లాడడం, వైగా పార్టీ కార్యకర్తలను రెచ్చగొట్టడం దురదృష్టకరమైన విషయమన్నారు. ఉద్యోగులు త్వరలోనే తమ హక్కులను సాధించుకోగలరనీ వారికి మరెవరి సహాయం అక్కరలేదనీ కాని ప్రభుత్వం సమ్మెను రాజకీయం చేయడం యిష్టపడకపోవడం విచారించదగినదనీ అయన అన్నారు. సమ్మెలో తెలుగుదేశం పార్టీ పాల్గొనడం కాక ఏపార్టీ ప్రమేయాన్ని మాత్రమే కాక ఏపార్టీ ప్రమేయాన్ని కూడా ఉద్యోగులు సహించరన్నారు. పోలీసులలో తెలుగుదేశం కార్యకర్తలు సహకరించాలని ఆ పార్టీ నాయకులు, చెప్పడం విచిత్రంగా ఉన్నదనీ అంత భేదభావాలను పోలీసులు పాటించిన లేని పరిస్థితిలో ఉన్నారా అని ఆయన ప్రశ్నించారు.

హైకోర్టు ఎస్.జి.ఓ.లు కూడా సమ్మెలో చేరిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 18:

ఎస్. జి. ఓ. లు ఈ నెల 16 వరకీ మంది జరుపుతున్న నిరవధిక సమ్మెలో సోమవారంనాడు రాష్ట్ర హైకోర్టు లోని ఎస్. జి. ఓ. లు గూడా చేరారు.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సిబ్బంది సంఘ అధ్యక్షుడు శ్రీ ఎన్. దుర్గారావు, కార్యదర్శి శ్రీ కె. ఎస్. వెంకటరమణారెడ్డి తమ సంఘంలోని డిప్యూటీ సెక్షన్ ఆఫీసర్లు, అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్లు, అసిస్టెంట్లు, టైపిస్టులు, కాపీయిస్టులు, ఎగ్జామినర్లు, రికార్డు అసిస్టెంట్లు, అటెండర్లు, కంటింజెంటు సిబ్బంది నిరవధిక సమ్మెలో పాల్గొన్నారని ఆంధ్రపత్రిక ప్రతినిధికి చెప్పారు.

తమ సంఘంలోని సుమారు 800 మంది సిబ్బందిలో 95 శాతం మంది ఈరోజు సమ్మెలో పాల్గొన్నారని వారు తెలిపారు.

అయితే హైకోర్టులో మొత్తం 722 మంది ఎస్. జి. ఓ. లు ఉండగా 210 మంది వెదు విధులకు హాజరైనట్లు హైకోర్టు ఉన్నతాధికారి వెల్లడించారు.

కంటింజెంటు సిబ్బంది 99 మంది ఉన్నారని, వారంతా పనులకు హాజరయ్యారని అయన చెప్పారు. ఈ రోజు ఎస్. జి. ఓ. ల సమ్మెవల్ల హైకోర్టు కార్యకలాపాలకు ఎటువంటి ఇబ్బంది ఏర్పడలేదని అయన అన్నారు.

ఎస్. జి. ఓ. ల నిరవధిక సమ్మెలో పాల్గొనే విషయమై ఒక నిర్ణయం తీసుకొనేందుకు హైకోర్టులోని జూనియర్ ఆఫీసర్ల, కోర్టు మాస్టర్ సంఘాలు సోమవారం సాయంత్రం సమావేశమవుతున్నట్లు తెలుస్తోంది.

ఈ రెండు సంఘాలు గూడా సమ్మెలో పాల్గొంటే హైకోర్టు కార్యకలాపాలు పూర్తిగా స్తంభించి వచ్చునని అధికారులు ఆందోళన చెందుతున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉద్యోగుల పరీక్షను నిలిపివేసినకు సంబంధించిన ఆర్డినెన్స్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అధికారాలను గుంజుకొనే దీలా ఉన్నందున ఆ ఆర్డినెన్సును ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని హైకోర్టు ఎస్. జి. ఓ. ల నాయకులు శ్రీ దుర్గారావు, శ్రీ వెంకటరమణారెడ్డి డిమాండ్ చేశారు.

అంతేగాకుండా హైకోర్టు వ్యవహారాలలో ప్రభుత్వ జోక్యాన్ని తమ సంఘం వ్యతిరేకిస్తోందని వారు చెప్పారు.

ఇది ఇలా ఉండగా, హైకోర్టు ఎస్. జి. ఓ. ల సంఘం సమ్మె నోటీసును హఠాత్తుగా గత శనివారమే ఇచ్చిందని ఒక అధికారి చెప్పారు. కొందరు ఎస్. జి. ఓ.లు, కంటింజెంటు సిబ్బంది పనులకు హాజరయ్యారని అయన చెప్పారు.

హైకోర్టు సిబ్బంది జీతభత్యాలు తదితర ఆర్థిక సంబంధమైన వ్యవహారాలు రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోవి, సిబ్బంది నియామకాలు, ప్రమోషన్లు మొదలైన పరిపాలన సంబంధమైన అధికారాలు ప్రధాన న్యాయమూర్తికి ఉన్నట్లు రాజ్యాంగంలోని 229 ఆర్టికల్ స్పష్టంగా ఉన్నప్పటికీ ప్రభుత్వం జారీచేసిన ఆర్డినెన్సు వల్ల ప్రధాన న్యాయమూర్తికున్న అధికారాలను ప్రభుత్వం హస్తగతం చేసుకొన్నట్లు కనిపిస్తోందని, గతంలో ఇటువంటి చర్య ఏ రాష్ట్రంలోనూ ఇంతవరకూ జరగలేదని మరొక ఉన్నతాధికారి వ్యాఖ్యానించారు.

సమ్మె సోమవారంకూడా జయప్రదం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 17:

రాష్ట్రవ్యాప్తంగా ఎస్.జి.వో.లు శుక్రవారం అర్ధరాత్రినుంచి ప్రారంభించిన సమ్మె రాష్ట్ర రాజధానిలో సోమవారం కూడా విజయవంతంగా కొనసాగింది. సచివాలయంలోనూ, ప్రభుత్వ ఇతర కార్యాలయాలలోను ఉద్యోగులు నేడు కూడా పనులకు గైడుహాజరయ్యారు.

సచివాలయంలో అనేక కార్యాలయాలు, పబ్లిక్ మంత్రుల ఆఫీసుల తాళాలు వైతం తెరవలేదు. సచివాలయం ఆవరణలోనూ, బయటా సాధారణ పోలీసులు, స్పెషల్ పోలీసులు నేడు ఎక్కువ సంఖ్యలో కనిపించారు. కాకినాడ, మచిలీపట్నం, విజయనగరం మొదలైన ప్రాంతాల నుంచి వచ్చిన స్పెషల్ పోలీసులు సచివాలయం ఆవరణలోనే రాత్రింబవళ్లు వుంటున్నారు.

తమ సభ్యులను కొందరిని నిన్న అరెస్టు చేసినందుకు నిరసనగా ఒక లీడ్ వాద విద్యార్థి సంఘం నేడు సచివాలయానికి "మార్చ్" చేస్తామని, ప్రదర్శనలు జరుపుతామని హెచ్చరించిన పలితంగా సచివాలయం బయట, లోపలానేడుపోలీస్ బందోబస్త్ తీవ్రతరం చేశారు. సచివాలయం ద్వారం వద్ద, కారిడార్ దగ్గరా పోలీసులు పెద్ద సంఖ్యలో గస్తీ తిరుగుతున్నారు. సచివాలయం ఎదుట నేడు ప్రదర్శనలు జరపడానికి రాలేదు. వారు ఇంటింటికీ వెళ్లి సమ్మెకు వ్యతిరేకంగా జనానికి వివరిస్తున్నారని తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి శ్రీ ఉపేంద్ర సచివాలయం ఆవరణలో విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

ప్రభుత్వ కార్యాలయాలలో తాత్కాలిక నియామకాలకోసం తెలుగుదేశం కార్యాలయంలో అభ్యర్థులనుంచి దరఖాస్తులు తీసుకొంటున్నారనే ఆరోపణను అయన ఖండించారు. సచివాలయం ఎదుట నేడు ఎన్. జి. ఓ. ల సమావేశాలుగానీ, వారి నాయకులు వచ్చి ప్రసంగాలు చేయడం గానీ, ఎన్. జి. ఓ. లు ధర్నాలు చేయడంగానీ కనిపించలేదు.

కొత్త పోస్టర్లు

అయితే, ఎన్. జి. ఓ. ల తరపున నేడు రెండు కొత్త పోస్టర్లు కనిపించాయి. వీటిలో ఒకటి ఉద్యోగుల కార్మికుల కార్యాచరణ సమితి పేరుతో పోస్టర్లుగా ముద్రించిన కార్టూన్. ఈ కార్టూన్‌లో ముఖ్యమంత్రి శ్రీ రామారావు ఒక పెద్ద రాతిదిమ్మతో సమ్మె చేస్తున్న ఇద్దరు ఎన్. జి. ఓ. లను చితక గొడుతున్న దృశ్యం చిత్రించారు. ఒక ఎన్. జి. ఓ. క్రింద పడిపోయి ఉన్నాడు. ముఖ్యమంత్రి వెనుక జాతీయ సంపదను నంచులలో వేసుకొని దోచుకుపోతున్న భూస్వాములు, పారిశ్రామిక వేత్తలు, దొరలు ఉన్నారు. పి. డి. ఎస్. యు. పేరుతో చేతితో రాసిఉన్న రెండవ పోస్టర్‌లో "ఇందిరా గాంధీ" ఎన్.టి.ఆర్. ఇద్దరూ కలసి దొంగలు. ఎన్. జి. వో. ల న్యాయమైన సమ్మెను విలవరపరుచకండి" అనే శీర్షిక క్రింద సుదీర్ఘమైన వివరణలు వ్యాఖ్యలు ఉన్నాయి.

గవర్నమెంటు హౌస్ డిపార్టుమెంటుకు చెందిన వాహనాల డ్రైవర్లు క్లీనర్లు గూడా గత అర్ధరాత్రి నుండి ఎన్. జి. ఓ. ల సమ్మెలో చేరారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డ్రైవర్ల కేంద్ర సంఘం అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ అన్వర్ సోమవారం ఇక్కడ ఒక ప్రకటన చేస్తూ, రాష్ట్రపతి విలయం, ముఖ్యమంత్రి, మంత్రులు, కాసాన సభ సభాపతి మొదలైన వి. ఐ. పి. ల వద్ద పని చేస్తున్న డ్రైవర్లు క్లీనర్లు ఆదివారం అర్ధరాత్రి నుండి సమ్మెలో పాల్గొంటున్నట్లు తెలిపారు.

తెలంగాణా జి. ఓ. ల మద్దతు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 18:

తెలంగాణా గెజిటెడ్ ఉద్యోగుల సంఘం ఎస్. జి. ఓ. ల పర్యాయ ధ్యక్షులు కరమైన జట్టూరు చెన్నుంచే రాష్ట్ర ప్రభుత్వం తన ఉద్యోగులకు ఉన్న హక్కులను హరించడం కోవ నియమమని వారు విమర్శించారు.

ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు తగ్గించుకు సంబంధించిన కేసు సుప్రీం కోర్టులో ఉండగా రాష్ట్ర ప్రభుత్వం తన గత తప్పులను కప్పిపుచ్చుకొనేందుకు కోర్టులో కేసును ఎలాగైనా గెలవడానికి ఆర్డినెన్సు జారీ చేయడం అదికార దుర్వినియోగానికి ఉదహరణ అని వారు పేర్కొన్నారు. ఎస్.జి.ఓ.ల సమ్మెకు వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు చేసే ప్రచారాలు, ప్రచారం పరిస్థితిని మరింత జటిలంచేయగలవనివారుఅభిప్రాయపడ్డారు

ఎస్. జి. వో. ల సమ్మె ఇతరవర్గాల ఉద్యోగులు విస్తరించక ముందే ముఖ్యమంత్రి విజ్ఞతతో వ్యవహరించి ఉద్యోగుల సమ్మె విరమణకు కృషి చేయగలరన్న ఆశాభావాన్ని వారు వ్యక్తపరిచారు.

ఎస్.జి.ఓ. లను చర్చలకు ఆహ్వానించాలని ప్రభుత్వానికి పాప్టో అభ్యర్థన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 18:

ప్రభుత్వ ఉద్యోగుల సమ్మె సోమవారం మూడవరోజు కూడా విజయవంతమైనందున ప్రభుత్వం వెంటనే, పట్టుదలను అవకాశం ఇవ్వక, ఎస్. జి. వో. నాయకులను చర్చలకు వేదికగా ఆహ్వానించి, సామరస్యంగా సమస్యను పరిష్కరించాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ప్యాప్టో) అధ్యక్షుడు శ్రీ డి. రామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీ మాడ్సు దాలకృష్ణమ్మ కోరారు.

సమ్మెను పరస్పర సంప్రదింపులే ఏకైక పరిష్కార మార్గమని, ప్రతిపక్ష నాయకులతో కూడా ప్రభుత్వం సంప్రదింపులు జరపాలని వారు సూచించారు.

కావలి, జహీరాబాద్‌లో సమ్మె దారుణం దుర్దృష్టకరమని శ్రీ రామిరెడ్డి, శ్రీ బాలకృష్ణమ్మ అన్నారు.

వివరం ప్రకటించారు.

పోస్టర్లు, కాసెట్లు ద్వారా, అదితారా పార్టీ కార్యకర్తల చేత ప్రచారం జరిపించి, అత్యవసరంగా కొత్తవారిని ఉద్యోగాలలో రిక్రూట్ చేసి సమ్మెను సమ్మెచేయాలని ప్రభుత్వం ప్రయత్నించడం దురదృష్టకరమని శ్రీ రామిరెడ్డి, శ్రీ బాలకృష్ణమ్మ అన్నారు.

సమ్మె వ్యతిరేకసభలు

ఆదోని, జూలై 18:

ఉద్యోగుల సమ్మెకు వ్యతిరేకంగా నిన్న సాయంకాలం ఇక్కడ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన సభకు తాలూకా పార్టీ అధ్యక్షుడు డాక్టర్ వట్టిగున్నారన్నారు. (కం)

త్రిశంకు స్వర్గంలో

జనగాం, జూలై 18:

జనగాం మున్సిపలీ కమీషనరుగా ఉన్న శ్రీ బి. సుధాకర్ కమీషనర్ పదవి విరమణ చేసినప్పటికీ, ఆయనే ఇన్‌చార్జి కమిషనర్‌గా పని చేస్తున్నారు. ఆయన రిస్టరూ హోల్డరు.

రిస్టరూ హోల్డర్లు సమ్మెలో పాల్గొనకపోవడంతో శ్రీ సుధాకర్ సమ్మెలో పాల్గొనడం లేదు.

అయినప్పటికి శ్రీ సుధాకర్ ఎస్. జి.వో. అయినందువల్ల ఎస్.జి.వో. లంతా అయనను సమ్మెలో పాల్గొనవలసిదిగా వత్తిడి చేస్తున్నారు.

అయితే శ్రీ సుధాకర్ సమ్మెలో పాల్గొనాలా, వద్దా అనే సందిగ్ధావస్థలో వున్నారు. (కం)

కాకుల భీభత్సం

ఇజ్రేయిలీలో కాకుల భీభత్సం విపరీతంగా ఉందిట. పొలాలను పొడిచి పొడిచి చంపుతున్నాయట. కొంచల్లో దూరి దక్కు, పగలు ఎత్తుకుపోతున్నాయట.

తమ యిళ్ల వద్ద కాకులు కెటికీలు గుండా ప్రవేశించి టేపు రికార్డర్లు, టెలివిజన్లను నాశనం చేస్తున్నాయని శ్రీ అబ్రహాంబర్నిలాయ్ అనే పౌరుడుపోలీసులకుఫిర్యాదుచేశాడు.

అయన పొరుగింటి శ్రీ ఎలిషెయ (20) చేసిన తాజా ఫిర్యాదు ప్రకారం—కాకులు నార్గావ అంతస్థులోని తమ తల్లి గారి గదిలోకి దూరి 2000ం (షెకెల్స్) నగదు, ఒకచెక్‌బుక్, ఒక బాల్ పాయింట్ పెన్ను ఎత్తుకుపోయాయి.

పారోమో పామెరంట్స్ అనేచోటలో పొరుగు పోలీసుల వద్దకు పోయి—రెండు కాకులు కాన్సులేటరాలుగా తన కొంపలో దూరి సిగరెట్లు పేకెట్టులు ఎత్తుకుపోతున్నాయని, అన్నివ్వంటిలో దూరి సుఖంగా తింటున్నాయని గోల్ల పెట్టాడు.

అంతర్జాతీయ తెలుగు సంస్థ ఉద్యోగుల అగచాట్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, జూలై 18:

"తెలుగు భాష, తెలుగుజాతి, తెలుగు సంస్కృతి" అంటూ గగ్గోలుపెట్టాలాలు చేసే తెలుగుదేశం ప్రభుత్వ అధినేతలు అంతర్జాతీయ తెలుగు సంస్థకు ఈ ఏడాది ఇప్పటివరకూ నయాపైసా నిధులు విడుదలచేసిన పాపాన పోలేదు.

అంతర్జాతీయ తెలుగు సంస్థకు వర్తమాన ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రప్రభుత్వం రు. 9 స్థర లక్షలు మంజూరు చేసింది. ఇంతవరకు ఒక్కపైసా నిధులు రాకపోవడంతో సంస్థ ఉద్యోగులకు గత మూడు మాసాలుగా జీతాలు లేక పూటా ఇబ్బందులు పడుతున్నారు.

1982-83 సంవత్సరంలో గూడా ప్రభుత్వం ఈ సంస్థకు రు. 9 స్థర లక్షలే మంజూరు చేసింది. అయితే అందులో రు. 4.35 లక్షలు మాత్రమే విడుదల చేస్తే, మిగిలిన మొత్తం గూడా ఈ సంస్థకు రాలేదు.

నిధుల కొరతవల్లనే ప్రభుత్వానికి అనేక విజ్ఞప్తి చేసినప్పటికీ ఏమీ ప్రయోజనం లేకపోయిందని సంస్థ అధ్యక్షులు శ్రీ వంగపాటి రామచంద్రరావు తమ కార్యాలయం ఇక్కడ పత్రికా విలేకరులతో అన్నారు.

గొప్ప ఆశయాలతో ఏర్పాటైన తమ సంస్థకు సాలీనా రు 25 లక్షలు కేటాయించవలసిందిగా తాము ప్రభుత్వాన్ని కోరామని ఆయన చెప్పారు.

తమ సంస్థ సిబ్బందికి నెలకు రు. 35 వేల జీతాలకై ఖర్చవుతుందని ఆయన ఒక ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

లారీ ఢీకొని బాలిక మృతి

కర్నూలు, జూలై 18 ఇక్కడకిర్గ మార్కెట్ వద్ద ఒకలారీ ఢీకొనగా వారలక పైలెట్‌పైపెడుతున్నదాటక హసీనా(12) దుర్మరణం పాలయింది. ఆమె పైలట్ వెనుక కూర్చున్నది. పెడల్ తొక్కుతున్న వ్యక్తి కూడా గాయపడ్డాడు. ఒకటవ టౌన్ పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ తోటిరెడ్డి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. (పి)

రాయలసీమలో క్షామ నివారణకు శాశ్వత పథకాలు చేపట్టాలి

ప్రొద్దుటూరు, జూలై 18:

రాయలసీమలో శాశ్వత క్షామనివారణ చర్యలు ఆవశ్యకతకలదని, సృష్టమయిన కాలగర్భంలో అమలుకాబడే ఒక్కొక్క కార్యాచరణకు పూనుకోవాలని రాయలసీమ పాల ఉత్పత్తిదారుల మండలుల సమాఖ్య అధ్యక్షులు శ్రీ ఎన్. సుబ్బరామిరెడ్డి ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

కృష్ణాజలాల మళ్లింపు ప్రయత్నం కోసం దశాబ్దాలుగా సాగుతున్నదెనని అయితే ఈ విషయంలో అన్యాయమే జరుగుతూ వచ్చిందని తెలిపారు. రాయలసీమలో అన్ని జిల్లాలకు ఈ జలాల మళ్లింపుద్వారా ప్రయోజనం కలగాలని, చెదురుమదురు స్వతంత్రపథకాలు ఫలితాలివ్వజాలవని పేర్కొంటూ చేశారు. కృష్ణా కుడికాలువతోబాటు ఎగువ కాలువ కూడా చేపట్టాలని, కుడికాలువను కడపవరకు పొడిగించాలని సూచించారు. రాయలసీమకు కేటాయించిన 200 టి. ఎం. సి. నీరు మళ్లించాలన్నారు. తుంగభద్ర కాలువల వాహక శక్తిని పెంచి లేదా మరొక సమాంతర కాలువ ప్రత్యేకం ద్వారా గాని అనంతపురం జిల్లాలకు అదనపు ప్రాంతాలకు నీటి పారుదల సౌకర్యం కలిగించాలని కోరారు. నిధుల కేటాయింపు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.

ఈ ప్రాంతం ప్రజలలో రేగిన అసంతృప్తి తీవ్రమయిన ప్రతికూలతగా మారకముందే ప్రభుత్వం వస్తుస్థితి, సమగ్రమయిన పథకాలను చేపట్టాలని సూచించారు.

బలవంతంగా పని చేయిస్తున్నట్లు ఆరోపణ

మహబూబ్‌నగర్, జూలై 18:

జిల్లా పరిషత్ చైర్మన్, టి. డి. పి. ఎం. ఎల్. ఎ. సిబ్బందిని బలవంతంగా లాక్కెళ్లి పనిచేయిస్తున్నారని అయినా 90 శాతం సమ్మె జయప్రదం అయిందని పంచాయతీరాజ్ మంత్రిత్వ సిబ్బంది యూనియన్ ప్రెసిడెంట్ శ్రీ సి. పురుషోత్తం చెప్పారు.

జిల్లాలో 95 శాతం మంది నూరు వరకు ఎన్. జి. వో.ల సమ్మె జయప్రదం అయితే దానికి విరుద్ధంగా జిల్లా కలెక్టర్ ఎందుకు చెప్పారని ఎన్.జి.ఓ. నాయకులు చెబుతున్నారు. కొల్లాపూర్, గద్వాలలో తమకు మద్దతుగా బంది జరిపినట్లు చేసిన వార్తను శ్రీ నర్సింలు ఖండించారు.

మధ్యవర్తిత్వానికి లేబర్‌పార్టీ ప్రతిపాదన

న్యూఢిల్లీ, జూలై 18:

ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్. జి. ఓ సమ్మెను విరమించి ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావుతో మళ్లీ చర్చలు జరపాలని లేబర్ పార్టీ విజ్ఞప్తి చేసింది.

లేబర్ పార్టీ శనివారం ఇక్కడ ఒక ప్రకటనచేస్తూ ఈ వివాదాని పూనుకుని పూర్వకంగా పరిష్కరించాలని కోరుతూ తాను రాష్ట్ర ప్రభుత్వానికి ప్రభుత్వ ఉద్యోగుల సంఘానికి ఒకే విధమయిన లేఖలు వ్రాసినట్లు తెల్పింది.

ఈ తగాదా పరిష్కారానికి తాను మధ్యవర్తిత్వం వహించగలనని పార్టీ తెలియ జేసింది.

కడపలో 98.5 శాతం సమ్మెలో చేరిక

కడప, జూలై 18:

ఇప్పటివరకటి సమ్మెల్లా కాకుండా ఈసారి సమ్మె కట్టుదిట్టంగా జరిగిందని సమ్మెలో 98.5 శాతం చేరినట్లు జిల్లా ఎన్. జి. ఓ. ప్రెసిడెంట్ శ్రీ వి. ఎస్. శాస్త్రి చెప్పారు.

ప్రభుత్వోద్యోగుల హక్కుల పరిరక్షణకై అర్థిస్తున్న తీసుకురాబడిందని అందుకే సమ్మెలో చాలామంది చేరి విజయవంతం చేశారని ఆయన అన్నారు.

ఇప్పటికైనా మంచిపోయింది లేదని ముఖ్యమంత్రి ఆర్థికస్థితి ఉపసంహరించుకొని సమ్మెపరిష్కారం చేయాలని ఆయన హితబోధ చేశారు.

అత్యవసరీయ పంపుతులు ఏమీ జరగలేదు. (కం)

సమ్మె వమ్ముచేసే ప్రయత్నం మాని పరిష్కరించాలి

హైదరాబాదు జూలై 18:

సమ్మెను వమ్ముచేసే ప్రయత్నం తెలుగుదేశం ప్రభుత్వ విరమించుకొని ప్రభుత్వం, ఉద్యోగుల పరిష్కారానికి ప్రయత్నం చెయ్యాలని, ముఖ్యమంత్రి సమరసవైఖరిని విడిచి ఉద్యోగులతో ఒప్పందం కుదుర్చుకోవాలని కొవవనపల్లి లోని సి. పి. ఐ. నాయకులు శ్రీ పి. నాగేశ్వరరావు (ఎం. ఎల్. సి) విజ్ఞప్తి చేశారు.

ఆత్మకూరులో సమ్మె జయప్రదం

ఆత్మకూరు, జూలై 18:

కర్నూలుజిల్లా ఆత్మకూరులో ఎన్. జి. వో.ల సమ్మె జయప్రదంగా జరిగింది. కాలూకా, డి. ఎఫ్. ఓ., బి. డి. ఓ., మున్సిఫ్‌కోర్టు ఆఫీసులకు ఎన్. జి. వో.లు హాజరుకాలేదు. తాలూకాలో స్థానికంగా పోయిన పనులను కొద్దిరోజు తప్పకుండా సిబ్బందిని రిక్రూట్ చేసుకున్నారు. బి. డి. ఓ. శ్రీ వసంతరావు, గెజిటెడ్ అఫీసర్లు పనికి హాజరయ్యారు. డి. ఎస్. ఓ. ఆఫీసులో ఎవరూ హాజరు కాలేదు. అయినా ప్రభుత్వ కార్యాలయాలు తెరచివుంచారు. (క)

పార్ట్‌టైమ్ లెక్చరర్ల అభ్యర్థన

గిద్వాల, జూలై 18:

1982-83లో పార్ట్‌టైం లెక్చరర్లుగా పనిచేసిన కాంట్రాక్టుకి ఉద్యోగ కల్పించాలని ఆంధ్రప్రదేశ్ పార్ట్‌టైమ్ లెక్చరర్ల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎం. వి. కృష్ణయ్య ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేరుతో కాలయాపన పిరదోళ్లు గుపైన అధికభారం పేరుకుండా ఉపాధి కేంద్రాలో సీనియారిటీ పరిగణించాలని ఆయన కోరారు.

వ్యవసాయ విశ్వవిద్యాలయ సిబ్బంది మద్దతు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు జూలై 18

రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సమ్మెకు మద్దతుగా రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయ నాన్-టీచింగ్ ఉద్యోగుల ఒకరోజు సమ్మె జరుపుతారని ఈ నాన్‌టీచింగ్ ఉద్యోగుల స్టేట్ సెంట్రల్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ దశరథరావు తెలియజేశారు. ఎన్. జి. వో.ల సమ్మె జరిగే సమయంలో ఏదో ఒకరోజు తాము సమ్మెచేస్తామని, సమ్మె తేదీని తర్వాత ప్రకటిస్తామని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

ఎన్. జి. వో.లు వ్యతిరేకిస్తున్న అర్థికనిర్మాణ ఉపసంహరిచి, ఉద్యోగులతో చర్చలు కొనసాగించవలసిందిగా ఆయన ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

కర్నూలు జిల్లా యువజన కాంగ్రెస్ నాయకుని విజ్ఞప్తి

కర్నూలు, జూలై 18:

విరుద్యోగులను ఆదుకునే చర్యలు ఏదో కొద్దిమందికి మాత్రమే ఉద్యోగావకాశాలు కల్పిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ రామారావు యువతను "తరిపోతాను మీదిరి" వాడుకొని మోసపోయారని, ఈ సమ్మెలో పనిచేసే యువకులకు ఎర్మెంటుగా ఉద్యోగం కల్పించాలని కాని మరల ఎన్. జి. ఓ. లు డ్యూటీలో చేరిన తర్వాత ఈ యువకులను నిరుద్యోగులుగా చేయడం భావ్యం కాదని కర్నూలు జిల్లా యువజన కాంగ్రెస్ (ద) నాయకుడు టి రవి ప్రకాష్ ఆందోళన విరమించాలని అన్నారు. కాబట్టి ఉద్యోగులో చెప్పకనేయుందే వారికి ఉపయోగాలు చెప్పాలని అయన ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

ఎన్. జి.వో.ల సమ్మెకు తాను పూర్తిమైన మద్దతు ఇస్తున్నదని, కాని తె. దే నాయకులు ఈ సమ్మె వెనుక కాం (ఐ) హస్తం వున్నదని ఆరోపించడం భావ్యంకాదని ఆయన అన్నారు.

ఎన్. జి.ఓ.ల సమ్మెను కాంగ్రెసు (ఐ) యే కాక, జనతా జి. జి. పి. లు కిదర్ అన్ని ప్రతిపక్షాలు మద్దతు ప్రకటిస్తుండగా ఒక్క కాంగ్రెస్ (ఐ) వారిని మాత్రమే దూషించడం భావ్యంగా లేదని శ్రీ రవిప్రకాష్ చెప్పారు.

టి ఎన్ జి ఓ సంఘం నుండి బహిష్కరణ

హైదరాబాద్ జూలై 18:

కేంద్ర సంఘ నిదానానికి విరుద్ధంగా యూనియన్ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడి ప్రకటన చేసినందుకు తెలంగాణా గ్రామాభివృద్ధి అధికార్ల సంఘ అధ్యక్షులు శ్రీ జి. హనుమంత రెడ్డిని తెలంగాణా ఎన్. జి.ఓ.ల సంఘం ప్రాథమిక సభ్యత్వం నుండి తొలగించింది.

శ్రీ హనుమంత రెడ్డి స్థానంలో ఆ సంఘ సహ అధ్యక్షుడు శ్రీ జలాలుద్దీన్‌ను నియమించినట్లు తెలంగాణా ఎన్ జి ఓ.ల సంఘ అధ్యక్షుడు శ్రీ జి. స్వామినాథన్ అదివారం ప్రకటించారు.

పట్టణగరం ఉద్యోగులకు ప్రసూతి ఔదిదింపు

హైదరాబాద్, జూలై 18:

తెలుగుదేశం పార్టీ తాజా సభ్యురాలు శ్రీమతి కొత్తపల్లి ప్రసూతి ఫలితం గ్రామ పంచాయతీ కార్యాలయానికి పనిచేస్తున్న ఉద్యోగులకు ప్రసూతి సెలవు తర్వాత కూడా ఉద్యోగం కల్పించడం కుదరదని, ఈ సమ్మెలో పనిచేసే యువకులకు ఎర్మెంటుగా ఉద్యోగం కల్పించాలని కాని మరల ఎన్. జి. ఓ. లు డ్యూటీలో చేరిన తర్వాత ఈ యువకులను నిరుద్యోగులుగా చేయడం భావ్యం కాదని కర్నూలు జిల్లా యువజన కాంగ్రెస్ (ద) నాయకుడు టి రవి ప్రకాష్ ఆందోళన విరమించాలని అన్నారు. కాబట్టి ఉద్యోగులో చెప్పకనేయుందే వారికి ఉపయోగాలు చెప్పాలని అయన ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

ఎన్. జి.వో.ల సమ్మెకు తాను పూర్తిమైన మద్దతు ఇస్తున్నదని, కాని తె. దే నాయకులు ఈ సమ్మె వెనుక కాం (ఐ) హస్తం వున్నదని ఆరోపించడం భావ్యంకాదని ఆయన అన్నారు.

ఎన్. జి.ఓ.ల సమ్మెను కాంగ్రెసు (ఐ) యే కాక, జనతా జి. జి. పి. లు కిదర్ అన్ని ప్రతిపక్షాలు మద్దతు ప్రకటిస్తుండగా ఒక్క కాంగ్రెస్ (ఐ) వారిని మాత్రమే దూషించడం భావ్యంగా లేదని శ్రీ రవిప్రకాష్ చెప్పారు.

సర్వేయర్ ఇంటిపై ఎ. సి. బి. దాడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 18:

విశాఖపట్నంలో ఒక తాలూకా సర్వేయర్ ఇంటిపై, అతని బంధువుల ఇళ్లపై అవినీతి నిరోధకశాఖ దాడిచేసి అతనికి లక్షలాది రూపాయల విలువచేసే స్థిరాస్తులు విస్తారంగా వున్నట్లు కనుగొన్నది. అతనిపై అవినీతి నిరోధక చట్టం క్రింద కేసు నమోదుచేసి, అతన్ని సస్పెండ్ చేయవలసిందిగా విశాఖపట్నం జిల్లా కలెక్టరును కోరినట్లు అవినీతి నిరోధక శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

తలనొప్పి
పళ్లనొప్పులు
చెవులనొప్పులు
అనుభవమునివారించును
పేన్‌జోస్
బామ్

పత్రికా వార్తలు

ప్రజాస్వామ్య పార్టీ కె. ఎ. ఎస్. స్వామి ఒక ప్రకటనలో తెలిపారు.

తెలుగుదేశం పార్టీకి చెందిన హుజూరాబాద్ సర్పంచ్ శ్రీ ఎస్. వి. పార్థసారథి రావు సమ్మె చేస్తున్న ఉద్యోగులను వారి ఇళ్ల వద్ద అసభ్య పదజాలంతో తిట్టారని, ఈ కక్షసాధింపు చర్యను గర్హిస్తున్నామని కూడా శ్రీ స్వామి పేర్కొన్నారు.

వైద్యవ్యాధులు

వెర్నవ్యాధులు, ఆస్త్మా, బలహీనత, సీర్ధవైద్యములో నయమవుతుంది. మా ప్రధాన సీర్ధ వైద్యులు Dr. R.V. రాజన్ RMP[Ind] SMP క్రింది కేంద్రాలకు ప్రతి వెలా వస్తున్నారు. తామర, నల్ల మచ్చలు, రంగుమచ్చలు, తెమిరి, చాప పొట్టు మాదిరిగా వుండేది, దగ్గు, ఆస్త్మా రోమ్ము, ఉబ్బసము, బలహీనత, జీవం సుఖం లేనివారు వెంటనే మా వైద్యుని సంప్రదించండి. సంప్రదించే ఫీజు రూ. 10/- లు.

సంప్రదించే వేళలు :
ఉ. 9 నుండి సా. 4 వరకు

ప్రతి నెలా తేదీలు:
18 & 19 హైదరాబాదు—
తాజ్‌మహల్ హోటల్, అబిడ్స్‌రోడ్.
20 వైజాగ్—
హోటల్ టోట్, డాబా గార్డెన్స్.
21 రాజమండ్రి—
శాంతి నివాస్ హోటల్, మెయిన్ రోడ్.
22 భీమవరం—
శంకర్ కేఫ్, తాలూకాఆఫీసు ఎదురుగా
23 విజయవాడ—
మాడల్ కేఫ్, సామరంగం టాకీస్.
24 గుంటూరు—
ఉడిపి శ్రీకృష్ణ భవన్, స్టేషన్ రోడ్.
25 ఒంగోలు —
హోటల్ అభిలాష్, ట్రంక్ రోడ్.
26 నెల్లూరు—
శ్రీకోమలా లాడ్జి, కె. బి. స్ట్రీట్.
27 తిరుపతి—
హోటల్ భీమాస్, రైల్వేస్టేషన్ సమీపం

Karthikeya Vaidyasalai
PALANI-624601 Tamilnadu.

జంట నగరాలలో సినిమాలు

తెలుగు :
ఎమ్ ఎల్ ఏ, ఏడుకొండలు — విజయలక్ష్మి
అగ్నిజ్వాల — మదర్శన-70, అమరావతి-70, శేషమహాల్, శ్రీరమణ-70, రాజ్యలక్ష్మి, ప్రతాప్, రాధిక.
మగమహారాజు-నుభాష్, మీరా డీలక్స్, అంజలి, సత్యం 70, శోభన, శ్రీదేవి, కోనార్క్, జ్యోతి
కురుక్షేత్రం — దేవక్
అలయాకిఖరం — స్వామిటాకీస్
రంగుంపురి — శారద, అప్సర
వేటకాడు — చిత్రాంజలి
పిరివురం మొనగాడు— శ్రీ లక్ష్మీటాకీస్
అడవి సింహాలు— బాలాజీ చిత్రమందిర్
రెండుతెళ్ళసీం — మేనక
కిరాయి రంగడు — జవంత్
శివుడు శివుడు శివుడు — సుధా 35
దుర్గాదేవి — మదర్శన్ 35, అలంకార్.
తప్పుకుర్మం — పాగర్
అమాయకుడు కాదు అసాధ్యుడు — ప్రభాత్ 35, ప్రకాంత్
మాయగాడు — శాంతి.
గూఢచారి నెం. 1— సంగం, పారడైజ్
పులిబెబ్బులి — వెంకటేశ 70
సాగర సంగమం — దేవి,
పండిపోయినపుడు — తారకరామా
బహదూరపు బాటసారి — సంధ్య 35,
ముందిడుగు — సంధ్య 10,
లవకుశ — తిరుమల 70
అల్లూరి సీతారామరాజు— మీరా

హిందీ :
మంగ్రూ — సంతోష్ 70, నటరాజ్, మూవీస్,
చోర్-పోలీస్—రామకృష్ణ 35, మంజు,
అల్కా, అంబా, రాజాడీలక్స్, విమలి, కమల్, న్యూమ్.
పత్తేపిసత్తి — జమ్మూద్
విధాతి — రామ్ థియేటర్.
గీత్ — మనోహర్
కామ్‌చోర్ — సత్యం
సుహాగ్ — ప్యారాడైజ్
షోలె — వెంకటరమణ-70.
చోర్ మా దాయే షోర్ — అశోక్
నాతిన్ — రాయల్ సుధా, డీలక్స్, గోకుల్, ఆనంద్
పేరే హుజూర్ — లత
మాసూమ్ — మినీ పాలెస్
బూన్ ఎసిన — కల్పన
రిస్తా కాగజ్ కా — సవరంగ్, శమ,
దో దిశాయేం — రామకృష్ణ 70.
అవో ప్యార్ కరేం — సమ్మ,
రంగ్ బిరంగి — ఫర్‌హీన్,
మహాన్ — మహేశ్వరి,
అంధా కానూన్ — పరమేశ్వరి
ఆవతార్ — దిల్‌షాద్,
హిమ్మత్‌వాలా — విక్రాంతి,
సులాన్—ఎహింద్ — ఆశా
ఏక్ హీ భూల్ — జియాసినిమా
లవ్ సోరీ — రీగల్
దేశ్ ప్రేమీ — నిర్మల
భయానక్ — ట్రయాంగిల్

ఇంగ్లీషు :
బి బిటెనెస్ టుమర్రర్ — పద్మావతి
సాపెక్‌హర్వెస్ట్ — ప్రభాత్ 70
ది గ్రేట్ డిశ్రేటర్ — సంగీత్ 70
కాన్సెర్ అండ్ వి. డి. — లిబర్టీ.
కానన్‌ది బార్బారిస్ — కిరోర్
ఎక్స్‌కాలిబర్ — శ్రీనివాస్
టెట్ అడ్ టిప్ ఫ్రీ — సైరంగ్
హెర్ డీగోస్ బనావస్ — టవాలి

మలయాళం;
కామర్మాతులు — ప్లాజా

ఫీక్రెట్ అవ్ వైఫ్ — లైట్‌హౌస్
"10" — సహీద్

ఉదయం సినిమాలు

తెలుగు :
వేంజరంలో పసిపాప — శాంతి
శుక్రదశ — శ్రీనివాస 35
అగ్గిరాముడు — మదర్శన 35
భార్యాభిద్దలు — కోనార్క్ 70
వయసు పిలిచింది — సెలెక్ట్
బియ్యాలవారి కయ్యాలు — కల్పన
పంచారం — శ్రీలక్ష్మి టాకీస్
దేవదాసు — కిష్ మహాల్
పాతాళభైరవి — అమరావతి
జై వంత్ షీ మాత — మధా డీలక్స్
జగన్ జెట్టీలు — రాజేశ్వర్
పహ్నవరి చ్చేద అపూర్వ దింతామణి — గోకుల్
ప్రేమ పిచ్చోళ్లు — జవంత్
మగమహారాజు — విక్రాంతి
అగ్గిపిడుగు — జవక్
కిరాయి రంగడు — సంగం
తిరుమల 70.
బహదూరపు బాటసారి — అలంకార్
అమరశిల్ప జక్కన్న — సంధ్య-70
అమాయకుడు కాదు అసాధ్యుడు — దివి 70
గూఢచారి నెం. 1 — అశ వెంకటరమణ
ప్రేమనగర్ — వెంకటేశ
డార్లింగ్ డార్లింగ్ — సంధ్య-35
అగ్నిజ్వాల — పారడైజ్
ఇంట్లోరామయ్య వీధిలో కృష్ణయ్య — స్వామి
ఉప్పెన — మీరా
తాంగిణి — మదా 35

హిందీ :
ఆంఖే — పద్మావతి
ప్యాసాసావన్ — ఆనంద్
జరి తిహీన్ — లిబర్టీ
నెక్ పర్వీన్ — రాజాడీలక్స్
దిల్‌దార్ — మీరాడీలక్స్
డిస్కో డ్యాన్సర్ — సలరాజ్
చెహరా పే చెహరా — ప్రభాత్ 35
రిస్తా కాగజ్ కా — సంగీత్
లూట్ మార్ — జమ్మూద్
ఆవో ప్యార్ కరే — ప్రభాత్-70
రంగ్ బిరంగి — ప్రకాంత్
హత్ కి సఫాయి — ఫర్‌హీన్
సున్ మేరీ లైలా — దిలీషాద్
విజేత — స్వప్న
డిస్కో డాన్సర్ — పరమేశ్వరి
పమక్ హలాలి — మహేశ్వరి II
దిహవన్ — పవరంగ్

ఇంగ్లీషు :
ది లాంగ్ రైడర్స్ — సంగీత్ 70 (1-45)
ది పానిషర్ ఎడ్వెంచర్స్ — ప్రభాత్ 70(1-45)

మలయాళం :
కామర్మాతులు — కిరోర్
కంబ బలయం — అశోక్

సభలు-సమావేశాలు

సవ్యకళాధారతి (హనుమాన్ నగర్) ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమం. రవీంద్ర భారతిలో సాయంత్రం 6 గంటలకు.

ఆంధ్రచిత్ర వారపత్రిక
29-7-83 సంచిక

నటి మాధవి

కథలు :
★ కుంటికాలు
★ దొంగలు
★ ఓ సీత కథ
★ విముక్తి

సీరియల్స్ :
★ తిరుచరణాలు
★ మానస మురళి
★ జీవన్ మృతులు
★ మూగ ముత్యాలు (ప్రారంభం)
రచన : యలమంచిలి శూన్యలక్ష్మి

వ్యాసాలు, శీర్షికలు :
న్యూఢిల్లీ లేఖ, వ్యక్తిగతం, ఇ 'వేమన' పద్యాలు, ధర్మపథం, కొత్త గొంతులు, సినిమా, డాక్టరు సలహాలు మొ॥

పై వారమే ప్రారంభం !
జీవనమురళి (సీరియల్)
రచన : శ్రీ కొండముది శ్రీరామచంద్రమూర్తి

Printed and published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29, Editor: S. Radha Krishna, Phones: 36992, 35867.

కాంప్లెక్స్ ఎరువుల కానుగలలో మరింత పొదుపు
వేయాలంటే గ్రోమోర్ 28-28-0 ఎరువునే ఎన్నుకోవాలి

ఎరువుల ధరలు వాటిలోగల సత్తువని, ముఖ్యంగా నత్రజని మరియు ఫాస్ఫేటునుబట్టి వుంటాయి—అందుకని, చౌక ఎరువులు ఎన్నుకొంటే ఎక్కువ బస్తాలు వాడవలసి వుంటుంది. ఎక్కువ సత్తువగల గ్రోమోర్ 28-28-0 ఎరువు వాడితే తక్కువ బస్తాలు చాలు. దీనివలన ఎరువుకయ్యే ఖర్చులోనే కాక, రవాణా, నిల్వ, కూలి ఖర్చులలో చాలా ఆదా వుంటుంది.

• ఇతర చౌక ఎరువులతో పోల్చిచూస్తే, గ్రోమోర్ 28-28-0 ప్రతి బస్తాలోను అతి విలువైన అత్యవసరమైన నత్రజని, ఫాస్ఫేటు సమపాళ్ళలోను మరియు అత్యధికంగాను వున్నాయి.
• పొటాషును అవసరమని నిర్ధారణగా తెలిసినపుడు మాత్రమే వాడాలి. గ్రోమోర్ 28-28-0 వాడితే అనవసరంగా పొటాషు మీద డబ్బు వృధా చేయడం వుండదు.
• గ్రోమోర్ 28-28-0లోని ఫాస్ఫేటు పూర్తిగా నీటిలో కరిగేది కాబట్టి మొక్కలకు సులువుగా అందుతుంది.
• గ్రోమోర్ 28-28-0లో అత్యధిక పాళ్ళలో వున్న నాణ్యమైన ఫాస్ఫేటు

మొక్కలకు తొలిదశలో చాలా అవసరమైన ఆదిబలాన్ని చేకూర్చి నీటఎద్దడిని తట్టుకొనే శక్తిని పెంపొందిస్తుంది
• గ్రోమోర్ 28-28-0లోని మొత్తం నత్రజని పైరుకు పూర్తిగా అమోనియా రూపంలో లభిస్తుంది కనుక వృధా కాకుండా వినియోగపడుతుంది.
• గ్రోమోర్ 28-28-0 నాణ్యతలో సాటిలేనిది.

FDS CFL 107 83

మీ పొలానికి తప్పనిసరిగా వాడవలసిన ఎరువు గ్రోమోర్ 28-28-0

విచ్ఛిన్నకరశక్తులపై స్వాతంత్ర్యయోధుల ఉద్యమం

హైదరాబాద్, జూలై 18

దేశంలోని వివిధ ప్రాంతాల్లో తలెత్తిన విచ్ఛిన్నకర శక్తులను అంతమొందించి దానికి దేశభక్తులంతా పూనికతో వహించవలసిన సమయం ఆసన్నమైందని గాంధీ భవన్‌లో జరిగిన స్వాతంత్ర్య యోధుల సంఘం సమావేశం పిలుపిచ్చింది. ఈ సమావేశానికి శ్రీ టి. హయగ్రీవాచారి అధ్యక్షత వహించారు.

ఒకప్పుడు ద్రవిడస్థాన్ నినాదం వినిపించింది. ఇప్పుడు ఖలిస్తాన్ అంటున్నారు, దేశసమగ్రతను గౌరవాన్ని రక్షించడానికి ఎప్పుడు రంగంలో ముందు నిలిచిన పిక్కలిలో ఒక వర్గం ఈ ఖలిస్తాన్ వివాదంతో తప్పుదారిన పడటం విచారకరమని ఈ సమావేశం అభిప్రాయపడింది. దేశంలోని ప్రతి ప్రాంతం వారూ తమ ప్రాంతం శ్రేయస్సు దేశ శ్రేయస్సు వేరుకాదనే నినాదం గుర్తించాలని ఈ సమావేశం విజ్ఞప్తి చేసింది. ఈ విషయం తెలియజెప్పడానికి కొంతకాలం ఉద్యమం చేపట్టాలని, దేశ సమైక్యతను సమగ్రతను కోరు తూ కవిసమ్మేళనం లక్ష సంతకాలు రక్తంతో సేకరించాలని ఈ సమావేశం నిర్ణయించింది. యువజనులే కార్యక్రమంలో పాల్గొనేటానికి ముందుకు రావాలని విజ్ఞప్తి చేసింది.

ఈ కార్యక్రమాన్ని అమలు చేయడానికి ప్రముఖులు కొప్పరం లక్ష్మీనారాయణ (కవిసమ్రాట్) డా. పి. తిరుమలరావు, యం. శేషరావు, కోదాటి నారాయణరావులతో ఒక ఉపసంఘం ఏర్పాటయింది.

హరిజన యువతి మానభంగం

సూర్యాపేట, జూలై 18

ఈ నెల 13 తేది రాత్రి మొదటి ఆట సినిమా ఐదిలిన తర్వాత రాత్రి 9.30 గంటలకు దోసపాడు గ్రామానికి చెందిన వల్లపాలి మంగమ్మ అనే ఇరవై ఏళ్ళ హరిజన యువతిని సూర్యాపేటకు చెందిన నలుగురు వ్యక్తులు పులా రెడ్డి చెర్యులోగల పమాదుల వద్దకు తీసుకు పోయి మానభంగం చేసినట్లు తెలిసింది.

తాను రాత్రి మొదటి సినిమా చూచి హాలు నుండి బయట రాగానే వల్లీరు, దాండ్, అజీఫ్, కాసుల మైసయ్య అను నలుగురు కలిసి బలవంతంగా చెట్లోకి లాక్కొని పోయి తనను మానభంగం చేసినట్లు మంగమ్మ తెలిసింది. వల్లీర్, అజీఫ్, దాండ్‌లు పరారు అయ్యారు. కాసుల మైసయ్యను పోలీసులు అరెస్టు చేశారు. మిగతా ముగ్గురి కోసం గాలిస్తున్నారు. సూర్యాపేట టౌన్ సబ్ ఇన్‌స్పెక్టర్ కేసు పెట్టి మైసయ్యను కోర్టుకు ఎంపారు. సూర్యాపేట సర్కిల్ ఇన్‌స్పెక్టరు దర్యాప్తు చేస్తున్నారు. డి. ఎస్. పి. శ్రీ శ్రీనివాసరావు స్వయంగా యీ విషయంపై మంగమ్మను విచారించి దర్యాప్తు జరుపుచున్నారు.

వెన్నెల వెలుగు ఆవిష్కరణ

ధర్మవరం జూలై 18:

ప్రాచీన కళా భారతి సాహిత్యసంస్థలో ప్రముఖ రచయిత శ్రీ లక్కరాజు సావుల్లి చంద్రశేఖరం రచించిన "వెన్నెల వెలుగు" కవితా సంపుటిని సంస్థ కార్యదర్శి శ్రీ ఎల్ వణింద్రనాథ్ ఆవిష్కరించారు.

ఈ కవితాసంపుటిని తమ వంశ గౌరవాధ్యక్షులకి శ్రీ ఏ.ఎస్. ఆర్. పాయదుకు అంకితం ఇచ్చారు

అనంతరం శ్రీ సత్యనారాయణరావు సాహిత్యం గూర్చి ప్రసంగించారు. శ్రీమతి నాగమణీదేవి వందన సమర్పణ చేశారు

శ్రీ శ్రీ ని రాబందుల నుండి రక్షించండి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విశాఖపట్నం జూలై 18: శ్రీశ్రీ మరణాడంటేమరాడు అంటూ కొందరు రాబందులు శ్రీశ్రీ అభిమానులు కరకరలాడుతూ దోపిడీకోసం తయారు అవుతున్నారు. మహాకవి పేరున అమాయక ప్రజలని దోపిడీచేయడం మాని శ్రీశ్రీ పేరు చిరస్థాయి చేయడానికాని శ్రీశ్రీకుటుంబానికి సహాయపడడానికాని వారు పూనుకోవాలని అభ్యుదయ యువ రచయిత సాహిత్య విమర్శకుడులంగ శ్రీ "అనంతం" కోరారు. శ్రీ "అనంతం" ఈ క్రింది ప్రకటన చేశారు.

శ్రీశ్రీ పేర్న సంఘాలు పేస్తామని పోటీలు నంపుతారునికవితల పోటీలని, మెమెంటోలని అవార్డులని రకరకాల పేరల మహాకవి శ్రీశ్రీ జనిపాయాక అతని పేరు మీద డబ్బు చేసుకుంటున్నారు చెబుతూ పేరు చెప్పి కాయ లమ్ముతుంటున్నారు. శ్రీశ్రీ ప్రజాకవి అన్నమంగతి ప్రక్కకిపెట్టి మనావాడంటే మనావాడంటూ రాబందుల్లా పీక్కుతింటున్నారు. మహాకవి రచనలుకొన్ని దిద్దేసి, కొన్నితీసేసి "వో" వంటం"వో పున కంప్రచురిస్తే, మళ్లీ "సమగ్ర" శ్రీశ్రీ స్మారక పురస్కారములు పదవ కవితలపోటీ,పంట్రీ ఫీజు పది రూపాయలు పంపండి అంటూ విన్యాసం, చేస్తుంది.

మహాకవి పేరుతో అమాయక ప్రజలని దోపిడీ చేయడం మానాలి. శ్రీశ్రీ అభిమానులు ఈ దళారీల నుండి తప్పించుకొని ఏమైనా శ్రీశ్రీ కుటుంబానికి పంపించ దల్చుకుంటే, 1, పెంట్ బ్యాంక్‌రోడ్డు, మదరాసు – 28 కి డైరెక్టుగా శ్రీశ్రీ కుటుంబానికి పంపించవచ్చు.

శ్రీశ్రీ పుట్టిన విజాలలో శ్రీశ్రీ ఇల్లు వాడిన వస్తువులూ, వున్నకాలలో శ్రీశ్రీ మ్యూజియం, శ్రీశ్రీ విగ్రహం శ్రీశ్రీ తపాలిల్ల వచ్చేలా ప్రభుత్వం, కార్పొరేషన్ చేయాలేలా ప్రజలంతా కృషి చేయాలి.

శ్రీ కె. వి. రమణారెడ్డి 1970 తర్వాతి శ్రీశ్రీ రచనలు సేకరించి సంపుటాలుగా వేసి ఆ డబ్బు శ్రీశ్రీ కుటుంబానికి చెందేలా చేయడానికి బాధ్యత తీసుకోవాలి.

వివాహ వేదిక

(ప్రకటనదారులకు మంచి అవకాశం)

రోజురోజుకు సాంఘికవ్యవస్థ, వివాహ తీరుతెన్నులు మారుతున్నవి, మారుతున్న ధోరణుల కనుగుణంగా వివాహ సంబంధాల గూర్చి తగు సమాచారము సేకరించుటలో క్లిష్టత, త్రిప్పటి, వ్యయం అధికమవుతున్నది.

వధూవరులకొరకు సమాచారము పత్రికద్వారా అందజేసుకోవడం వల్ల కొంత ఈ సమస్యకు పరిష్కారము కాగలదు. ఈ దృష్టితోనే ఆంధ్రపత్రిక (దినపత్రిక)లో వధూవరులను గూర్చిన ఒక ప్రకటనల వేదికను ప్రచురిస్తున్నాము. మామూలుగా అయ్యే ఛార్జీలపై 50% రాయితీతో అందే మామూలు సంగ్రహ ప్రకటనలకు లైనుకు రూ 6 లు చార్జీకి బదులు ఈ ప్రత్యేక కాలంలో లైనుకు రు 3–00 వంతున చార్జీ వుంటుంది. (లైనులో సుమారు 15–16 అక్షరములు ఇమడగలవు) నాలుగు లైన్లకు తక్కువలేకుండా ప్రకటన వుండాలి.

మీ ప్రకటన విషయము, చార్జీలను మనిఆర్డరు/డ్రాఫ్ట్ ద్వారా జతపరచి (బాక్సునెంబరు కోరేవారు అదనంగా రూ 5 చెల్లించాలి) ఈ క్రింది ఆఫీసులకు పంపవచ్చును.

ఆంధ్రపత్రిక
గాంధీనగరం, విజయవాడ-3
లేదా
బుషిర్‌బాగ్, హైదరాబాద్-29కు
పంపవచ్చును.

చిత్రజగత్



తూర్పు గోదావరిలో 80 శాతం సమ్మె

కాకినాడ, జూలై 18: తూర్పు గోదావరి జిల్లాలో 75 నుండి 80 శాతం వరకు రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నట్లు అధికార లెక్కల ప్రకారం తెలియగా ఉద్యోగుల ప్రతినిధులు ఈ సంఖ్య 98 నుండి 99 శాతంగా పేర్కొనుచున్నారు.

జిల్లా కేంద్రానికి రాత్రి 8 గంటల వరకు అందిన సమాచారం ప్రకారం ఎన్. జి. వో. లు 3605 మందికి 2637 మంది, నాన్ గెజిటెడ్ ఉద్యోగులు 1800 మందికి 1200 మంది, డ్రయివర్లు 118 మందికి 72 మంది పాల్గొన్నట్లు తెలుస్తున్నది.

కాకినాడ పురపాలకసంఘంలో 331 మందికి 86 మంది, పిఠాపురం పురపాలక సంఘంలో ఒక్కరు తప్ప అందరూ తమ విధులకు హాజరైరి. నగరంలో నీటి సరఫరా, పారిశుద్ధ్యం, విద్యుచ్ఛక్తి, పాల సరఫరా యథావిధిగా కొనసాగుతున్నవి.

ఇంతవరకు 120 మందిని కొత్తగా ఉద్యోగంలోకి తీసుకొనటం జరిగిందని, జిల్లా కలెక్టరు ఈ ప్రతినిధికి వెల్లడిస్తూ మిగిలిన శాఖలలో కూడా అత్యవసర సిబ్బందిని రిక్రూట్ చేసుకొనవలసిందిగా ఆదేశాలు ఇవ్వడం అయిందని వెల్లడించారు.

నిత్యావసర వస్తువుల కార్పొరేషన్ ఉద్యోగులు సమ్మెలో పాల్గొనలేదని గ్రామస్థాయిలో నిత్యావసర వస్తువుల పంపిణీ నిర్వాహణ చేయడమయినదని కలెక్టరు శ్రీ డి. కె. వన్నార్ వెల్లడించారు.

తెలుగుదేశం కార్యకర్తలు ఉద్యోగుల సమ్మెకు నిరసనగా జిల్లా కలెక్టరు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన శిబిరాన్ని శాసనసభ్యుడు శ్రీ ముత్తా గోపాలకృష్ణ, తాలూకా ఆఫీసు వద్ద ఏర్పాటు చేసిన శిబిరాన్ని మండల శాసనసభ్యుడు శ్రీ చిక్కాల రామచంద్రరావులు ప్రారంభించారు.

జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని పరిస్థితి ప్రశాంతంగా ఉందని జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఎం. లక్ష్మీనారాయణ ఈ ప్రతినిధికి తెలిపారు. (క)

పశ్చిమ గోదావరిలో నూరుశాతం విజయం

ఏలూరు, జూలై 18: పశ్చిమ గోదావరి జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగులు సమ్మె మానికి చూరు పాల్గొని విజయవంతమయినట్లు జిల్లా ఎన్. జి. వో. ల సంఘం నాయకులు శ్రీయుతులు వై. సుబ్బారావు, జి. పుల్లచంద్రరావు, బి. పాల్, జగన్నాథరావు నిన్న రాత్రి ఇక్కడ ప్రకటించారు.

జిల్లాలో మొత్తం 17735 మంది ఎన్. జి. వో. లు ఉండగా ఏలూరులో 3760 మంది ఉన్నారు. నరసాపురం 20 మంది వరకు ఏలూరులో సమ్మెలో పాల్గొనలేదు అలాగే నర్సాపురం, తణుకు పాలకొల్లు, భీమవరం తాడేపల్లిగూడెం,కొయ్యలగూడెం, జంగారెడ్డిగూడెం, కొవ్వూరు, నిడదవోలు, పోలవరం తదితర ప్రాంతాలలో నూరు శాతం సమ్మె విజయవంతం అయినట్లు వార్త లందాయి అన్నారు. తెలుగుదేశం ఎం. ఎల్. ఏ. గారు పత్తిపాటి వెంకటరాయుడు పెదపాడు మండలంలో ఉద్యోగులందరూ సమ్మెలో పాల్గొన్నారన్నారు. ఇదేగాక ఈ జిల్లాలో పరుపరి 98 శాతం ఉద్యోగులు సమ్మెలోకి పాల్గొన్నట్లుగా అధికారవర్గాల వల్ల తెలిసింది. సమ్మె ప్రశాంతంగా పూర్తిగా జరిగినట్లు వారు చెప్పారు. కాగా జిల్లాలో ఉద్యోగుల సమ్మె పాక్షికంగా జరిగిందని జిల్లా తెలుగుదేశం అధ్యక్షుడు శ్రీ కోడూరి తాయారాచంద్రరావు అన్నారు.

నిరుద్యోగులు తమ జిల్లా కలెక్టరుకు వెంటనే కలుసుకోవలసిందని రేడియోలో ప్రకటన విన్న సుమారు 500 మంది నిరుద్యోగులు జిల్లాలోని పలుమూలల నుంచి నేటి ఉదయం వచ్చి జిల్లా కలెక్టరును కలుసుకోగా తాత్కాలికంగా ఉద్యోగాలు ఇవ్వలేమని తమకు ఎలాంటి ఆదేశాలు రాలేదని కలెక్టరు తెలియజేశారు. నిరుద్యోగులు నిరాశతో, ఆగ్రహావేశాలు చెంది ప్రభుత్వపు అబద్ధపు రేడియో ప్రకటనను ఖండిస్తూ నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నదని హెచ్చరిస్తూ వెళ్లిపోయారు.

జిల్లాలో ఒక వర్గానికి చెందిన సుమారు 225 మంది డ్రయివర్లు శ్రీ టి. సత్యనారాయణ నాయకత్వంలో నేటి మధ్యాహ్నం మంచి విధులకు హాజరవుతున్నట్లు ప్రకటించారు. కాగా 250 మంది వెటర్నరీ కాంపౌండర్లు సమ్మెలో చేరినట్లు శ్రీ వి. సుబ్బారావు తెలిపారు.

ఉద్యోగుల సమ్మె సోమవారం కూడా ఇలాగ జరిగితే కొత్తవారిని ఉద్యోగాలలో నియమించి సమ్మెలో పాల్గొనేటట్లు చేయగలమని తెలుగుదేశం ఎం.ఎల్.ఏ. శ్రీ పి. సుబ్బారావు, జిల్లా పంచాయతీ అధ్యక్షుడు శ్రీ పి.వి. సుబ్బారావు, జిల్లా తెలుగుదేశం అధ్యక్షుడు శ్రీ కోడూరి తాయారాచంద్రరావు తెలిపారు.

ఎన్. జి. ఓ.ల సమ్మె : సుంకర విమర్శ

బందరు, జూలై 18: ప్రభుత్వ ఉద్యోగులు ఆర్థిక వసరులకు ఈ సమ్మె చేస్తున్నట్లుగా కనిపించటంలేదు. కేవలం ప్రభుత్వ అధికారాలను పవాల్ చేసేందుకు మాత్రమే ఈ సమ్మెతలు పెట్టినట్లు అగుపిస్తున్నదని కృష్ణాజిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ సుంకర సత్యనారాయణ నిన్న ఇక్కడ విలేకరులవద్ద వేదనలో అంటించారు.

ప్రజాస్వామ్యంలో ప్రజలచట్ల ప్రభుత్వం నిర్వర్తించాల్సిన ప్రాథమిక బాధ్యతలు కొన్ని ఉన్నాయి. పేదల నుండి వివిధ రకాలుగా పన్నులు చేసిన పన్నులు సమాజ పంపకాలనికి, బలహీన వర్గాల అభివృద్ధికి ఖర్చుచేయాల్సి ఉండగా కేవలం ఉద్యోగులను వంత్రిప్తి పరిచేదుకు ప్రజలను నిర్లక్ష్యం చేసి ఉద్యోగుల కోర్కెలకు లొంగటానికి తెలుగుప్రజానీకం అంగీకరించదన్నారు.

ఏది ఏదైనా ఇప్పటికైనా ప్రభుత్వ ఉద్యోగులు విశాల దృక్పథంతో సమ్మెను విరమించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సమ్మెయే వారి లక్ష్యంగా ఎన్నుకుంటే ప్రభుత్వం దృఢమైఖరి అవలంభించాలని,చిటికే మాటికే సమ్మెలు పెట్టేలాగా ఉద్యోగుల పైఖరి అక్రమవిధానానికి శ్రీ ఎన్. టి. రామారావు ప్రభుత్వం తగిన పరిష్కారం కనుగొనగలదని తాను ఆశిస్తున్నానని అన్నారు.

తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ప్రజలు ఎంతో జాగ్రత్తగా ప్రవర్తించి ఎలాంటి అవాంఛనీయాలు జరగకుండా వాలంటీర్లతో కనిపెట్టి అధికారులకు పోలీసు బాగోలేవారికి పూర్తిరక్షణ పంకల్పించి ప్రభుత్వానికి కొండంత అండగా నిలబడాలని కూడా ఆయన కోరారు. (సి)

ఆత్మాభిమానం కోసం సమ్మె

రేపల్లె, జూలై 18: రేపల్లె, పల్లపట్ల తాలూకాల ఎన్. జి. ఓ. లకు ఉద్దేశించి జిల్లా జేసీస్ సభ్యుల ప్రసంగించారు. శ్రీ సాంబిరెడ్డి మాట్లాడుతూ, ఎన్. జి. ఓ.లు మొట్టమొదటి సారిగా ఆర్థిక కోరికలు లేని ఆత్మాభిమాన రక్షణకు నిరవధిక సమ్మెకు పిలుపు నిచ్చారని, తెలుగుదేశం పార్టీ వారు ప్రభుత్వ ఉద్యోగుల సమ్మె కారణముగా వక్రముగా చిత్రించి ఎన్. జి. ఓ. ల కోరిక వలన ప్రభుత్వ భజనాకు భారము అధికమగునని ప్రచార మొనరించుచున్నారు. వీరి ప్రజలకు తాము చేయతలపెట్టిన పనులకు ఉద్యోగులు పాడుకోలుపుచున్నారని చెప్పుచున్నారు. వీరలకు మేలు జరుపుటకు ఉద్యోగులు ముందుందురు. వీరలను మాటలతో వంచించని, ప్రభుత్వము ఉద్యోగుల ఆత్మాభిమానాన్ని పరించ తల పెట్టిన అర్థిమెయిదు ఉపసంహరించినతగాదాయే లేదని, కాన ఎన్. జి. ఓ.లందరు సమ్మెలో పాల్గొని జయప్రదమొనరించవలెనని కోరారు. (సి)

విశాఖ ఉక్కు ఫాక్టరీ మొదటి దశ పని

విశాఖపట్నం, జూలై 18:

విశాఖపట్నం ఉక్కు కర్మాగారం 1986 ఫిబ్రవరి నాటికి మొదటి దశ పని పూర్తి అయి ప్రదర్శనాత్మకముగా ఉక్కును ఉత్పత్తి చేయటానికి అయ్యింది చేసే సమిష్టం అవ్వనిరంగాల్లో ఎనుకలు కోరుగా సాగుతున్నాయి. సుమారు 4,50,000 క్యూ.మి లకాంక్రీట్ పునాదులలో నిండడం అయింది 75 శాతం సివిల్ ఇంజనీరింగ్ పనులు 65 శాతం ఇన్సాలేషన్ పనులు ప్రారంభమయ్యాయి. ఇందులో 10 వేల ఉన్నల ఇన్సాలేషన్ పూర్తి అయ్యాయి.

50 శాతం పరికరాలను దిగుమతి కోసం ఆర్డర్లు ఇచ్చారు. అవి కూడా ఇప్పుడిప్పుడే రిపోర్టు నుండి, దేశంలోని ఇతర ప్రాంతాలనుండి దిగుమతి అవుతున్నాయి. 5 శాతం రిపోర్టు పనికూడా పూర్తి అయ్యింది. కోక్‌ఓవెన్స్ నిర్మాణానికి ఇటిక పని చురుకుగా సాగుతోంది. ఇవి 7 మీటర్ల పొడవున నిర్మించబడుతున్నాయి. దేశంలో కెల్లా ఇంత పొడుగుపాటివి ఇక్కడ నిర్మించబడుతున్నాయి.

నిర్మాణానికి అత్యంతాధునికమైన విధానం నడుస్తున్నది కూడా పిన్నించి పని కూడా ముందుకు సాగుతోంది.

సమ్మెకు న్యాయవాదుల మద్దతు

గుంటూరు, జూలై 18: నిన్నటినుండి ప్రభుత్వోద్యోగులు ప్రారంభించిన నిరవధిక సమ్మెకు గుంటూరులోని 35 మంది న్యాయవాదులు ఒక ప్రకటనలో మద్దతు తెలిపారు. మద్దతు తెలిపిన వారిలో గుంటూరు బార్ అసోసియేషన్ కార్యదర్శులు శ్రీ టి. వేణుగోపాలరావు, శ్రీ జె. నరసింహారావు కూడా ఉన్నారు.

ప్రభుత్వోద్యోగుల పట్ల నిజంధలను తారుమారు చేసే నిరంకుశ అర్థిమెట్టు ఎత్తివేసి, ఉద్యోగుల న్యాయమైన కోర్కెలను ఆమోదించడం ద్వారా సమ్మె విరమణకు తోడ్పడాలని వారు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

విద్యార్థుల మద్దతు

ఉద్యోగుల సమ్మెకు మద్దతుగా వివిధ విద్యార్థి సంఘాలు యిచ్చిన పిలుపునందుకొని నేడు పట్టణంలోని పాఠశాలలు, కొన్ని కళాశాలల విద్యార్థులు తరగతులలను బహిష్కరించారు. డి. ఎస్.పి, ఆర్. ఎస్. యు, పి. డి. ఎస్. యు. లు ఈ బహిష్కరణకు పిలుపిచ్చాయి. (ఎ)

రాజమండ్రిలో తెలుగుదేశం ప్రచారం

రాజమండ్రి, జూలై 18: ఎన్. జి. ఓ. ల సమ్మెకు వ్యతిరేకంగా ప్రచారం చేయడానికి రాజమండ్రి పట్టణంలోని తెలుగుదేశం కార్యకర్తలు సంసిద్ధంగా ఉన్నారు.

క్యాసెట్‌లు, సినిమా స్లయిడులు, వాల్ పోస్టరులు అన్నీ వచ్చాయి. ఈ విషయం స్థానిక శాసన సభ్యుడు శ్రీ జి. బుచ్చయ్య చౌదరి చెప్పారు. సమ్మె న్యాయబద్ధమైనదన్నారు. సమ్మె ప్రారంభమైతే తెలుగుదేశం యువత, నిరుద్యోగులయిన యువకులు ముందుకు వచ్చి పరిస్థితిని ఎదుర్కొనాలని ఆయన కోరారు.

రాజమండ్రిలోని 300 మంది నాలుగవ శ్రేణి సిబ్బంది సమ్మెలో పాల్గొనడం లేదన్నారు. (క)

తూర్పు గోదావరి ఉద్యోగుల ధర్నా

కాకినాడ, జూలై 18: తమ కోర్కెలకు మద్దతుగా కలెక్టరు కార్యాలయం వెనుక ఎన్. జి. ఓ. లు మెరుపు ధర్నా జరిపారు.

జిల్లాలోని అన్ని తాలూకా కేంద్రాలలోను సిబ్బంది ధర్నా జరిపారని తూర్పు గోదావరి జిల్లా సంయుక్త కార్యాలయం పూల కార్యదర్శి శ్రీ ఏ. రంగారావు చెప్పారు.

రేపల్లె బంద్

రేపల్లె, జూలై 18: రేపల్లె—పల్లపట్ల తాలూకాల తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఎం. ఎల్. ఏ. డాక్టరు యడ్ల వెంకటరావు, మోపిదేవి నాగభూషణముల నాయకత్వాన 13 సాయంత్రం పూరోగింపు జరిపి వైద్యశాల విగ్రహము వద్ద డాక్టరు కొడాలి సాంబశివరావు అధ్యక్షతన బహిరంగ సభను జరిపారు. శ్రీయుతులు వేమూరిపల్లి సుబ్బారావు, జిల్లా పంచాయతీ రావు, యువప్రతినిధి మురళి,ప్రభుత్వ ఆర్థిక పరిస్థితికి ఎన్. జి. ఓ. ల కోరికలు భారమగునన్నారు. రేపల్లె ఎం. ఎల్. ఏ. డాక్టరు యడ్ల వెంకటరావు ప్రభుత్వోద్యోగుల అవినీతి లంచగొండితనమును విమర్శించారు. ఎం. ఎల్. ఏ. శ్రీ మోపిదేవి నాగభూషణం తెలుగు దేశ ప్రభుత్వాన్ని కొనియాడారు. తెనాలి ఎం. ఎల్. ఏ. శ్రీ ఆన్నాబత్తుని సత్యనారాయణ సమ్మెను సమ్ముచేయు పలెనని పిలుపు నిచ్చారు. పార్టీ వారి మద్దతుతో 14 న రేపల్లె బంద్‌కు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నిర్వహించారు. (క)

ఎన్.జి.ఓ.ల సమ్మెకు ఎల్.ఐ.సి. ఉద్యోగుల సమాఖ్య మద్దతు

న్యూఢిల్లీ, జూలై 18: ఆంధ్రప్రదేశ్‌లో సమ్మె జరుపుతున్న ఎన్.జి.వో.లకు అఖిల భారత జీవిత బీమా సంస్థ ఉద్యోగుల సమాఖ్య నేడొక ప్రకటనలో పూర్తి మద్దతు తెలిపింది.

దేశంలోని అన్ని క్రెడ్‌యూనియన్లు ఈ ఎన్.జి.వో.ల సమ్మెకు మద్దతు ప్రకటించడం అవసరమని ఈ సమాఖ్య విజ్ఞప్తి చేసింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సామరస్య వైఖరితో ఉద్యోగులు, కార్మికులతో ఒప్పందానికి రావాలని ఈ సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎమ్. జెనర్జీ కోరారు.

కొత్తపార్టీనియమావళి రచనకు సంఘం: పవార్ వెల్లడి

బొంబాయి, జూలై 18:

కాంగ్రెస్(ఎస్), డెమోక్రాటిక్ పార్టీ, రాష్ట్రీయ కాంగ్రెస్‌ల విలీనం వల్ల ఏర్పడే కొత్త పార్టీ నియంధనావళిని రచించడానికి ఒక సంఘం ఏర్పడింది.

కాంగ్రెస్ (ఎస్) అధ్యక్షుడు శ్రీ శరద్ పవార్ ఈ విషయాన్ని తెలియజేశారు. డి.ఎస్.పి. నాయకుడు శ్రీ కె.మురారిరెడ్డి ఈ సంఘానికి అధ్యక్షుడు. సంఘం కొత్త పార్టీ నియంధనావళిని ఖరారు చేశాక మూడు పార్టీలు లాంచనంగా విలీనం అవుతాయని శ్రీ పవార్ తెల్పారు.

ఈ పార్టీలను విలీనం చేసే ప్రతిపాదన వాయిదా పడినట్లు వస్తున్నవార్తను శ్రీ పవార్ ఖండించారు. సంఘం కొత్త నియంధనావళిని రూపొందించడానికి మూడు నెలలు పడుతుందని ఆయన చెప్పారు.

కామకలాపాలు: అమెరికన్ కాంగ్రెస్ సభ్యులకు మందలింపు

వాషింగ్టన్, జూలై 18

కాంగ్రెసు సభ్యులు ఇద్దరు అనుచిత లైంగిక సంబంధాలు పెట్టుకున్నందుకు వారిని మందలించాలని ఉన్న సంఘం సిఫారసు చేసింది. ప్రతినిధుల సభ సభ్యుడు శ్రీ డేవిడ్ ఆర్ నెస్ (ఆ) ఒక స్త్రీతోను, మరో సభ్యుడు శ్రీ గ్యారీ స్టుడ్స్ (డె) ఒక యువకునితోను కామకేళి సాగించారని తెలిసి దీ ఇద్దరూ ఈ వ్యవహారాలు నిజమేనని అంగీకరించారు.

ప్రతినిధుల సభలో మాట్లాడుతూ శ్రీ స్టుడ్స్ తనకు పురుషులతో శృంగార చేష్టలు సాగించే అలవాటు వుందని అన్నారు. వడేంద్రకరం చాలా తీవ్రమయిన పొరపాటుతో కూడిన కార్యమని చేశానని చెప్పాడు.

శ్రీ ఆర్నెస్ క్షమాపణ చెప్పుకున్నారు. "నేను మనిషిని నా భార్య పిల్లలు నన్ను క్షమిస్తారని అనుకుంటాను" అన్నారు, అధికార సమావేశి నియమాలు గురించిన సంఘం 11 1 వోట్ల తేడాతో ప్రత్యేక సెషన్ దాదు శ్రీ జోసెఫ్ కాలిఫానో ఓటేయకుండ సిఫారసు ను ఆమోదించింది.

కాంగ్రెసుసభ్యుడు ఇద్దరుతో సెక్స్ సంబంధాలున్న మాట నిజమే అని స్త్రీ ఆ పురుషుడు అంగీకరించాడు, చట్టం పట్లగౌరవం లేదనే విధేయతలో తిరుగుబాటు పడింది.

ఇంతకూ ఆ అమ్మాయి ఆ పురుషుడు కాంగ్రెసుకు చెందిన లేక వయస్సులో వున్న వారుకదు లేదా అపాయిదుల్లు ! ఇప్పుడు ఆ ఇద్దరూ కాంగ్రెసు నుంచి తప్పుకున్నారు.

సమాచార ఉపగ్రహ ప్రయోగానికి చైనా సన్నాహాలు

బీజింగ్, జూలై 18:

చైనా తన మొట్టమొదటి సమాచార ఉపగ్రహాన్ని ప్రయోగించడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించింది. చైనా అంతరిక్ష పరిశోధనా కార్యక్రమంలో ఇది ముఖ్యమైన చర్య

చైనా తన స్థిరకక్ష్యలో ఉండే ఉపగ్రహాన్ని ఇంతమించు భూమి కక్ష్యలోనే తిరిగే ఉపగ్రహాన్ని ముందు ప్రయోగించవలసినట్లు ఎస్సోసియేటెడ్ ప్రెస్ పరిశోధన మంత్రి శ్రీ జాంగ్‌జన్ చెప్పినట్లు ఆంగ్ల దినపత్రిక వెల్లడి చేసింది.

బస్‌స్టాండు లేని బెళుగుప్పగ్రామం

బెళుగుప్ప, జూలై 18:

బెళుగుప్పగ్రామ జనాభా 12 వేలు. ఈ గ్రామానికి కనీసం 25 బస్సులు నడుస్తున్నాయి. రెండు మూడువేల మంది ప్రయాణీకులు వచ్చి పోతూ వుంటారు. అయితే బస్‌స్టాండు లేనందువల్ల వీరు ఎండలో, వానలో రోడ్డుప్రక్కన నిలబడవలసి వస్తోంది అంతేకాదు ఈ గ్రామానికి మారెట్, పబ్లిక్ లైబ్రరీ కూడా ఏర్పాటుచేయడం అవసరమని గ్రామప్రజలు కోరుతున్నారు.

నెహ్రూ కుటుంబం మిత్రుడుగానే ఉంటాను: ఫరూక్

శ్రీనగర్, జూలై 18:

కాంగ్రెసు తమ పార్టీకి వ్యతిరేకంగా ఎన్నికల యుద్ధం సాగినా తాము నెహ్రూ కుటుంబానికి మిత్రులుగానే వుంటామని ముఖ్యమంత్రి శ్రీ ఫరూక్ అబ్దుల్లా చెప్పారు.

నాగవ సభలో పీపుల్స్ కాన్ఫరెన్సుకు చెందిన శ్రీ ఎ. జి. లోనే ప్రశ్నకు జవాబిస్తూ, తమ ఈ మైత్రి కాలపరీక్షకు నిలబడింది, ఏడేండ్లుగా తాయమా తండ్రి పదవికు నెహ్రూ కుటుంబానికి మిత్రులుగానేవుంటూ ఉన్నారు తామని స్పష్టంచేశారు.

రాష్ట్రానికి కేంద్రం ఎన్నికల సంఘం ఏర్పాటు చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని తమ ప్రభుత్వం తీర్మానించి దీనిని పంపడమే వాస్తవ నిర్ధారణని నొక్కి చెప్పారు.

కొత్త ఉపాధ్యాయులకు పూర్తి వేతనాలు చెల్లించాలి

హైదరాబాద్ జూలై 18:

రాష్ట్రంలో 32వేల ఉపాధ్యాయ పోస్టులు మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించడం హర్షదాయకమే అయినా, వారికి పూర్తి వేతనంగాక మూల వేతనంలో 75 శాతం మాత్రమే చెల్లించాలని నిర్ణయించడం ఆరోగ్యకరమైన విషయం కాదని ఈవిషయం పునరాలోచించి పూర్తి జీతాలిచ్చే పద్ధతిపై నియామకాలు జరపాలని శాసనమండలి సభ్యుడు శ్రీ కొలూరి కోటేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలేదు అని ఆయన హర్షాన్ని వ్యక్తం చేశారు



తప్పక చదవండి!

భారతి

సాహిత్య మాసపత్రిక

★

తెలుగువారి సంస్కృతికి ప్రతిబింబం

★

విడి ప్రతి రూ. 4-00